# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

A Literary Magazine
from The Telugu Fine Arts Society, Inc.


GREETINGS FOR DHATA DEEPAVALI TO OUR READERS



పాఠకులకు ధాత దీపావళి శుభాకాంక్షలు

[redacted]

[redacted]

Bulk Rate
US Postage
[redacted]

Address Correction Requested

November 1996


ABSON
IMPORTS, INC.
1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
Tel: (908) 205-1515; Fax: (908) 205-1516
email: absil@aol.com
On other days by appointment only
నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం
We carry Freshwater Pearls, Coral,
Goldstone, Jade & Semi-Precious Beads,
Readymade Semi-Precious Stone
Necklaces ... and much, much more!
You are invited to come and visit our
new showroom and
TAKE ADVANTAGE OF OUR
GOOD QUALITY & PRICES
On Other Days By Appointment Only
abson imports
1628 Oaktree Rd
wood ave
Exit 131
Garden State Pkwy.
SOUTH
HWY 27

**FROM THE PRESIDENT....** **November 1996**

**Dear Members/Guests:**

Happy Deepavali! We are conducting our Deepavali program on Nov. 23, 1996 at New Brunswick High School, NJ. Arrangements for this program and for the Kuchipudi Dance Competitions are proceeding well.

As announced in the last month's issue, our TFAS is on the World Wide Web. You can access our home page with URL address http://shell.idt.net/~jonnada1. We would like to initiate some WEB projects for benefit of our community. What type of information you would like to seen on our home page? Please let me know your thoughts and suggestions either through emial (jonnada1@mail.idt.net) or by phone: (201) 267-1764.

**Rama K. Jonnada**
President, TFAS

**TFAS home page URL address:**

**http://shell.idt.net/~jonnada1**

# నన్నయ కవిత్వం

–పూడిపెద్ది జగన్నాధరావు, Atlanta, GA

నన్నయ కవిత్వములో అపురూపములైన ఛందస్సులు గలవు. వాటిలో 'ఉత్సాహము' అన్న ఛందస్సు లయబద్ధమైన నడక గలిగి యోధుల నడకను స్ఫురింప జేయును.

ఆంధ్ర మహా భారతము ఆది పర్వము, షష్ఠాశ్వాసములోని ఈ పద్యము పాడి చూడండి.

ఏల దీని నెడయు జేయ నీక్షణంబయేగి పాం
చాలు బట్టి తెత్తిమధిక శౌర్య లీల మెఱయగా
బోలుననుచు బెరగి రాజపుత్రులరిగి యార్చి పాం
చాలు పురము ముట్టికొని రసంఖ్య బలసమేతులై

సందర్భము –

ద్రోణాచార్యులును ద్రుపద భూపతియు సహాధ్యాయులు అయినను ద్రుపదుడు ద్రోణుని అవమానించెను. అందులకు ప్రతీకారముగా ద్రుపదుని బంధించి తెండు అని తన శిష్యులైన పాండవులను కౌరవులను ద్రోణుడు నిర్దేశించెను. ముందు కౌరవులు బయలు దేరిరి. కాని ద్రుపదుని పరాక్రమమునకు ఒడి పారిపోయిరి. ఈ పద్యము కౌరవులు పాంచాల రాజు పై దండెత్తిన విధమును తెలియజేయును. పాంచాలరాజు మహారథుడు. విలువిద్యలో ద్రోణునికి సాటి. అయినను రాబోవు ప్రమాదము తెలియ లేక కౌరవులు ఉత్సాహముతో వెడలిరి అని చెప్పుటకే ఈ ఛందస్సును వాగను శాశనుడు సృష్టించెను. ఈ పద్యము చదువుతే మార్చింగ్ సాంగ్ వలె ఉంటుంది. ఆంధ్ర మహాభారతములో నాలుగు పద్యములే ఈ ఛందస్సులో ఉన్నాయి కాని వాటిలో ఇదియే భావగర్భితమైనది.

# 'సిరి' లాస్యం – 'సీత' నాట్యం

– దూసి ధర్మారావు, Visakhapattanam, AP

విశాఖ 'కళాభారతి' నెల తిరగకుండానే అంతర్జాతీయ నాట్యసౌరభాలతో మరోసారి గుబాళించింది. కుమారి శ్వేతారావు అందెలసందడి కళాభిమానుల గుండెల్లో ఇంకా మారుమోగుతుండగానే, చికాగో చిన్నారులు 'సిరి' 'సీత' తమ భరతనాట్యంతో విశాఖవాసుల్ని మైమరపించారు.

ఈ 'శాంతి' సోదరీమణులకు 'కళాభారతి' తాతగారిల్లు. వీరి ముత్తాత 'సుసర్ల శంకరశాస్త్రి' కళాభారతి వ్యవస్థాపకులు. అందుకే వీరి విశాఖ సంబంధం ఆప్యాయమైనది. ఆత్మీయమైనది. వీరినాట్యం ఒవిధంగా పుట్టింటి నట్టువాంగం.

అమెరికా 'ఇలినాయిస్' 'డౌనర్స్ గ్రోవ్' లో సుధా శ్రీనివాసన్ స్థాపించిన నృత్యాలయంలో ఈ అమ్మాయిలిద్దరూ నాట్యం అభ్యసించారు. వీరినాట్యం చూసిన తరువాత, వేల మైళ్ళదూరంలో ఉన్నా, భారతీయ నాట్యసంప్రదాయాన్ని ప్రవాసాంధ్రులు మూడు భంగిమలూ ఆరు అభినయాలుగా వికసింప చేయడానికి ఎంతగా కృషి చేస్తున్నారో మనకు బోధపడుతుంది.

'నాట'రాగంలో 'మహాగణపతిమ్' తో వీరిద్దరూ నాట్యకార్యక్రమానికి నాంది పలికి సుమారు రెండున్నర గంటల సేపు తమ నాట్యకౌశలంతో తన్మయుల్ని చేశారు విశాఖవాసులను.

అన్నమయ్య పదం రెండవ అంశం. వీరి నాట్యప్రతిభకు ఈ నాట్యం దర్పణం పట్టింది. సరస్వతిరాగంలో రూపకతాళంలో స్వరపరచబడిన కాంజీవరం ఎల్లప్ప మొదలియార్ కృతికి చేసిన నాట్యంలో 'సిరి' పాదం చిందువేసిన పద్ధతి మనోహరం. ఆంగికాభినయం అద్భుతం. ఆ వెంటనే చిన్నమ్మాయి 'సీత' మిశ్రచాపుతాళంలో ఒక రాగమాలికకు చేసిన నాట్యం ప్రశంసనీయం. 'నటరాజ' హృదయం దోచుకునే నాయికగా ఆమె ప్రదర్శించిన ముఖకవళికలు ఒక విందు. ఈ అంశం నృత్త నృత్యాల సంగమం. హృదయంగమం.

'పాపనాశం శివం'గారి పదవర్ణం ప్రధాన నాట్యాంశం. ధన్యాసిరాగం, ఆదితాళం, త్రికాలాలలో జతులు అభినయించేతీరు ప్రేక్షకులను సమ్మోహనపరచింది. ఆంగికం, సాత్వికం, వాచికం ఈ మూడింటికీ సమప్రాధాన్యత ఈ నాట్యవిశేషం.

అయితే 'శంకరాభరణం'లో 'దరి చూచుచున్నాడే' అనే క్షేత్రయ్య పదానికి 'సిరి' మువ్వలనాదం ఈ కార్యక్రమంలో మకుటాయమానం. తన ప్రియుడు శ్రీకృష్ణునికోసం వేయికళ్ళతో ఎదురుచూసే అభిసారిక హావభావాలు 'సిరి' అభినయించేతీరు, ఆమెకళ్ళలోని చకచ్చకితమైన వ్యక్తీకరణలు కళాభిమానులకు కలకాలం గుర్తుంటాయి. మనసు మారుమూలల గిలిగింతలు పెట్టే మధురభావాలకు ఆమె ప్రదర్శించిన నాట్యకళావిలాసం పరమాద్భుతం.

'సీత' చేసిన 'శ్రీకృష్ణలీలలు' నాట్యంలో 'కాళియమర్దనం' ప్రశంసనీయం. 'ముత్తుస్వామి దీక్షితార్' గారి 'సింహాసన స్థితే'లో దేవీస్తుతి బాగుంది. ప్రవాహభంగిమలతో మెరుపుతీగ వేగంతో సాగిన మధురై కృష్ణన్ 'బృందావన సారంగ' తిల్లానా, ఈ సోదరీమణులు నాట్యభారతికెత్తిన విజయకేతనం.

ఉన్నికృష్ణన్ వేణువు, నాగమణి గాత్రం, గోపీనాథ్ మృదంగం ఈ నృత్యానికి చక్కని నేపథ్యం సంతరించాయి. VMDA, కళాభారతి పర్ఫార్మింగ్ ఆర్ట్స్ సెంటర్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 'సిరి'–'సీత'ల అందెల సవ్వడి విశాఖ కళాభిమానుల హృదయాలలో కలకాలం సందడిస్తూనే ఉంటుంది. శాంతి శ్రీరామ్, శారదాపూర్ణల కృషికి ఈ చిన్నారులనాట్యం నిలువెత్తు ప్రతిబింబం. ఖండాంతరాలలో ఆంధ్రులంతా అభినందిచదగిన నాట్యకదంబం.

# తెలుగు జ్యోతి

************************************

సంపుటి:13 నవంబరు 1996 సంచిక:11

************************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

**(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)**
**450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060**

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1996 & 1997**

*President*
Dr. Rama K. Jonnada
77 Hillcrest Av.
Morristown, NJ 07960
P: (201) 267-1764
F: (201) 455-0874
e-mail: jonnada1
@chelsea.ios.com

*Secretary*
Mr. Raghav Ponnaluri
450 West End Av. # 60
No. Plainfield, NJ 07060
P: (908) 754-2063

*Treasurer*
Mr. Seshu Tatikola
P : (908) 238-1681
F: (908) 613-8842

**Committees**

*Special Programs*
Dr. D. Srinivasa Rao
P: 914-838-0840
e-mail: dsr@vnet.ibm.com

*Telugu Jyothi Publshing*
Mr. Diwakar Peri
(908) 346-1794

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908)-463-0876
F: (908)-463-1221
e.mail:raghu@webspan.net

**Associate Editor**
Dr. Murty Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086
**email: murtypbhavaraju**
**@worldnet.att.net**


## మామాట

మళ్లీ దీపావళి వచ్చింది. నరకాసురులవంటి నరాకారులను శిక్షించే దినము వచ్చిందన్నమాట. కానీ వారందరూ ఎప్పటికప్పుడి పునర్జీవితులవుతున్నారు. ప్రతిసారీ ఆంధ్రదేశానికి వెళ్ళివచ్చినప్పుడంతా మనసంతా గగ్గోలుగా ఉంటుంది. జీవితవిధానంలో, ముఖ్యంగా కుటుంబవ్యవస్థలలో చాలా మార్పులు వచ్చేయి. ఇంతకుముందైతే ఆఫీసరు, అసిస్టెంట్ల యిళ్ళల్లోను, ఇంట్లోని వస్తువులలోనూ తేడా ఎక్కువగా ఉండేది. ఇప్పుడైతే ఆ తేడా కనిపించదు. ఇదీ ఒకందుకు మంచిదే కదా. కానీ, ఇతరులతో పోటీచేస్తూ అడ్డదారులు త్రొక్కుతున్నారు. తప్పటడుగులు వేస్తున్నారు. చిన్నపిల్లల్లోకూడా ఈ పోటీ కనిపిస్తోంది. అమ్మా ప్రక్కింట్లో మంచి ఫర్నిచరు ఉంది. మనం కూడా తెచ్చుకుందామమ్మా అంటున్నారంది మా పిన్ని. మధ్యతరగతి కుటుంబాలలో ఆహార విషయాలలో తక్కువున్నట్టు అనిపించలేదు. కానీ ఒక రకమైన నిరుత్సాహం, ఏదో సాధించాలనే తపనలకు నిలవై కొన్ని పరిస్థితులలో విపరీతపరిణామాలకు దారితీస్తున్నాయి. కుటుంబంలో పెద్దలను గౌరవించి, వారి సలహాలను పాటించడమనే వ్యవస్థ క్రమక్రమంగా సమసిపోతున్నది. భారత సంస్కృతికి మూలమైన కుటుంబంలో చీలికలు, అంతఃకలహాలు ఏర్పడుతున్నాయి. ఈ విషయాలన్నీ మరోసారి.

తెలుగుజ్యోతిని గురించి పలువురు ప్రశంసిస్తున్నారు. సాహిత్యపరంగా వెలువడుతున్న పత్రిక ఇదొక్కటేనని పలువురి అభిప్రాయం. దీనికి ముఖ్యకారకులు, ఛోదకులు పాఠకులే.వారి అండదండలు , ప్రోత్సాహం లేకపోతే ఏ సారస్వతంకూడా అభివృద్ధి చెందదు. మీ ఆదరణ కలకాలం ఉండి మనజ్యోతి మరిన్ని వింతవింత వెలుగులు ప్రసరిస్తుందని ఆశిద్దాం.

ఇప్పటికింతేమరి..ఇట్లు తమనేస్తం..........కి.ర.

ముఖచిత్రం:
దీపావళి హేల
మూతేమంద
(కవిరావుగారు).

## విషయసూచిక


| | |
|---|---|
| 1. From the President......... | 3 |
| 2. సిరిలాస్యం-సీతనాట్యం...వ్యాసం..దూసి ధర్మారావు... | 3 |
| 3. మామాట.................. | 4 |
| 4. How to survive inthe year 2001?..R.K. Jonnada ... | 5 |
| 5. హైదరాబాదులేఖ......ముదిగొండ శివప్రసాద్..... | 7 |
| 6. పృచ్ఛకాభిమన్యులు...కథ....స్రవంతి............. | 8,9 |
| 7. దీపావళి...గేయం.... సుప్రభ..... | 11 |
| 8. అనుబంధం...కథ... పూడిపెద్ది శేషుశర్మ...... | 13-16 |
| 9. వోల్గాతో ఇంటర్వ్యూ...కనకప్రసాద్.... | 16-18 |
| 10. అమెరికా...భోజనము..గవరసాన సత్యనారాయణ.. | 19-22 |
| 11. కలలోకల...కవిత...పి.వి.జి....... | 13 |
| 12. వయసొచ్చింది...చిన్న రచన...మూర్తి భావరాజు | 25 |
| 13. మెఱపులు....వేమూరి వేంకటరామనాధము.... | 28,29 |
| 14. పుస్తకసమీక్ష....వేమూరి వేంకటేశ్వరరావు...... | 31 |
| 15 . Matrimonials....... | 33 |
| 16 దురాలోచన...కథ.....బేతనపల్లి బోస్...... | 34,35 |
| 17. Application Form............ | 36 |



### *ADVERTISEMENT DONATIONS*

**INSIDE:** **Full page: $300 per year**
**Half page: $175 per year**
**Quarter page: $100 per year**

**Please call the editor, for cover ads.**

**We can prorate the amount for less than a year ads. Please call for information.**



EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Ms. Bharati Bhavaraju, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Dr. K. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Laxminarayana Tangirala.


++++++++++++++++++++++++++++++++++++++++++++


ADVERTISEMENT DONATIONS:
Inside full page: $300, Half Page:$175, Quarter Page: $100 per year. For cover ads please calll the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


**********************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........TFAS & TJ Committees.

# SPECIAL ISSUE OF TELUGU JYOTHI: HOW TO SURVIVE IN THE YEAR 2001

By Rama K. Jonnada, Morristown, NJ

TFAS is making plans to publish a special issue of Telugu Jyothi in March/April 1997 with a theme: "HOW TO SURVIVE IN THE YEAR 2001?" Impetus for this project came from the rapidly changing business climate and its impact on various professions and businesses of interest to our members and the community at large.

We plan to organize articles in the special issue into five groups.

| | |
|---|---|
| Group 1: | Factors contributing to changes in market forces |
| Group 2: | Consultancy Services |
| Group 3: | Health Services |
| Group 4: | Business Sector |
| Group 5: | Computing and Communications sector |

We are soliciting articles from experienced professionals and business people for this special issue. We indicate below topics that could be covered in various groups:

+ **Group 1:** *Factors contributing to changes in market forces*

  + Global Village: Multinationals
  + Global Village: Communications
  + Trends in U.S. Economy
  + Downsizing/Out-sourcing
  + SOHO(Small Office/Home office)
  + Financial Services/Investments/Venture Capital
  + Managed Health care
  + Retirement plans/Mutual funds

+ **Group 2**: *Consultancy Services*

  + Business Consultants
  + Tax Consultants
  + Financial Consultants
  + Legal Consultants

+ **Group 3:** *Health Services*

  + Physicians
  + Health Professionals (other than physicians)
  + Pharmacists
  + Pharmaceutical Industry

+ **Group 4**: *Business sector*

  + Real Estate
  + Hospitality & Travel
  + Retail Trade
  + How to start your own business
  + Personal experience of business owners
  + Potential business opportunities
  + Business opportunities abroad including India
  + How to raise venture capital

+ **Group 5:** *Computing & Communications*

  + Computer professionals
  + How to do business using Internet

We provide following guidelines for preparation of articles in Groups 2 thru 5.

+ Description of profession/business
+ Qualifications/Skill sets required for entry
+ Profession/Business environment in 1980s
+ Impact of current market forces on profession/business
+ Future trends in profession/business in year 2001 and recommendations for survival

TFAS has plans to follow this special issue with two or three seminars in selected fields, and begin a process of building professional networks ala Business Exchange Program of Chamber of Commerce.

We are seeking very active participation of interested members in this very important project. We seek advice, guidance, articles and any other form of help that can make this endeavour a great success. Any one interested in this project can contact me:

Rama K. Jonnada
77 Hillcrest Avenue
Morristown, NJ 07960.
Phone : (201) 267-1764

---

**TFAS home page URL address:**

**http://shell.idt.net/~jonnada1**

Panasonic Littmann™ SHARP CROSS®

Nintendo® SONY Moulinex aiwa SEIKO

PARKER CITIZEN CASIO Canon PRESTO®

AMPLE FREE PARKING

# BUY RITE ELECTRONICS

WE SHIP DAILY NATIONWIDE FOR MAIL ORDERS

*Your Favorite 110V/220V Electronics Store Serving the Community Since 1989*

**WE WILL MATCH OR BEAT ANY ADVERTISED PRICES ON 220V APPLIANCES**

**Call India 59¢/minute 24 Hrs. 7 Days A Week NO SWITCHING REQUIRED**

Panasonic NTSC 4 Head VCR
36 Exp. Film (Kodak)
Sony HF 90 (Box of 10)
T-120 VDS Video Cassettes
Audio Head Cleaner
Video Head Cleaner
Japanese Watch (QTZ)
Hand Held Games
Citizen Mens & Ladies Qtz Watch
Battery Charger 110V/220V
Wet N Dry Grinder 110V/220V
Rechargeable Flashlight 220V
Solar Calculator
Panasonic Speaker Phone
Cordless Phone (Special)
Panasonic VCP PAL
Multi System TV: 21" wiremote
VCR Multisystem Panasonic
35 mm Autofocus Camera
Casio Digital Diary
PAL Camcorders
Indian CDs: Hindi, Punjabi, South Indian, Carnatic
Blood Pressure Monitor Digital
Blood Pressure Monitor Manual
Littman Stethescope
Thermometers Digital (Japanese)
Curling Iron 110V/220V
Binoculars

Citizen Walkman Auto Reverse
Pre-Rec Audio Casss. Large Selec.
Sony AM/FM Cassettes Walkman
Hair Dryer Folding 110V/220V
Clock Radio 110/220V
Charlie/Intimate Spray
Paring Knives
Egg Beater
Potato Peeler
Assorted Perfumes
AM/FM/SW Cassette Recorder 110V/220V
Food Chopper
Hamilton Beach Food Processor 220V
Hamilton Beach 5 Speed Mixer 220V
Hand Blender 220V
Black & Decker Steam Iron 220V
Coffee Grinder
2 Slice Toaster 220V
4 Slice Toater 220V
Toaster/Oven 220V
Osterizer 10 Speed Blade
Popcorn Maker 220V
Ice Cream Maker 220V
5 Cups Rice Cooker 110V/220V (name brand)
Blender/Food Processor Comb.
Sandwich Maker 220V
Duralex Unbreakable Glass
Cross & Parker Pens
Soft Luggage

Tortilla Maker
Roti maker 220V
Expandable Bag (Carry On)
Delsey Hard Case Luggage
Camcorder Carrying Case
Car Radio Cassette Player
Microwave Ovens (220V)
Playing Cards
Asstd. Wall Clock
Casio Data Cal. 50 Telememo
Casio Organs
AM Radio
Name Brand Jeans
Rayban Sunglasses (large variety)
Heating Pads 220V
Coffee Maker 220V
Vacuum Cleaner 220V
CD Player 220V
Atra/Trac II Blades
Gas Lighter
Nintendo 220V PAL
19" Toshiba TV NTSC
27" SONY TV NTSC
220V Emergency Lantern
Azan Alarm Clock
Breadmaker 220V
Brand name Fax 110/220V
Nivea Big Jumbo Size
Electric Kettle

We Sell Low Priced Domestic International Pre-Paid Calling Cards

We thank you for your continued patronage

WE ALSO CARRY LARGE SELECTION OF MUSIC, AUDIO CASSETTES & CDs IN HINDI, CARNATIC, TAMIL, TELEGU, CLASSICAL GHAZALS, DEVOTIONAL & MORE

Carrom Boards Now In Stock

**Authorized Agents For**

•Sumeet Asia Kitchen Machine •Sumeet Domestic Plus
•VIGO Money Transfer Home Delivery to Any Town in India

**BEST EXCHANGE RATES • SAFE • LEGAL • FAST**

**WE DO WORLDWIDE SUPER DIGITAL CONVERSION VHSC-8MM-VHS**

**Parkway Plaza, 1530B Oak Tree Road., Iselin, NJ 08830**
**Tel: (908) 548 9462 • Fax (908) 906 9387**

Oster® American Tourister Samsonite® TDK. GLUCOMETER ENCORE® DIABETES CARE SYSTEM LIFESCAN

# హైదరాబాదు లేఖ – అక్టోబరు 1996

*(ఈ లేఖ అక్టోబరు నెలలోనే ప్రచురించవలసినది. కానీ ప్రెస్ వెళ్ళేసమయానికి రాకపోవడం వల్ల ఆ సంచికలో ప్రచురించడం జరుగలేదు. అయినా కొన్ని విశేషాలను పాఠకులకందించాలనే దృష్టితో నవంబరులో ప్రచురిస్తున్నాం సంక్షిప్తంగా..... కి.ర.)*

అక్టోబరు నెలలో భారత రాజకీయాలలో పెనుమార్పులు జరుగుతాయనే ఊహాగానం బయలుదేరింది. తెలుగుగంగ నీరు తొలిసారిగా మద్రాసుకు చేరింది.

తిరుపతి బ్రహ్మోత్సవాలను ఈసారి దేశవ్యాప్తంగా దూరదర్శన్ వారు ప్రత్యక్ష ప్రసారం చేశారు. వంశీ విజ్ఞానపీఠం పక్షాన తొలిసారిగా లక్షరూపాయల అవార్డు 'లత' (రచయిత్రి) కి ప్రకటించారు. 'సాధన సాహితీ స్రవంతి' నగరంలోని ఒక ప్రముఖసంస్థ. నిర్వాహకులు శ్రీ నరసింహాచార్యులవారు. వీరి ఆధ్వర్యంలో ప్రముఖ కథా నవల రచయిత రావూరి భరద్వాజగారి స్వర్ణోత్సవం వైభవంగా జరిగింది. సి.నా.రె., వాకాటి పాండురంగారావు, ముదిగొండ శివప్రసాద్ వంటి వారెందరో భరద్వాజ రచనా వైభవాన్ని ప్రశంసించారు. జాతీయ సాహిత్య పరిషత్ ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు ముప్పైశాఖలు గల అతి పెద్ద సాహితీసంస్థ. వీరు హైదరాబాదులో 'ఆధునిక పంచ కావ్యాల' పై చక్కని సారస్వత కార్యక్రమం నిర్వహించారు. ఐదురోజుల ఈ కార్యక్రమంలో ఐదుగురు ప్రముఖవక్తలు ఈ కావ్యాలపై ప్రసంగాలు చేశారు–ఈ పంచకావ్యాలు: 1. శివ భారతము, 2. రాజశేఖర చరిత్ర, 3. వందే మాతరం, 4. పోతన చరిత్ర, 5. ఆంధ్ర పురాణము.

మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావుగారు, మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు గారిని గురించి వ్రాసిన గ్రంథం చాలా సంచలనాన్ని సృష్టించింది. (ఇందులో కొన్ని సెక్సు విషయాలు కూడా ఉన్నాయి.) ఐనా రాజకీయవేత్తల " రహస్య జీవితాలు" వ్రాయడం మొదలుపెడితే ప్రపంచంలో పవిత్రుడు ఎవరైనా మిగులుతాడా?? తొండ ముదిరితే ఊసరవెల్లి–రౌడి ముదిరితే రాజకీయవేత్త.

ఉన్నట్లుండి జంట నగరాలలో కండ్ల కలక వ్యాధి అకస్మాత్తుగా వ్యాపించడంతో లక్షలాది మంది దీనితో బాధపడ్డారు. పెద్ద ఎత్తున వ్యాధి నిరోధక శిబిరాలు నిర్వహించారు.

ఆంధ్రదేశంలో ఇంతకుముందున్న దేవీదేవతలకు తోడు ' కల్కి అవతార సంస్థ' ఒకటి మొదలైంది. వీరు దేవాలయాలు కడుతూ భక్తులకు 'మోక్షమార్గం' సభలు నిర్వహిస్తున్నారు. వీధివీధికీ షిర్డీ సాయిబాబా గుడులు వందల సంఖ్యలో వచ్చాయి. ఇదో పెద్ద పరిణామం. గాంధీ పేరు స్మరించకుండా, గాంధీయమైన జీవన మూల్యాలు మరచిపోయి, అక్టోబరు 2 , గాంధీ జయంతి సాగిపోయింది.

మాజీ కేంద్రమంత్రి అశోక్ సేన్, నాథూరాం మీర్ధా, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ తూమాటి దొణప్ప (మాజీ వి.సి. తెలుగు విశ్వ విద్యాలయం), పూరీ శంకరాచార్యులు అస్తమించారు. ప్రముఖనటి, నర్తకి సిల్క్ స్మిత ఆత్మహత్య చేసుకున్నది. బి.జె.పి. నాయకుడు కాల్కాదాస, హైదరాబాదులో ప్రముఖ ఫోటోగ్రాఫర్ (జనతా) వేములపల్లి కోటేశ్వరరావు పోయారు.

ఉన్నట్లుండి ఒక్కసారి సాంఘిక, పౌరాణిక నాటకాలకు ఆదరణ పెరిగింది– ఎ.ఎన్.ఆర్. నాటక సంస్థ ద్వితీయ వార్షికోత్సవాల సందర్భంగా యువ కళావాహిని వారు నాటికల పోటీలు నిర్వహించారు. ఇటీవల వారొక సాంస్కృతిక సంస్థల–వ్యక్తుల పరిచయ గ్రంథం–డైరెక్టరీ ప్రచురించారు. ఇది చాలా పెద్ద కార్యక్రమం–ఏ రాష్ట్రప్రభుత్వమో నిర్వహించ వలసింది ఒక స్థానిక కళాసంస్థ శ్రీఎస్.పి. కనకరాజు అనే వదాన్యుని సహాయంతో చేయగలిగింది. ఇందులో అమెరికాలో తెలుగు రచయితలు, కళాకారుల పేర్లు కూడ ఉండటం విశేషం.

గణేశ నవరాత్రులు, శరన్నవరాత్రాలు వైభవంగా జరిగాయి. ఈసారి నగరంలో ఈనెల జరిగిన ప్రముఖ సంఘటన: మాజీ ప్రధాని పి.వి. కోర్టులో బోనులో నిలబడటం. వివరాలు మళ్ళీ వ్రాస్తాను. వచ్చేనెల కలుద్దాం. దసరా–దీపావళి శుభాకాంక్షలతో ........

**మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, 2-2-647/132-బి, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ–హైదరాబాదు–500013, ఇండియా.**

## సెప్టెంబరు 1996 "హైదరాబాదులేఖ "లోని శ్రీ ముదిగొండ శివప్రసాద్ గారి విమర్శనకు జవాబు.

నేను 'మే' లో వ్రాసిన 'జ్ఞాపిక' గేయం ముందు మాటల్ని విమర్శిస్తూ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్‌గారు సెప్టెంబర్ హైదరాబాదు లేఖలో 'బుద్ధునికి అవతారపు బురఖా హిందువులు తగిలించారని వ్రాయడం సమంజసమేనా?' అని ప్రశ్నించి, బుద్ధుని జాతక (అవతార) కథలు రచించినదీ, దేవునిగా గుర్తించి ఆరాధించినదీ బౌద్ధులే అని సూచించి, 'ఆలోచించ'మన్నారు.

ఇరవై నలుగురు 'ప్రత్యేక బుద్ధుల' తరువాత గౌతమబుద్ధుడవతరించి నట్లున్న బౌద్ధ వాఙ్మయంలోని అవతార సిద్ధాంతం ప్రాచీనమైనదే, కాని నేను ప్రస్తావించిన విషయం బౌద్ధులు ప్రతిపాదించిన అవతారాలకి వర్తించేది కాదు: మత్స్య కూర్మ వరాహాది విష్ణుని అవతారాలలో వర్ణితమైన బుద్ధావతారానికి సంబంధించినది. విష్ణువు అవతారాన్ని బుద్ధునికి అంటగట్టినందువలననే బుద్ధునికి అవతారపు <u>బురఖా</u> హిందువులు తగిలించారని నేనన్నది.

జయదేవుని గీతగోవిందంలో కృష్ణుడైన విష్ణుని దశావతారాలను వర్ణించే 'వేదానుద్ధరతే...' అన్న శ్లోకంలో '... కారుణ్యమాతన్వతే' అని బుద్ధుని ప్రశంసించినా అంతకు పూర్వపు విష్ణు పురాణంలో ఈ విధంగా ఉన్నది: 'దేవ దానవ సంఘర్షణలో దైత్యులను తన మాయామోహజాలంలో వశపరచుకొని, యజ్ఞయాగాదులనుండి, తదితర వేద ధర్మాలనుండి దూరం చేసి వారిని నిర్వీర్యులను చేసేందుకు విష్ణువు బుద్ధునిగా అవతరించాడు'. అంటే విష్ణు పురాణం నాటికి హిందూమతంలో మనం ఈనాడు శ్లాఘించే మార్పులు రాలేదు సరికదా, సంస్కరింపబోయిన బుద్ధుడ్ని గర్హించే ప్రయత్నం కూడా కనబడుతోంది. ఒక ప్రక్క బుద్ధుని బోధలకు వక్ర భాష్యమిచ్చినందు వలననే అవతారపు <u>బురఖా</u> తగిలించి ఆత్మవంచన చేసుకోవడం అని కూడా నేనన్నది.

కాబట్టి బుద్ధుని అవతార పురుషునిగా మొదట గుర్తించినదిగాని, ఆయనను దేవునిగా మొదట ఆరాధించినదిగాని హిందువులే అని నేననలేదు. అపోహ పడ నక్కర్లేదు. అవతార ప్రతిపాదనా, దైవత్వాపాదనా, విగ్రహారాధనా బౌద్ధులవే, కాని ఆ అవతారానికి కప్పిన విష్ణుని బురఖా, పూసిన మసీ హిందువులవే. గ్రహించండి.

– జి.వి.ఆర్.కె. శర్మ
Boston, MA

---

**బుద్ధ విగ్రహారాధన ఆచార్య నాగార్జునుడు మొదలిడినా, అంతకు ముందే ఉన్నా, మొదలైనది 'మహాయానా' బౌద్ధులతోనే కాబట్టి చర్చనీయాంశం కాదు.*

---

పాల వ్యాపారి రంగనాథం, కొత్తగా పనిలో ప్రవేశించిన సైకిల్‌బాయ్ శివరాజుని అడిగాడు :

'ఏం శివా, పాలలో నీళ్ల కలిపావా ?'

'కలిపాను, సార్'

'ఎందుకలా చేశావ్ ?'

'తమరు కలపమన్నారు కదుటండీ.'

'నేనేం జెప్పాను? ముందు నీళ్ల పోసి, ఆ పైన పాలు పోయమన్నాను.

'రెండూ ఒకటే కదుటండీ ?'

'నీ మొహం - వ్యాపార సూక్ష్మం తెలియని వన్నాసివి. మనం పాలల్లో నీళ్ల కలపలేదనే నిజం ఘట్టిగా చెప్ప వచ్చుకదా' - అన్నాడు రంగనాథం.

—ఆర్ విజయానందరావు
బెంగుళూరు-20

"ప్రగతి" నుండి కృతజ్ఞతలతో

# పృచ్ఛకాభిమన్యులు

- స్రవంతి

ఇంతవరకు కనివిని ఎరుగని వింత అమెరికాలో జరగబోతోంది. అదే పిల్ల పృచ్ఛకులతో శతావధానం. పిల్ల పృచ్ఛకులతో అష్టావధానమంటే కొంతలో కొంత నయమే. ఎందుకంటే ఈ తీర్పు తీరంలో వెతికితే తెలుగు బాగా మాట్లాడటము, చదవడము వచ్చిన పిల్లల్ని ఓ ఎనమండుగుర్ని పృచ్ఛకులుగా పెట్టుకోవడం పెద్ద కష్టమైన విషయం కాదు. వాళ్ళకన్ని విషయాలు రాసిచ్చి, వివరంగా చెపితే మరీ ఆభాసుపాలు కాకుండా అష్టావధాన కథ నడిపించ గలిగే వాళ్ళే. కానీ మా బాబాయి రామేశ్వరావతారంగారు తదితరులు శతావధానంలో అందరినీ పిల్లలనే పృచ్ఛకులుగా పెడతాననడం ఎందుకంటే ఇంతకు ముందెన్నడూ జరగని వన్నీ చేసి పేరు తెచ్చుకోవాలన్న తాపత్రయం ఉన్న ప్రవాసాంధ్రులం కాబట్టి! కానీ ఈ విషయం మమ్మల్నందర్నీ ఆశ్చర్య పరచడంకంటే ఆందోళన పరచిందనడం న్యాయం. కానీ మాకందరికీ మా బాబాయి రామేశ్వరావతారంగారంటే గౌరవాభిమానాలకాక భయభక్తులు కూడా. అన్నింటికన్న ముఖ్యంగా ఆయన మాట మాకందరికీ వేదవాక్కు.

పిల్ల పృచ్ఛకులతో శతావధానం అనే మహాయజ్ఞానికి తెలుగు బాగానే మాట్లాడగలిగే మా అమ్మాయిని పృచ్ఛకురాలుగా ఉండటానికి ఒప్పించాను. కానీ మా అమ్మాయిని పృచ్ఛకురాలిగా ఒప్పించడంతో పాటు ఓ క్రొత్త సమస్యని ఎదుర్కో వలసి వచ్చింది. ఆరేళ్ళ మా అబ్బాయి నాక్కూడా తెలుగు మాట్లాడటం వచ్చు కదా నేను కూడా అక్కతో పాటు కూర్చుంటానన్నాడు. నాకేం చేయాలో తోచక వాడినెలా సమాధాన పరచాలో తెలియక బాబాయి రామేశ్వరావతారం గార్కి ఫోన్ చేసి 'పిల్లలకి ఉండాల్సిన వయసు పరిమితి ఎంత?'ని అడిగాను.

'ఎంత చిన్న పిల్లలైనా ఫర్వాలేదన్నారు' ఆయన.

'నిజంగానా? మా అబ్బాయికింకా ఆరేళ్ళు పూర్తి కాలేదు...' మాట మధ్యలోనే నన్నాపేసి ఆయన ఆరేళ్ళ పిల్లలైనా, ఆరు నెలల పిల్లలైనా ఫర్వాలేదు పృచ్ఛకులుగా ఉండటానికి అన్నారు.

ఇంకేం ఈ ముక్క వినగానే ఉత్సాహంతో మా మిత్రరాళ్ళందరికీ ఫోన్ చేసేసి 'పిల్ల పృచ్ఛకులతో శతావధానం' గురించి చెప్పేశాను. మామూలుగా అయితే చాలామందికి శతావధానం, అష్టావధానం అంటే ఏమిటో వివరించి బ్రతిమాలి తీసుకు రావల్సి వచ్చేది యింతకు ముందు. కానీ ఇప్పుడు పిల్లల్ని 'ఫోకస్' లో ఉంచుతామనగానే అందరూ రావటానికి ఉత్సాహంగా ఒప్పుకొన్నారు. బహుశా దీనిక్కారణం మా మిత్రురాలొకావిడన్నట్లు, అమెరికాలో ఉన్న మనవాళ్ళకి మా పిల్ల కాలు కదిపిందంటే నాట్యం చేస్తుందని, మా పిల్లాడు నోరు మెదిపితే సంగీతం పాడేస్తున్నాడని స్టేజి మీదకి ఎక్కించేయాలన్నా ఉత్సాహం, తాపత్రయం కారణమనుకొంటాను. అలా ప్రతి ఏడు రెండు మూడు మార్లు పిల్లల చేత నాట్యం చేయించడమో, పాటలు పాడించడమో చేసి మన 'కల్చర్' మధ్యలోనే మనపిల్లలున్నారని తృప్తి పడుతూ ఉంటాం అమెరికాలో. బతుకు తెరువు చూసుకొనే బరువు కింద పడి నలుగుతున్న సగటు ప్రవాసాంధ్రులం.

పిల్ల పృచ్ఛకులతో శతావధానం నిర్వహించడానికి ముందు ఏర్పాట్లు ఎలా చేయాలి ఎక్కడ చేయాలి మొదలైన విషయాలు చర్చించడానికి జరిగిన ఓ సమావేశంలో మా బాబాయి రామేశ్వరావతారంగారు ఉపన్యాస ధోరణిలో అవధాని గొప్పదనం గురించి ఒ అరగంట సేపు విపులీకరించారు. సంస్కృతాంధ్రాల్లో మహా పండితుడైన అవధాని గారు మనమీద దయతలిచి మన పిల్లలని పృచ్ఛకులుగా అంగీకరించడం మనందరం పూర్వజన్మలో పొరపాటున ఏ పుణ్యకార్యమో చేసి ఉండటం వలన ఈ జన్మలో ఇంత అదృష్టవంతులయ్యామని ఆవేశంతో అదుపు తప్పిన రీతిలో అపుడపుడు గొంతు హెచ్చించి వర్ణించారు ఆయన.

'మీరు చెప్పిందంతా నిజమేనని ఒప్పుకొంటున్నామండి. ఆయన సంస్కృతంలోనూ, తెలుగులోనూ కూడా శతావధానాలు జనరంజకంగా చేశారని, సహస్రావధానం చేశారని ఆయన గురించి పేపర్లలో చాలా చదివాం, కానీ మాకున్న ఒకే ఒక్క అనుమాన మేమంటే ఇక్కడ పుట్టి పెరిగిన పిల్లలకు తెలుగే సరిగా రాదు కదా, మరి వీళ్ళు పృచ్ఛకులుగా ఉంటే అవధాని గారు అది తనకవమానంగా భావించరా?' మా అందరి తరఫున రామేశ్వరావతారం గారి ఎదుట ధైర్యంగా అడిగారు వీర్రాజుగారు.

'నేనింతకు ముందే చెప్పానుగా మీకు అవధానిగారంటే భగవంతుడితో సమానమని. పిల్లలు దైవ స్వరూపాలని మన కందరికీ తెలిసిన విషయమే. నిజానికి భగవత్స్వరూపులైన అవధానిగారి పృచ్ఛకులుగా ఉండే అర్హత పిల్లలకే ఉంది.'

మా బాబాయి రామేశ్వరావతారంగారిచ్చిన సమాధానంతో మా సందేహం పటాపంచలైపోయింది. అయినా సందేహాలే సగం దేహమైన సందేహాలావుగా పేరుపొందిన సూర్యారావు గారు 'మీరు చెప్పేది నిజమేనన్పిస్తుంది కాని మన కల్చర్ గురించి ఏమీ తెలియని మన పిల్లలు సమస్యలు, వర్ణనలు గట్రా ఎలా అడగ్గలరండి?..' అంటూ అడ్డు పడ్డాడు అలవాటు ప్రకారం.

'ఆ దాన్దేముంది! మనం అమెరికాలో ప్రప్రథమంగా జయ ప్రదంగా నిర్వహించిన శతావధానం మీరు మరచిపోయారా? అందులో అడగాల్సిన ప్రశ్నలన్నీ ముందే తయారు చేసేసి పృచ్ఛకులకి కాగితాల మీద రాసిచ్చేశాం కదా. ఎవరైనా కాగితం పారేసుకొన్నా ఫర్వాలేదన్నట్లు Transparency మీద కూడా ఫలానా పృచ్ఛకుడు అడగాల్సిన ప్రశ్న యిదని ప్రొజెక్ట్ చేసి చూపెట్టాం కూడా! పెద్ద పృచ్ఛకుల విషయంలో అలా చేయగా లేనిది పిల్ల పృచ్ఛకుల విషయంలో అలా చేయడం తప్పేమి లేదని మన శతావధాన కమిటీ అభిప్రాయం' సూక్ష్మంలో మోక్షం లా తీర్చేశారాయన.

'మనం రాసిచ్చినా అది చదివి అడగడానికి వాళ్ళకి భాష రావాలి కదండి?' అడ్డు తగిలారు మరో అప్పారావుగారు.

'ఇంతకు ముందు మనం దిగ్విజయంగా జరిపించిన శతావధానంలో మనం రాసిచ్చినవి కూడా కొంతమంది పెద్దలు సవ్యంగా చదవ లేకపోయారు. కానీ ఆసభలోనే పదిమంది పిల్లల్ని పాల్గొనమని ప్రోత్సహించాం. ఆ పిల్లలంతా ఎంత చక్కగా వాళ్ళ పాత్ర నిర్వహించారో మీకు గుర్తుండే ఉంటుంది. పిల్లందర్నీ ఎవరికిచ్చిన కాగితాన్ని వాళ్ళనే తీసుకెళ్ళి అవధానిగారికి నమస్కరించి ఇచ్చి రమ్మంటే తు.చ. తప్పకుండా చెప్పింది చెప్పినట్లే చేశారు'. ఆయన చెప్పిన సమాధానం వినగానే నా కర్థమైంది ఆయన ఆరునెలల పిల్లలైనా పృచ్ఛకులుగా ఉండటానికర్హులే అన్న మాటలో అంతరార్థం.

మళ్ళీ మా సందేహాలావుగారు అదే సూర్యారావు గారు ఉండబట్ట లేక 'క్రిందటి మారు జరిగిన శతావధానంలో అవధాని గారు మా పిల్లలకు తెలుగు అర్థం అవుతుంది కానీ మాట్లాడలేరని మనం చెపితే అది చాలా దయనీయమైన పరిస్థితని, మనం శ్రద్ధ వహించి మన పిల్లలకి తెలుగు నేర్పించాలని మనందరికీ సలహా యిచ్చారు

కదా! మళ్ళీ మనం ఆయనకి వందమంది పిల్లల చేత ప్రశ్నా పత్రాలు పంపిస్తే ఆయన కోపగించుకొంటా రామో తన సలహాను అనుసరించ నందుకు! అదీ గాకుండా ఒక్క మారుగా వందమంది పిల్లల్ని ఎలా కూచోపెడతాం? 'కోకొలిచ్చి కూర్చోండని కేకలేస్తే రోజంతా కూర్చొంటారా? ఐస్క్రీమ్ ఇచ్చినా 'సమ్ మోర్' అంటూ స్క్రీమ్ చేయకుండా ఉంటారా? మీరు రాసిచ్చిన ప్రశ్నా పత్రాలని వాళ్ళందిస్తే అవధాని గారు సమాధానాలు చెప్పడానికి సిద్ధపడ్డా బయటకు పోయి పవర్ రేంజర్స్ ఆడుకొంటామని గొడవచేసే పిల్లల గోలతో, కూర్చోండని అరిచే పెద్దవాళ్ళ ఒపికలతో అవధాని గారి ఏకాగ్రతకి భంగం కలగదా? దీపావళి, ఉగాదికి జరిగే తెలుగు కార్యక్రమాలకే ఒ రెండు గంటల సేపు పిల్లల్ని కూర్చో బెట్టడం కష్టం అయిపోతుందే మరి రోజంతా శతావధానంలో ఎలా కూర్చో బెడతాం...' అడ్డూ ఆపూ లేకుండా అడుగుతుంటే చూసి భరించ లేక పోయారు రామేశ్వరావతారం గారు.

'ఏవిటండి! మీరు మరీనూ మాటమాటకీ పిల్లలు మనం చెప్పినట్టు వినరేమోనంటూ ఈ మహత్తరకార్యానికి అడ్డుపుల్లలు వేయడానికి ప్రయత్నిస్తున్నారు. పిల్లల్ని అనేముందు పెద్ద వాళ్ళం మనం ఎంత మందిమి బుద్ధిమంతులమో ఆలోచించుకొన్నారా? ఇప్పుడు మరెన్ని అభ్యంతరాలు పెట్టినా ఈ మహత్తర కార్యక్రమం జరిపించే తీరుతామని నేను, నాతో పాటు మిగిలిన పెద్దలున్న శతావధానం కమిటీ నిర్ణయించేశాం.' ఇదే ఆఖరు మాటన్నట్లుగా ఆయన చెప్పేశారు. ఆయన మాటల కన్నా ముఖ్యంగా మా కందరికీ మా పిల్లల్ని శతావధాన కార్యక్రమంలో పాల్గొనేట్టు చేసి అమెరికాలో ఉన్న తెలుగు వాళ్ళకి తెలుగంటే ఎంత అభిమానం? ఆరు నెలల వయసున్న పిల్లలని కూడా పృచ్ఛకులుగా పెట్టి శతావధానం చేశారంటే అమెరికాలో ఉన్న ఆంధ్రులు మన సంస్కృతికి ఎంత సేవ చేస్తున్నారని దేశ విదేశాల్లో నున్న తెలుగు పత్రికల్లో మా గొప్పదనాన్ని, పేరు ప్రఖ్యాతలని చూసుకోవాలన్న వెర్రి ఆశ మమ్మల్నందర్నీ 'పిల్ల పృచ్ఛకులతో శతావధానమ' నే మహాయజ్ఞం చేయడానికి పురి కొల్పింది.

* * * * *

మరో రెండు మూడు సమావేశాలు జరిగిన తర్వాత పిల్ల పృచ్ఛకులతో శతావధానం జరిగే రోజు రానే వచ్చింది. మాటలైనా రాని ఉంగా ఉంగా అనే ఆరు నెలల పిల్లల దగ్గర్నించి కడుపునిండా కబుర్లన్నా తెలుగులో చెప్ప గలిగే శక్తి లేని యుక్త వయసు పిల్లల వరకు అన్ని రకాల వయసు పిల్లలు పృచ్ఛకులుగా ఉన్నారు. సంస్కృతానికి సంబంధించిన ప్రశ్న పత్రాలివ్వడానికి అక్కడక్కడ గుజరాతీ, పంజాబీ పిల్లలున్నారు. రామేశ్వరావతారంగారు పిల్ల పృచ్ఛకులతో శతావధానం కాబట్టి 'పెద బాలశిక్ష' కి పరిమితమైన 'భార్యలిద్దఱు శ్రీరామ భద్రునకును' లాంటి సమస్యా పూరణములు, ప్రబంధాల్లో పడి నలిగి పోయిన వర్ణనలు, సీత, గీత, రాత, చేత లాంటి తేలిక పదాలతో దత్తపదులు కాగితాల మీద అచ్చు చేయించి పిల్లలందరికీ తలా ఒకటి పంచి యిచ్చారు. ఆ ప్రశ్న పత్రాలు ట్రాన్స్పెరెన్సీల మీద కూడా రాయించి గోడమీద ప్రొజెక్ట్ చేశారు. తెలుగు చదవడం వచ్చిన పెద్దవాళ్ళకోసం. ఇంత సులభతరమైన ప్రశ్నలను చూసి అవధాని గారు తన పరువు పోతుందని అనుకొంటారేమోనని కూడా రామేశ్వరావతారం గారు ఆలోచించ లేదు. అలా ఎవరైనా అన్నా కూడా పిల్ల పృచ్ఛకులతో చేసే శతావధానం సరళంగా, సులభంగా ఉండాలన్న సమాధానంతో ఆయన సిద్ధంగా ఉంటారని మాకు తెలుసు. అందుకే ఎవరూ ఆ ప్రసక్తి తేలేదు.

వాళ్ళంతట వాళ్ళే వెళ్ళి అవధాని గార్కి నమస్కారం చేసి ప్రశ్న పత్రాలంద చేసిన పిల్లలు కొందరైతే తల్లి చంకనెక్కి ప్రశ్న పత్రాలందించిన పిల్లలు కొంతమంది. అవధాని గారి పని నల్లేరు మీద బండిలా సాగి పోయింది. కాగితం అందుకోవడం ఆలస్యం అవధానిగారు అవలీలగా పద్యాలు వినిపించేశారు. అన్నింటికన్నా ముఖ్యంగా అప్రస్తుత ప్రసంగానికి కూర్చున్న శాంతి కుమార్, సంధ్యలు తెలుగు బాగా మాట్లాడటం వచ్చిన పిల్లలు కావడం మూలానా సమయానుకూలంగా మాట్లాడుతూ అందర్నీ ఆనందింప చేశారు. ఆకలి వేసిన పిల్లవాడు పాలకోసం ఎలా ఏడుస్తాడో కరుణరసం ఉట్టి పడేట్టు ఒ ఉత్పలమాలలో వర్ణించమనే ప్రశ్న పత్రం అందించిన అబ్బాయి అవధాని దగ్గర తల్లి తనని వదిలేస్తుందని భయ పడ్డాడో ఏమో నిజంగానే ఏడుపు మొదలు పెట్టాడు. ఆ సందర్భాన్ని వదులుకోకుండా శాంతి కుమార్ 'అవధాని గారూ! ఈ అబ్బాయి మీ ప్రశ్న పత్రంలో ఉన్నది అభినయించి చూపుతున్నాడా లేక మరేదైనా కారణం వలన అంటే ఆకలి కాకుండా డైపర్ మార్చాల్సిన అవసరం వచ్చి ఏడుస్తున్నాడంటారా?' అనడగడం ఓ మచ్చు తునక మాత్రమే. శాంతి కుమార్, సంధ్యలకి తెలుగు రావడమే కాక తెలివి కూడా ఉండటంతో అందర్నీ తమవ్యాఖ్యానాలతో బాగా నవ్వించారు. మా పిల్లలు కార్యక్రమంలో పాల్గొంటే చాలన్నదే ముఖ్యమైన ప్రవాసాంధ్రులం చాలా ఆనందంతో ఆంధ్రదేశంలో కూడా కని విని ఎరుగని వింతని మేం అమెరికాలో ఉండి చేయగలిగాం అని మురిసిపోతూ కార్యక్రమం చూస్తున్నాం.

కార్యక్రమం చివర్లో ఒకావిడ ప్రశ్న పత్రాన్ని తీసుకొని అవధాని గారి వైపు నడుస్తుండగా వెనకనుండి 'ఏమండోయ్! మీరు మరచి పోయినట్టున్నారు. ఇది పిల్ల పృచ్ఛకులతో శతావధానమని! మీ అబ్బాయో, అమ్మాయో బయట ఆడుకొంటున్నారేమో పేరు చెబితే పిలుచుకొస్తా...' అంటున్న నన్నాపి మా బాబాయి రామేశ్వరావతారంగారు ఆవిడ తన గర్భంలో నున్న శిశువు తరపున ఆ ప్రశ్న పత్రాన్ని అవధాని గారికందిస్తున్నారు. అభిమన్యుడికథ వినలేదా? గర్భంలో నున్న పృచ్ఛకులు ఒ పదిమంది వరకున్నారు ...' అని చెప్పారు.

'అమ్మ బాబోయ్! పిల్ల పృచ్ఛకులతో పాటు పృచ్ఛకాభిమన్యులు కూడా ఉన్నారన్నమాట! ఎంత వింత పృచ్ఛకాభిమన్యులతో శతావధానం!...' ✪


## VIJAYA CORALS

**CORALS/PINK CORALS,JADES,PEARLS**

*AMERICAN DIAMONDS,RUBIES,SAFFIRES,EMERALDS*
*TURQUOISE,TIGER EYE,HEMATITE,GARNETS*
CORAL ROSES,JADE LEAVES
GRADUATED CULTURED PEARL NECKLACES
*OTHER COSTUME JEWELRY*

AT DISCOUNT PRICES

**CALL VIJAYA**
BY APPOINTMENT ONLY
MAIL ORDERS ACCEPTED
**(718) 523-4022**

# Investment Management & Estate Planning On a fee Basis

## Individual Asset Planning Corporation offers:

### Investment Management Services:

* Existing portfolio review
* Investment goal setting
* Investment policy statement preparation
* Investment selection & on going management
* Assets in custody with a NYSE member firm
* Quarterly performance reports in compliance with AIMR standards
* Year-end tax data reports
* On going financial planning services

### Estate Planning Services (wills & trusts):

* Designing of wills & trusts
* Zero estate tax strategies
* Assistance with implementation of planning strategies
* State of the art advice & 15 years of experience

**For a no-obligation initial consultation, please contact:**

**Ram Kolluri CFP**
**Principal, Individual Asset Planning Corporation**
**Registered Investment Advisors**
**103 Carnegie Center, Ste. 100**
**Princeton, NJ 08540**
**800-637-9955 / 609-452-2929**

# దీపావళి

దీపావళి దీపావళి
దివ్యముగ వెలిగేటి దీపావళి
రమ్యముగ మెరిసేటి దీపావళి
ఇంటింట వెలిగేటి దీపావళి
ఇలపైన మెరిసేటి తారావళి

మింట మెరిసెడు తారకలు
మిణుగురుల కాంతులు
ఇంట వెలిగెడు దీపికలు
అందాల జ్యోతులు
మదిలోని భావములు
మాణిక్య దీపములు
కనుల దాగిన స్వప్నములు
ఆశల జ్యోతులు

దుష్ట నరకుని బోలు
తిమిర భావము తెగటార్చి
పారిజాతపు విరుల
పరిమళమ్ముల చిందించి
మనిషి మనిషికి ఎదలోన
నవ్యభావముల్ వెలుగొంద

ఇంటింట వెలిగేను దీపాలు నిండుగ
ఊరూర జరిగేను దీపాల పండుగ

మట్టి ప్రమిదలలోన
చమురు, వత్తులు వేసి
వరుస వరుసలుగా
జ్యోతులే వెలిగించ
బాలలందరు హృదయాల
నచ్చెరువునొంద
చుక్కకన్నియలను బోలు
చిన్ని దీపికలు
చీకట్లు తరిమేసివేడ్క
వెలుగులే జిమ్ము

చురచురా వెలిగేటి
కాకరొత్తుల తోడ
చిరచిరా పైకెగయు
చిచ్చు బుడ్డుల తోడ
గిరగిరా తిరిగేటి
విష్ణు చక్రముల తోడ
టపటపా పేలేటి
సీమ టపాసుల తోడ
ధమధమల మ్రోగేటి
పెద్ద మతాబుల తోడ
మిన్నంటగా ఎగిరేటి
వింత చువ్వల తోడ

ఇంపైన దృశ్యముల
మెండైన ధ్వనులతో
పుడమి యంతట నిండ

ఊరూర జరిగేను దీపావళి
ఇంటింట వెలిగేను దీపావళి
ఇలపైన వెలిసేను తారావళి

శౌరి తేరుపై నిలుచుండి
సత్య చేసిన పోరు
నరకునీ వధ తీరు
తరము తరములవారు
కథలుగా తలచి మరియు
ముదితలందరు మదిలోన
భామనే పొగడ పొగడ
సంతసమ్మున పొంగిపోవ
ఇల్లిల్లు సిరులతో నిండియుండ
రంగు రంగుల రమ్యమై తీరియుండ

జరిగేను ఏటేట దీపావళి
వెలిగేను యింటింట దీపావళి
మెరిసేను భువిపైన తారావళి
మ్రోగేను ఎదలోన ఆనంద రవళి
మధురాతి మధురమై
ఒక చిన్ని మురళీ...

– సుప్రభ

**Morristown, NJ**

**APPAJOSYULA - VISHNUBHOTLA FOUNDATION**

( A not-for-profit trust )


Appajosyula Satyanarayana
1600 Edmund Terrace
Union
NJ 07083, USA

Vishnubhotla Ramanna
1343 Harvard Drive
Rochester Hills
MI 48307, USA

Vishnubhotla Lakshmanna
7609 Teasley Drive
Plano
TX 75025, USA


గత మూడు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్‌లో, మన యావజ్జీవసభ్యులు శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణ, శ్రీయుతులు విష్ణుభోట్ల రామన్న, లక్ష్మన్నలతో కలిసి స్థాపించిన అప్పాజోస్యుల – విష్ణుభొట్ల ట్రస్ట్ వారు ప్రతిసంవత్సరం ప్రతిభామూర్తి పురస్కారాలు, దాదాపు 3.40 సంవత్సరాలు ఒక కళా ప్రక్రియలో గానీ, సంఘ సేవలోగానీ విశిష్టమైన కృషిచేసి, తమకృషికి తగినంత ఆర్థికాదాయాలు ఆశించక, పొందక ఈనాడు విస్మృతిలో పడుతున్న మహనీయులకు అందించడం చేస్తున్నారు. ఈసారి ఈ పురస్కారం ప్రఖ్యాత నవలాకారుడు **శ్రీ మహీధర రామమోహనరావు** గారికి తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆవరణలోనున్న శ్రీనివాసకళారంగంలో జనవరి 9–12 వరకు జరుగనున్న నాటిక పోటీల సమయంలో అందజేయడం జరుగుతుంది.

శ్రీ మహీధర రామమోహనరావుగారు 1909 నవంబరు 16వతేదీన తూర్పుగోదావరిజిల్లా ముంగండ అగ్రహారంలో జన్మించారు. ఆయన పదిసంవత్సరాల ప్రాయంలోనే కాంగ్రెస్ ఉద్యమంలో చేరి, సంస్కృతాంధ్రాలు, ఇంగ్లీష్, వంగ, హిందీ భాషలలో ప్రావీణ్యత సంపాదించి 1936లో విశ్వసాహిత్యమాల అనే సంస్థను స్థాపించి 1948కి పూర్వం దాదాపు ఎనభై అనువాద రచనలు గావించారు. తరువాత, *రథచక్రాలు, ఒనమాలు, మృత్యువు నీడల్లో, ఎవరికోసం, కత్తులవంతెన, ఇక ఈ కథ యింతే, శుభలేఖ, కొల్లాయిగట్టితేనేమి, స్వయంవరణం, ఈ దారి ఎక్కడికి, అగ్నిగుండం, దేశంకోసం* నవలల్లో పీడిత జనావళిని గురించి, మధ్యతరగతి కుటుంబాల ఊగిసలాట గురించి, వారి ఆర్థికసమస్యలగురించి చర్చించారు. *కత్తుల వంతెన* నవలకు 1960లో విశాలాంధ్రవారి నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందింది. *కొల్లాయిగట్టితేనేమి* నవలకు 1969 ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ బహుమతి పొందింది. 1972లో, తెలుగు నవల శతవార్షికోత్సవ సందర్భం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ నుంచి ప్రత్యేక పురస్కారం అందుకున్న ఐదుగుర రచయితలలో మహీధరగారొకరు. మిగతావారు, శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, నోరి నరసింహశాస్త్రి, గుడిపాటి వెంకటచలం, జీ.వి. కృష్ణారావు గారలు. వారి స్వయంవరణం నవలను ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పాఠ్యపుస్తకంగా ఎంపిక జేసింది.

నాటిక ప్రక్రియోద్ధరణకు కంకణం కట్టుకోవడమేగాక, మహామహనీయులకు బహుమతులనందజేయడం చేస్తున్న అప్పాజోస్యుల సత్యనారాయణ, విష్ణుభొట్ల రామన్న, లక్ష్మన్న గారలను తెలుగు కళా సమితి అభినందిస్తున్నది.

---

వ్యవసాయ రంగానికి సర్వవిధాలా సాయపడి, ఈ దేశాన్ని ఎంత సస్య శ్యామలంగా చేయవచ్చో ప్రొఫెసర్ నారాయణ స్వామి, ఆ గ్రామ ప్రజలకు నలభై నిముషాల పాటు సవివరంగా ఉపన్యసించి, చివరికి అన్నాడు : 'మీలో ఎవరికైనా సందేహాలు వుంటే అడగవచ్చు. మీ ప్రశ్నలకు సమువితంగా సమాధానం చెబుతాను.'

అడిగేందుకు ఎవరూ లేచి నిలబడ లేదు. మూడు నిముషాలయాక వెనక వరసలోని ఒక పెద్దాయన లేచి నుంచుని, 'ఇంత సేపూ తమరు దేని గురించి మాట్లాడారు?' అని ప్రశ్నించే సరికి ప్రొఫెసర్ నారాయణ స్వామి నిశ్చేష్టుడయాడు.

-వి జనార్దనరావు
శ్రీకాకుళం

("ఇంగతి" నుండి)

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక

## తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)
## రాజాలక్ష్మి ఫౌండేషన్
సంయుక్త ఆధ్వర్యంలో

# రూ. 25,000/–ల నగదు బహుమతుల మొత్తంతో
# కథలు–కార్టూన్ల పోటీ

ఆనవాయితీగా పై మూడు సంస్థల ఆధ్వర్యంలో ఈ ఏడాది కూడా కథలూ, కార్టూన్ల పోటీ నిర్వహిస్తున్నాము.

కథలు:
ప్రథమ బహుమతి రూ. 5000/–
ద్వితీయ బహుమతి రూ. 3000/–
తృతీయ బహుమతి రూ. 1500/–
ఉత్తమ కథగా ఎన్నికయిన పన్నెండు కథలకు ఒక్కొక్క కథకు రూ. 1000/– బహుమతి అందజేస్తాము

కార్టూన్లు: ఉత్తమ కార్టూన్‌గా ఎన్నికయిన 20 కార్టూన్లకు ఒక్కొక్క దానికి రూ. 125/– చొప్పున బహుమతిని అందజేస్తాము.

వీలుమబట్టి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులందుకున్న కథా రచయితలతో సమావేశం ఏర్పాటుచేసి బహుమతిని అందజేయాలన్నది మా సంకల్పం.

### నిబంధనలు:
కథలు తెలుగువారి జీవిత నేపథ్యంతో వుండి నాలుగు ఆరఠావులకు మించరాదు

బహుమతికి, సాధారణ ప్రచురణకు ఎన్నిక కాని కథలు తిప్పి పంపడం జరగదు

బహుమతి పొందిన కథలు, సాధారణ ప్రచురణకు ఎన్నికయిన కథలు ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికలోనూ తర్వాత తెలుగు కళాసమితివారి 'తెలుగు జ్యోతి'లోను ప్రచురణ అవుతాయి.

బహుమతుల నిర్ణయంపై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకూ అవకాశం లేదని గమనించాలి.

కథలూ, కార్టూన్లు తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి కథల పోటీ, ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, పోస్ట్ బాక్స్ నెం. 712, విజయవాడ–520 010 చిరునామాకు పంపాలి.

ఎడిటర్

కథలు, కార్టూన్లు
మాకు చేరవలసిన చివరి
తేదీ: 31-5-96

# అనుబంధం

పూడిపెద్ది శేషుశర్మ
అంట్లాంటా, జార్జియా

నువార్క్ నుండి ఆస్టిన్ వచ్చే విమానం గంట లేటు. ఏడున్నరకిగాని ఆస్టిన్‌లో లేండ్ అవదు. ఇంకా చాలా టైమ్ ఉంది. గేటు దగ్గర కెళ్లి అమ్మను కలుసుకుందామని ఎయిర్‌పోర్టుకి బయలుదేరింది సుమ. తల్లి వచ్చి తన ఇంట్లో రెండువారాలుంటానంటే ఎంతో ఆనందంగా ఉంది సుమకి. భర్త సురేష్, కూతురు మీనా ఇండియాలో ఉన్నారు. అంచేత తొందరగా యింటికి పోవాల్సిన అవసరంలేదు. సురేష్ తల్లికి బ్రెస్ట్ కేన్సర్. ఆవిడ అంతిమస్థితిలో ఉన్నారు. మనవరాలిని చూడాలని ఉందంటే, కూతురిని తీసుకొని ఇండియాకి వెళ్లేడు సురేష్. తనకి పెళ్లయి మూడేళ్లయినా అమ్మ తన దగ్గర పట్టుమని పదిరోజులయినా ఉండలేదు. మీనా పుట్టినపుడు, తన అత్తగారు సాయంగా ఉండడంవల్ల పాపని చూడ్డానికి చుట్టం చూపుగా వచ్చి వెళ్లిపోయింది. అమ్మ మళ్లీ ఎప్పుడూ రాలేదు. అమ్మ అంటే వల్లమాలిన గౌరవం సుమకి. తండ్రి చనిపోయేసరికి సుమకి పదహారేళ్లు. హరికి పదకొండు. అప్పటినుండి తనే తల్లీ తండ్రీ అయి పిల్లలిద్దరినీ పెంచింది అమ్మ. ఎప్పుడూ ధైర్యంగా ఉంటూ, ఎటువంటి ఘర్షణా లేకుండా, ప్రతి సమస్యనీ చక్కగా ఆలోచించి, పిల్లలతో చర్చించి మరీ చక్కదిద్దుకొనేది. తనతో పనిచేసే వాళ్లందరికి కూడా అమ్మ అంటే ఎంతో గౌరవం. సుమ తల్లి మాలతి నువార్క్‌లో ఒక ఆర్కిటెక్చరల్ కంపెనీకి ఫైనాన్షియల్ కన్సల్టెంట్ గా పని చేస్తోంది. కొడుకు హరి న్యూయార్క్ కొలంబియా యూనివర్సిటీలో సీనియర్. కూతురు సుమ, అల్లుడు సురేష్ మనవరాలు మీనా, ఆస్టిన్‌లో ఉంటారు. మాలతి ఒక్కర్తే నువార్క్‌లో ఉంటుంది. సాయంగా ఉంటుంది కదాకొన్నాళ్లు ఆస్టిన్ రమ్మనమని సుమ అడిగితే అలాగే వస్తానంది మాలతి.

ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లి పార్కింగ్‌లాట్‌లో కారు పార్క్‌చేసి లోపలికి నడిచింది సుమ. అసలు అమ్మ "నేను లగేజ్ తీసుకొని బయటకొచ్చేస్తా, నువ్వు కారులోనే కూర్చో, పార్క్ చేసుకొని లోపలికి రానక్కరలేదు" అని మరీ మరీ చెప్పింది. కాని చాలా టైముంది కదా గేటు దగ్గరకెళ్లి సర్‌ప్రయిజ్ చేద్దామని తోచింది సుమకి. ఫ్లైట్ ఎరైవల్ లిస్ట్‌లో గేటు నంబరు చూసుకొని గేటు దగ్గరకి వెళ్లింది. ఇంకా ఫ్లైట్ వచ్చినట్టు లేదు. కొంచం కాఫీ తాగి వద్దామనుకుంటూ ఉండగా, కనిపించాడా వ్యక్తి సుమకి.

ఒక మూలగా కుర్చీలో కూర్చుని దీక్షగా వాల్‌స్ట్రీట్ జర్నల్ చదవటంలో నిమగ్నమయిపోయాడు. చూసిన వెంటనే గుర్తు పట్టిందా వ్యక్తిని సుమ. మూడేళ్లక్రితం తన పెళ్లిలో చూసిందా వ్యక్తిని. అతని పేరు జో జాక్సన్. నల్లవాడయినా ఆరడుగుల ఎత్తులో ధృడంగా ఉంటాడు. కొద్దిగా చెంపలమీద నెరిసిన జుత్తు. చామన ఛాయ రంగు. తీర్చి దిద్దిన రూపు రేఖలతో ఆకర్షణీయంగా ఉంటాడు. అరే! ఇతను ఎందుకు వచ్చాడబ్బా! వాళ్ల వాళ్లెవరైనా ఇదే ఫ్లైట్ లో వస్తున్నారేమో! వెళ్లి హల్లో చెప్దామా అని అనుకొంది సుమ. కాని ఎందుకో సంకోచించింది. కేవలం అమ్మని కలుద్దామని వచ్చాడేమో! అందుకే అమ్మ తనని బయటే కారులో వెయిట్ చేయమందేమో అన్న ఆలోచన రాగానే, ఎందుకో మనస్సంతా వికల మయిపోయింది సుమకి. వీరిద్దరికీ సంబంధం ఏమయినా ఉందా! ఛ ఛ. అమ్మ అలాంటి మనిషి కాదు. ఆమెను అనుమానించకూడదు. కాని తన పెళ్లికి ముందు, ఏదో అవసరం వచ్చి, అమ్మ సూట్‌కేస్‌లో బట్టలు తీస్తూంటే, అడుగున అతని ఫొటో కనిపించింది. ఆశ్చర్యం వేసినా ఏదో స్నేహితుడేమోలే అని ఊరుకుంది తను. అందులోనే, అమ్మ బర్త్‌డే గ్రీటింగ్ కార్డ్స్. విత్ లవ్ ఎండ్ ఎడోరేషన్ ఫ్రమ్ జో అని చూసింది. రెండు మూడు సార్లు ఆ విషయమై ఆలోచించినా, పోన్లే అని ఊరుకుంది. తరువాత మర్చిపోయింది. ఇప్పుడు ఇక్కడ అతను ఉన్నాడంటే, అమ్మకోసమే వచ్చి ఉంటాడు. వీరిద్దరిమధ్యా ఏదో సంబంధం ఉంది, అని నిర్ధారణకి వచ్చింది సుమ. అప్పుడు ఏంచేయాలో పాలుపోలేదు సుమకి. తిరిగి వెళ్లిపోవాలా! తను ఇక్కడ ఉంటే, అతను తనని పోల్చవచ్చు. తరువాత అమ్మని ఎంబరాస్ చేసినట్టవుతుంది. సరే, తిరిగి వెళ్లి కారులో కూర్చుందామని నిశ్చయించుకుంది సుమ. కాని ఎందుకో మనస్సు పీకుతోంది. వాళ్ల సంబంధం ఏమిటో తెల్సుకోవాలి. అమ్మ తన దగ్గర ఎందుకో ఇదంతా దాస్తోంది. సరే చూద్దాం అని, గేటుకి దూరంగా, గేటులోంచి వచ్చేవాళ్లు తనకి స్పష్టంగా కనపడేలా నిల్చుంది సుమ.

గేటులోంచి మనుష్యులు రావడం చూసి, గేటుకి ఎదురుగా నిల్చున్నాడు జో. అంతలో చిన్న హేండ్‌బేగ్‌తో కనిపించింది అమ్మ. పింక్ స్కార్ఫ్, వైట్‌బ్లౌజ్ చిన్నముడితో ఎంతో హుందాగా ఉంది అమ్మ. అమ్మని చూడగానే ఒక్కఊపులో వాటేసుకున్నాడు జో. ఒకరినొకరు కళ్లల్లోకి చూసుకుంటూ ఒకనిమిషం అలా ఉండిపోయారు వాళ్లిద్దరూ. ఇదంతా గమనిస్తున్న సుమకి ముళ్లమీద కూర్చున్నట్లనిపించింది. అమ్మకి నలభై ఆరు సంవత్సరాలు. ఈ వయస్సులో ఇలాంటి ప్రవర్తన ఏమిటి? హఠాత్తుగా అమ్మమీద ఉన్నగౌరవం తగ్గి పోయినట్లనిపించింది. చేతులు కలుపుకొని అతి సన్నిహితంగా వాళ్లు వస్తూ ఉండడం చూసి, గబగబా పార్కింగ్ లాట్ వైపు నడిచింది సుమ.

కారులో తల్లికోసం వెయిట్ చేస్తున్న సుమ ఆలోచనలు పరిపరివిధాలుగా పోయాయి. తండ్రి పోయిన తర్వాత ఈయనతో సంబంధం పెంచుకుందా? అందులో తప్పేముంది? ఇక్కడ అమెరికాలో అందరూ చేసేపనే అది. కాని, నల్లవాడు ఎవరు ఏమనుకుంటారేమోనని జంకుతోందా! నిజమే, అమ్మ అతన్ని పెళ్లిచేసుకుంటే తను భరించగలదా, సురేష్ ఏమనుకుంటాడు? తన కూతుర్ని అమ్మమ్మ దగ్గరకి ఆప్యాయంగా పంపగలదా! ఛ!ఇంత స్వంతంత్ర్యంగా ఈ దేశంలో పెరిగిన తను ఎలా ఆలోచిస్తోంది? అమ్మ తనకు సంతోషమైన పని తను చేస్తే తను ఎందుకు అడ్డు పడాలి. ఇంతకీ ఎన్నాళ్లనుండో వాళ్లకీ సంబంధం? తనకి పద్దెనిమిదేళ్లనుకుంటా! ఒకసారి నల్లవాళ్లగురించి తనేదో అసహ్యంగా మాట్లాడితే, "సుమా అలా మాట్లాడకు నువ్వు! నేనది టోలరేట్ చెయ్యలేను. వాళ్లలో ఎంత వండర్‌ఫుల్ మనుష్యులు ఉన్నారో నీకేం తెలుసు" అంటూ గట్టిగా తిట్టేసింది తనని. అంత కోపం అమ్మకు రావడం తనెప్పుడూ చూడలేదు. అంటే, అప్పటికే ఇతనితో సంబంధం ఉండి ఉండాలి. గత తొమ్మిది సంవత్సరాలుగా వీళ్లు సీక్రెట్‌గా కలుసుకుంటున్నారా! అలా ఆలోచిస్తున్న సుమకి ఎదురుగా కనిపించింది లగేజ్‌తో మాలతి ఒక్కర్తే.

"హాయ్ అమ్మా" అంటూ ట్రంక్ తెరచి లగేజి లోపల పెట్టింది సుమ. మాలతి ఎక్కగానే కారు స్టార్ట్ చేసింది.

"నువ్వొచ్చి చాలా సేపయిందా! ఫ్లైట్ గంటలేటుగా, తెలుసా" అంది మాలతి.

"ఫోన్ చేసి కనుక్కున్నానమ్మా. వచ్చి ఒక అరగంట అయింది" అంది సుమ ముభావంగా.

''అంతసేపూ ఇక్కడ కూర్చొని భజన చేస్తున్నావా?'

''మరి నువ్వు బయటే ఉండమన్నావుగా'' ఉక్రోషంగా అంది సుమ. కారులో చాలా సేపు ఇద్దరూ మౌనంగా ఉండిపోయారు.

''ఎప్పుడూ గలగలా మాట్లాడతావు, అంత క్వయట్‌గా వున్నావేం ఇవ్వాళ'' అడిగింది మాలతి సుమని.

''ఆఫీస్‌లో వర్క్ ఎక్కువగా ఉంది. బాగా తలనొప్పిగాఉంది. ఇంటికెళ్లి పడుక్కోవాలా'' అంది సుమ విసుగ్గా.

''మంచి మిరియాల చారు పెడతా. వేడి వేడిగా తినేసి పడుక్కో. ఆంతకీ సురేష్ ఫోన్‌చేశాడా? మీనా ఎలా ఉంది. విరోచనాలు, వాంతులూ ఏవీ లేవుగా! మీ అత్తగారు ఎలా ఉన్నారు?'' అడిగింది మాలతి సుమని.

''నిన్ననే సురేష్‌తో మాట్లాడా. మీనా బాగానే ఉంది. వాళ్లనాన్న డాక్టర్‌గా, తనగురించి నాకేం బెంగలేదు. మా అత్తగారు కోమాలో ఉన్నారట. ఎన్నాళ్లో బ్రతకరన్నారు. ఏది ఎలా అయినా ఈ నెలాఖరుకి సురేష్, మీనా వచ్చేవస్తారు'' అంది సుమ.

ఇంటికెళ్లిన తరువాత స్నానం చేసి, వేడి వేడిగా చారుఅన్నం, మజ్జిగా అన్నం తిని మేడమీద గెస్టురూమ్‌లో రీడర్స్ డైజెస్ట్ తిరగేస్తోంది మాలతి. ఇంకా టైమ్ పదే అయింది. తను సాధారణంగా పన్నెండయితేగాని నిద్రపోదు. మీనా ఉంటే ఎంత బాగుణ్ణు అనుకొంది. పోన్లే సుమని, జోని చూడడం అయింది. జోని తలుచుకుంటే ఏమిటో మనసంతా ఎంతో సంతృప్తిగా ఉంటుంది. ఏ పూర్వజన్మ సంబంధమో తమది? తనకి అతనంటే ఎందుకంత ఆరాధన? ఆ ఆరాధన సబబయినదేనా? ... అలా ఆలోచిస్తోంది మాలతి.

''అమ్మా నిద్రపోవటం లేదా ఇంకా?'' అంటూ గదిలోకి వచ్చింది సుమ.

''లేదు రా, నాకు ఇంతవేగంగా నిద్రపోయే అలవాటు లేదు. రా, ఇలాకూర్చో'' అంటూ ప్రక్కన కూర్చోమంది సుమని మాలతి.

''అమ్మా నీతో ఒక విషయం మాట్లాడాలి. ఇది నీ పర్సనల్ విషయం అనుకో. కాని, నీకూతురిగా నీ కష్టసుఖాలు పంచుకోవడం నావిధి. నీకు ఏ విధమైన సహాయం కావాల్సినా నన్ను మర్చిపోకు. ...'' అంటూ మొదలెట్టింది సుమ.

''నువ్వు దేని గురించి మాట్లాడుతున్నావు'' తొణక్కుండా అడిగింది మాలతి.

''అమ్మా నేను ఇందాకల ఎయిర్‌పోర్ట్‌లో నా పెళ్లికి వచ్చేడు. నీబాస్ అని చెప్పేవు. జో జాక్సన్. అతన్ని చూసా. చాలా రోజులక్రితం అతని ఫొటో అతను నీకు పంపిన గ్రీటింగ్స్ నీసూట్‌కేస్‌లో చేశా. అతనికీ .. నీకూ... '' అంటూ ఆగింది సుమ.

''సుమా నీకు, తమ్ముడికి ఈ విషయం ఎప్పుడు చెప్పాలా, అసలు చెప్పాలా వద్దా అని చాలా ఆలోచించా. నువ్వు ఆ ప్రసక్తి తీసుకొచ్చావు కాబట్టి చెప్తున్నా. జోకీ, నాకూ గల సంబంధం ఇరవై ఆరు సంవత్సరాల పైనాటిది. నాకు పద్దెనిమిదేళ్లకి పెళ్లయింది. పంతొమ్మిదో ఏట నువ్వు పుట్టేవు. నీకు ఒక ఏడాదప్పుడు నేను ఉద్యోగం చేయడం మొదలెట్టా. అప్పుడు నా బాస్ జో జాక్సన్. నేను చిన్నప్పటినుండీ, చాలా స్వతంత్ర్య భావాలతో పెరిగా. చదువులో చురుకుగా ఉండేదాన్నేమో పద్నాలుగేళ్లకే మెట్రిక్ పాసయ్యి, పదిహేనోఏట పి.యు.సి. పద్దెనిమిది సంవత్సరాల కల్లా బి.ఎ. ఎకనామిక్స్‌లో పూర్తవడం అయింది. ఎమ్.ఎ. ఎకనామిక్స్ చేయాలని ఎంతగానో ఉండేది. కాని మా అమ్మా, నాన్న గొడవచేసి నాకు పెళ్లి చేసేరు. దాంతో చదువు సున్న. మీ డాడీతో ఈ దేశం వచ్చేశా. వచ్చిన వెంటనే నువ్వు పుట్టావు. నువ్వు పుట్టిన మొదట్లో బాగానే ఉండేది. కాని, రాను రాను, నాలో ఏదో అసంతృప్తి ఆందోళన చెలరేగుతూ ఉండేవి. ఏదో తపన ఏదో చేయాలని ఒక ఆరాటం ఉండేది. నా సంసారంలో ఏలోపం లేదు. మీ డాడీ ఆప్యాయంగా ఉండేవారు. నువ్వు చాలా ముద్దుగా ఉండేదానివి. అయినా కూడా ఏదో వెలితి. నీకు ఏడాది రాగానే, ఒక ఆర్కిటెక్చరల్ కంపెనీలో చిన్న ఉద్యోగం దొరుకుతే అందులో చేరా, మొదట్లో క్రొత్తపనులు నేర్చుకోవడం ఛాలెంజింగ్ గా ఉండేది. కాని రాను రాను ఒకరకమైన ఉదాసీనత ఏర్పడింది నాలో. ఉదయాన్నే లేవబుద్ధి వేసేది కాదు. గొంతులో ఏదో అడ్డు పడుతున్నట్టుగా ఉండేది. వెనకనుండి ఎవరో తరుముతున్నట్టు అనిపించేది. ఎప్పుడూ ఏదో బెంగగా ఉండేది. బట్టలు మీద గాని, ఇంటిమీదగాని, వేటిమీద ఎటువంటి ఆసక్తి ఉండేది కాదు. నీతో ఆడుకోవాలని ఆశ, నీతో ఉన్నప్పుడు ఆనందంగాని, ఉండేది కాదు. మీడాడీ తనపని చూసుకొనేవారు. నిన్ను బాగా చూసుకొనేవారు. నేను మాట్లాడితే, మాట్లాడేవారు లేదా, ఊరుకునేవారు. నన్ను ఎప్పుడూ తిట్టలేదు. దెబ్బలాడ లేదు. నాకు వంట్లో బాగా లేకపోతే పడుక్కోమనేవారు. అలా అనగానే నాకు ఇంకా ఎక్కువ ఉక్రోషం వచ్చేసి విపరీతంగా ఏడ్చే దాన్ని. నేను ఏడుస్తూఉంటే ఏంచేయాలో తెలియక తను హాయిగా నిద్రపోయేవారు. ఒక్కొక్కప్పుడు ఉదయాన్నే లేవగానే, భోరుమని ఏడవాలని అనిపించేది. ఇంట్లో అటకమీదకిపోయి కూర్చుని ఏడ్చేదాన్ని. నేను ఎక్కడున్నానో అని వెతుక్కుని వచ్చి, నన్నుచూసి ఏంచేయాలో తెలియక తిరిగి వెళ్లిపోయేవారు మీడాడీ. నేను మామూలుగా ఉంటే ఎంతో ప్రేమగా, ఆప్యాయంగా ఉండేవారు. కాని నేను దుఃఖంలో బాధపడుతూ ఉంటే దూరంగా వెళ్లిపోయేవారు. నాబాధ ఎవరితో చెప్పాలో తెలిసేది కాదు. నీ పెంపకంలో జాప్యం చేస్తున్నానేమోనని అనిపించి, కొన్నాళ్లు అమ్మమ్మని, ఇంకొన్నాళ్లు మామ్మని తెప్పించుకొని నాదగ్గర ఉంచుకున్నా. వాళ్లు నాదగ్గర ఉన్నప్పుడు నీగురించి నాకు బాధ ఉండేదికాదు. కాని నాలో పేరుకు పోతున్న అగ్నిపర్వతాన్ని ఎలా దూరం చేసుకోవాలో తెలిసేది కాదు. నేను ఎందుకూ పనికిరానిదాన్ని, నాకు ఏదీ చేతకాదు అని ఎప్పుడూ అనిపిస్తూ ఉండేది. వాళ్లతో వీళ్లతో నన్ను పోల్చుకొని తెగ బాధ పడుతూ ఉండేదాన్ని. ఎవరైనా సరదాకి నామీద ఏ చిన్న జోక్ చేసినా, రోజులు రోజులు తలచుకొని కుమిలిపోతూ ఉండేదాన్ని. ఎప్పుడో చిన్నప్పుడు చేసిన తప్పు పనులు గుర్తుకు తెచ్చుకొని గంటల తరబడి బాధ పడిపోయేదాన్ని. నిజం చెప్పాలంటే నా పరిస్థితి ఒక ఊబిలో ఉన్నట్టు ఉండేది. అందులోనుండి బయట పడాలని చాలా ప్రయత్నంచేసా. మెడిటేషన్ మీద పుస్తకాలు చదివి మెడిటేషన్ ప్రయత్నించా. కుదరలేదు. పూజలు, పునస్కారాలు మొదలెట్టా. లాభంలేకపోయింది. సత్యసాయిబాబా వీబూది తెప్పించుకొని పెట్టుకునే దానిని. లాభం సున్న. ఏం చేసినా, నాలో పెరిగిపోతున్న దుఃఖాన్ని దూరం చేసుకోలేక పోయేదాన్ని. మీడాడీ ఇంటికి రాగానే నేను మూడీగా ఉండటం చూసి తనపనిలో తను మునిగి పోయేవారు. నేను రాత్రి ఒకటి రెండు గంటలవరకూ మేలుకొని ఎప్పుడో నిద్రపోయేదాన్ని. కొన్నాళ్లకి పగలు, కారులో ఎటు వెళ్తున్నా, ఉన్నట్టుండి కళ్ల నీళ్లు కారిపోతూ ఉండేవి. సాయంత్రం పని అవగానే ఇంటికి రావాలంటే ఏదో బెంగగా ఉండేది. నాకు మీడాడీకీ మధ్య కమ్యూనికేషన్ చాలా తగ్గిపోయింది. తను నాతో ఏది

మాట్లాడడానికి ప్రయత్నించినా, భోరుమని ఏడ్చేసేదాన్ని. ఏంచేయాలో తెలియక నాతో ఎక్కువగా మాట్లాడడం తగ్గించుకున్నారు మీడాడీ.

రాను రాను ఆఫీసులో ఏదో పని కల్పించుకొని ఇంటికి లేటుగా వస్తూండేదాన్ని. ఆఫీసులో అందరూ ఇళ్లకి వెళ్లిపోయినా కూడా, నేను ఏదో ఆలోచిస్తూ కూర్చుండేదాన్ని. ఆ రోజుల్లో జో మాకంపెనీలో పనిచేసే వాడు. తను ఒక ఆర్కిటెక్ట్. నాలాగే సాయంత్రాలు లేటుగా ఏదో పనిచేసుకుంటూ, ఆఫీసులో ఉండేవాడు. అలా మొదలయింది మాపరిచయం.

జో అలబామాలో చాలా పేద నీగ్రోకుటుంబంలో పుట్టి పెరిగాడు. సివిల్ రైట్స్ మువ్‌మెంట్ టైమ్‌లో తను ఓ టీనేజర్. మార్టిన్ లూథర్‌కింగ్‌తో కలిసి చాలా పని చేశాడట. గాంధీ గారంటే అతనికి దైవంతో సమానం. గాంధీగారి ప్రిన్సిపుల్స్ అన్నా మనహిందూమతం అన్నా చాల గౌరవం జోకి. మన సంస్కృతి అతనికి చాలా ఇష్టం. వివేకానంద పుస్తకాలెన్నో చదివాడట. నాతో చాలా గౌరవంగా ఆప్యాయంగా మాట్లాడేవాడు. చాలా జాగ్రత్తగా ఎంచుకొని మరీ విలియన్ అనే అమ్మాయిని పెళ్లిచేసుకున్నాడట. కాని పెళ్లి అయిన రెండేళ్లకే ఆ అమ్మాయి జోని వదిలేసి ఇంకొకడితో వెళ్లిపోయిందట. దాంతో అతను చాలా డిప్రెషన్ తో బాధపడి కోలుకోడానికి రెండేళ్లి పట్టిందట. ఇంటికెళ్లితే ఆ అమ్మాయి జ్ఞాపకాలన్నీ వస్తాయని రాత్రి చాలా లేటుగా ఆఫీసులోనే పనిచేసుకుంటూ ఉండేవాడు.

జో నాకంటే అయిదేళ్లు పెద్ద. కాని నాతో మాట్లాడేటప్పుడు తండ్రి కూతురుతో మాట్లాడేటట్టుగా ఉండేవాడు. నాపరిస్థితి గ్రహించడానికి తనకి ఎన్నిరోజులో పట్టలేదు. నేను మేజర్ డిప్రెషన్ తో బాధపడుతున్నానని, ఈ దేశంలో ముఫైపెరసంట్ ఆడవాళ్లు అటువంటి జబ్బుతో బాధ పడుతున్నారని, సైకియాట్రిక్ కౌన్సిలింగ్, అవసరమైతే మందులు తీసుకుంటే నాజబ్బు పూర్తిగా నయమయి పోతుందని చెప్పేవాడు. కాని 'సైకియాట్రిస్ట్' అన్నమాట వినగానే ఏదో భూతం దెయ్యం పేరు విన్నదానిలా భయపడేదాన్ని. ఎవ్వరేమనుకుంటారో ఏమిటో అనే బెంగ ఉండేది నాకు. కాని రోజా నాతో గంటల తరబడి కూర్చుని, నే చెప్పేదంతా విని నేను ఏడుస్తూంటే నన్ను బుజ్జగించి, మెల్లిగా ఎలాగైతేనే, నేను డాక్టరు దగ్గరకి వెళ్లేలా చేసేడు. డాక్టర్ క్రేమర్ అంత గొప్ప ఫిజీషియన్‌ని నా జీవితంలో నేను చూడలేదు. అతనే జోని కూడా ట్రీట్ చేశాడట. మొదట్లో సైకోథెరపీతో బాటు పేమిలోర్ అనే యాంటీ డిప్రెసంట్ కూడా మొదలెట్టాడు. ఆ మందువల్ల నిద్ర వచ్చేస్తూ ఉండేది. నోరు ఎండిపోయేది. కాళ్లు తేలిపోతూ ఉండేవి. ఆఫీసులో నాకు ఎటువంటి సహాయమైనా చేయడానికి రెడీగా ఉండేవాడు జో. సాయంత్రాలు ఒక గంటకూర్చొని ఇద్దరం మాట్లాడుకునే వాళ్లం. ముఖ్యంగా నామనస్సులోని భయాలు, నాపిరికితనం గురించి చెప్పుకుంటూ ఉండేదాన్ని. అంతా ఓపిగ్గా విని, ఎలా ధైర్యం తెచ్చుకోవాలో, ఎలా ప్రవర్తించాలో చెప్పుతూ ఉండేవాడు. అలా మెడిసిన్ మీద మూడేళ్లు ఉన్నా. మెల్లిగా డోసేజ్ తగ్గించి కొన్నాళ్లకి మెడిసిన్ పూర్తిగా మానేశా.

ఈ మూడేళ్లలో నాప్రవర్తనలో మార్పు చూసి మీడాడీ ఆశ్చర్యపోయేవారు. మధ్యలో ఒకటి రెండుసార్లు చెప్పేను నేను డాక్టర్ దగ్గరకి వెళ్తున్నట్టు, మందులు తీసుకుంటున్నట్టు. కాని పెద్దగా పట్టించుకునేవారు కాదు. కాని నేను ధైర్యంగా మునుపటిలా హాయిగా పనులు చేసుకు పోతూ ఉంటే, ఆనందంగా ఉండేవారు మీడాడీ. నేనంటే ప్రేమ, గౌరవం ఉన్నాయి ఆయనకి. కాని నేను జబ్బుతో బాధ పడుతూ ఉంటే ఎలా ప్రవర్తించాలో తెలిసేది కాదు ఆయనకి.

రాను రాను నేను, జో చాలా సన్నిహితులం అయిపోయాం. తను ఎవ్వరినీ డేట్ చేయడని నాకు తెలుసు. వివేకానందలా సెలిబసీ ప్రాక్టీస్ చేయడం కష్టం కాదనేవాడు జో ఎప్పుడూ. నేను బాగయిపోయిన తరువాత పుట్టాడు హరి. నేను చాలా అదృష్టవంతురాలిని అనేవాడు జో ఎప్పుడూ. అతనితో ఒకరోజు మాట్లాడకపోతే తోచేది కాదు నాకు. నా ఆంతరంగిక విషయాలన్నీ నేను ఒక్క జో తోనే చెప్పుకునేదాన్ని. నాకు అతను నిజమైన ఆప్తమిత్రుడు. ఆత్మీయుడు. ఒక రోజు జోని అడిగా పెళ్లిచేసుకోమని.

''నేను పెళ్లి చేసుకుంటే నీకు దూరంగా వెళ్లిపోవాలి. అది నాకు ఇష్టంలేదు'' అన్నాడు.

''అదేం?'' అన్నా.

''నేను నీతో గంటల తరబడి మాట్లాడతానని మాఆవిడకి తెలిస్తే ఊరుకోదుగా.'' అని నవ్వేసి వెళ్లిపోయాడు జో.

మాఇద్దరిలో ఒకరిమీద ఒకరికి ఆకర్షణ లేదని నేననను. కాని అది కేవలం స్నేహబంధంగానే ఉండాలని నేను నిశ్చయించుకున్నా. అలాగే సాగింది మా స్నేహం. మీ డాడీకి జోకి నాతో ఉన్న సంబంధం గురించి తెలుసు. కాని నన్ను ఎక్కువ అడిగే వారు కారు.

ఇలా ఉండగా నీకు పదేళ్లప్పుడు జో మా కంపెనీ వదిలేసి వెళ్లిపోయాడు. అతను వెళ్లిపోతున్నాడంటే నాకు కొన్నాళ్లు తిండి సహించలేదు. రాత్రి నిద్ర పట్టేది కాదు. మర్నాడు వెళ్లిపోతూంటే సాయంత్రం ఏడ్చేశా.

''ఛ. మాలా, ఏడవకు. నువ్వు ఇప్పుడు చాలా స్ట్రాంగ్ పుమన్‌వి. అప్పుడప్పుడు నీతో మాట్లాడుతూ ఉంటాలే! నువ్వు ఏమీ అనుకోనంటే ఒకమాట చెప్పుతా. నీకు గనక పిల్లలు లేకుండా ఉంటే బలిమాలైనా నిన్ను నాతో తీసుకుపోతా. కాని నీ ఫామిలీకి నీ అవసరం చాలా ఉంది. ఐ విల్ కీప్ యువర్ ఇమేజ్ ఇన్ మై హార్ట్. యు టేక్ కేర్ ఆఫ్ యువర్ ఫ్యామిలి'' అంటూ నా భుజం తట్టి వెళ్లిపోయాడు జో.

ఊరు వదిలి వెళ్లిన తరువాత కూడా వారానికి ఒకటి రెండుసార్లు ఫోన్‌చేసి మాట్లాడుతూ ఉండేవాడు. గ్రీటింగ్ కార్డులు పంపేవాడు. మేం కేవలం మంచి స్నేహితులుగానే ఉండి పోయాం. అలా అయిన ఆరేళ్లకి సడన్‌గా హార్ట్ ఎటాక్ వచ్చి మీ డాడీ పోయారు. దాంతో మరీ ఒంటరిదాన్ని అయిపోయాను. కోలుకోడానికి చాలా రోజులు పట్టింది. మీ డాడీ పోయిన వెంటనే జో నన్ను చూడడానికి వచ్చాడు. కొద్దిగా దూరమవుతున్న మా అనుబంధం మీ డాడి పోవడంతో మరీ గట్టిపడింది. జో ప్రసాదించిన మనోధైర్యం వల్ల జీవితంలో ఈదుకుంటూ నెగ్గుకుంటూ వచ్చా కొన్నాళ్లు. నన్ను చూడ్డానికి వచ్చి తిరిగి వెళ్లిపోతూ, నాపిల్లలిద్దరికీ నా అవసరం చాలా ఉందనీ, ఆ పరిస్థితిలో నేను మళ్లీ పెళ్లి చేసుకోవడం మంచిది కాదని మరీ చెప్పి వెళ్లిపోయాడు. ఆ తర్వాత, నేను మళ్లీ స్కూల్‌కి పోయి ఎం.బి. యె. చేయడానికి నాకు ఆర్థికంగా, మానసికంగాకూడా చాలా సహాయం చేశాడు. నేను ఈనాడు ఆర్థికంగా ఇంత ఉన్నతస్థితిలో ఉన్నానంటే అందుకు కారణం అతనే. జో దూరంగా ఉన్నా అతని సలహాలు ఉపశమనం కలిగించే మాటలు నన్ను అంటుకునే ఉంటాయి. నే నేపని చేసినా అతని సలహా తీసుకోందే చేయను. అతనే నా మోరల్ స్ట్రెంగ్త్'' అంటూఆగింది మాలతి.

''మళ్లీ అతను పెళ్లి చేసుకోలేదా?'' ఆశ్చర్యంగా అడిగింది సుమ.

''లేదు కాని మగవాడికి శారీరక వాంఛలు ఎక్కువ. అంచేత ఏ అమ్మాయితోనో సంబంధం ఉందేమో నాకు తెలీదు. అయినా నాకది

అనవసరం. నాకతని అంతరంగంతో తప్పితే భౌతిక శరీరంతో పనిలేదు'' అంది మాలతి నిర్వికారంగా.

''అమ్మా, నీకింకా ఏభై ఏళ్లయినా లేవు. పోనీ పెళ్లి చేసుకో కూడదూ?' అంది సుమ. కాని అది హృదయపూర్వకంగా అన్నట్టు అనిపించలేదు సుమకే.

''సుమా, నాకు పెళ్లిమీద కోర్కె లేదు. నాకు భౌతిక వాంఛలు ఏమీ లేవు. నిజమే, ఈ వయస్సులో తోడు నీడా అంటూ ఒకరుండాలి. అందువల్ల మేమిద్దరం మాజీవితాన్ని, మీజీవితాల్ని నరకం చేసిన వాళ్లవుతాం. నాకు అతని దండ ఎప్పుడూ ఉండనే ఉంది. మీ డాడీ పోయి పదకొండు సంవత్సరాలయ్యింది. ఇన్నాళ్లూ అతనే నాకు తోడూ నీడా. అతను బతికినన్నాళ్లూ అది నాకు లభిస్తుందనే ఆశిస్తున్నా. లేదా! నాబ్రతుకు నేను బ్రతక గలను. అంతే గాని సుఖంగా ఉన్న జీవితాన్ని నరకం చేసుకో దలుచుకోలేదు.'' అంటూ నడుం వాల్చింది మాలతి.

''అమ్మా, అతనీ ఊళ్లో పని చేస్తున్నాడా?'' అడిగింది కుతూహలంగా సుమ.

''ఇంతకు ముందు హ్యూష్టనులో ఉండేవాడు. రెండేళ్లనుండి ఇక్కడుంటున్నాడు.''

''నువ్వు మళ్లీ కలుస్తావా అతన్ని.''

''రేపు వీలయితే డిన్నర్‌కి రమ్మన్నాడు. నీతో మాట్లాడి చెపుతానన్నా. ఆ సంగతి ఇంకా ఆలోచించలేదు.''

''రేపతన్ని ఇక్కడికి రమ్మనమ్మా! నాకు పరిచయం చేద్దువుగాని. తరువాత మీ ఇద్దరూ ఎక్కడికూనా డిన్నర్‌కి వాళ్లచ్చు.'' అంది సుమ.

'అలాగే. సరే పడుకో. నువ్వు ఉదయాన్నే పనికి పోవాలి'' అంది మాలతి. భారమైన హృదయంతో తన గదికి వెళ్లింది సుమ.

* * *

మర్నాడు సాయంత్రం ఎనిమది గంటలకి తలుపు తట్టాడు మిష్టర్ జాక్సన్.

''హలో మిస్టర్ జాక్సన్ కమానిన్'' అంటూ తలుపు తీసింది సుమ. కాస్సేపు కూర్చోమని బలవంతం చేసినా, ఆలస్యం అయిపోయిందంటూ మాలతిని తీసుకొని కారులో వెళ్లిపోయాడు అతను. మనిషిలో ఆత్మీయత మంచి తనం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నా తన ఇంట్లో ఏదో ''అన్ వెల్‌కమ్ గెస్ట్ ''లా ఫీలవుతున్నాడు అనుకుంది సుమ. అమ్మ అతని వెనకాతల వెడుతూ ఉంటే ఎందుకో తన మనస్సు చివుక్కుమంది అంటే ఆ సంబంధం తనకిష్టంలేదా! నిజమే, ఎందుకో మనస్ఫూర్తిగా వాళ్ల సంబంధాన్ని తను హర్షించలేక పోతోంది. అస్సలు వాళ్లిద్దరిగురించి తనకు తెలియకుండా ఉంటేనే బాగుండేదేమో! కాని, తన ఫ్యామిలీ మెంబర్స్‌తో బాటు కలిపి చూడ్డానికి ఎంత మాత్రం మనసు ఒప్పటంలేదు. అస్సలు సురేష్‌కి, మీనాకీ అతన్ని ఏవిధంగా, ఏమని పరిచయం చేయాలి. వాళ్లిద్దరి అనుబంధాన్ని అర్థం చేసుకొని హాయిగా నవ్వుతూ, కలుపుగోలుగా వాళ్లతో మసలుకోగలమా! ఏమిటో, ఇదంతా చాలా క్లిష్టంగా ఉంది. ఆ వ్యక్తితో ఇక ఎలాటి సంబంధం పెంచుకోకూడదు. అందులో తన స్వార్థం ఉండచ్చు. కాని దూరంగా ఉండకపోతే తనకూ తనకుటుంబానికీ మనశ్శాంతి ఉండక పోవచ్చు. లేనిపోని చికాకులు, మనస్పర్థలూ రావచ్చు. ఈ సంగతి ఇంక మర్చిపోయి పూర్వంలాగే ఉంటే మంచిది అనే నిశ్చయానికి వచ్చింది సుమ. ఆ నిర్ణయంతో మనస్సు తేలిక పడినట్లయింది సుమకి.

* * *

## వోల్గా తో ఇంటర్వ్యూ

(ఆంధ్ర దేశంలో పేరున్న స్త్రీవాద రచయిత, యాక్టివిస్ట్ శ్రీమతి వోల్గా కిందటి వేసవిలో అమెరికా పర్యటన చేసినపుడు కనక ప్రసాద్ వారిని చేసిన ఇంటర్వ్యూ సారాంశం ఇది. కనక ప్రసాదడిగిన ప్రశ్నలకి వోల్గా వ్రాతపూర్వకంగా తెలుగులో సమాధానాలు ఇచ్చారు. వీటిని తర్జుమా చేసి అక్టోబరు తానా పత్రికలో ప్రచురించారు----పి.వి.జి.)

### మీగురించి చెప్పండి. మిమ్మల్ని స్త్రీ వాదం వైపు నడిపించిన కారణాలు ఏమిటి?

నా గురించి చెప్పాలంటే నేను చిన్నతనం నుంచీ నా చుట్టూ వున్న సమాజంతో ఒక సజీవ సంబంధం కావాలనుకునేదాన్ని. నేను మారాలి, సమాజాన్ని మార్చటంలో నా పాత్రకూడా వుండాలి అనుకునేదాన్ని. ప్రపంచం ఎట్లావుంటే బాగుంటుందని నేను అనుకుంటున్నానో అట్లా మార్చాలనే ఆశతో నేను అనేక సాంఘిక, రాజకీయ ఉద్యమాలలో పని సేశాను. ముఖ్యంగా వామపక్ష విద్యార్థి వుద్యమాలలో, సాహిత్యోద్యమాలలో, రాజకీయోద్యమాలలో చాలా సీరియస్‌గా పని చేశాను. పని చేస్తున్న క్రమంలో నాకు కలిగిన అనుభవాలను విశ్లేషించుకుంటూ, ఒక స్త్రీగా సమాజంలో, వుద్యమాలలో నా స్థానం ఏమిటని ప్రశ్నించుకుంటూ వచ్చాను. ఆ ప్రశ్నలు నాలో చాలా మౌలికమైన మార్పుని తీసుకువచ్చి స్త్రీలవుద్యమంలో ఒక భాగం చేశాయి. స్త్రీల స్థానం గురించి ఆలోచించేటప్పుడు జెండర్ గురించీ పితృస్వామ్యం గురించీ తెలుసుకున్నాను. ప్రపంచాన్ని మార్చటమంటే ఒక్క ఆర్థిక సంబంధాలనూ వర్గసంబంధాలనూ గురించే అడ్రస్ చేయటం కాదనీ, ఎన్నో వివక్షలతో- లింగం, కులం, జాతి ఇంకా అనేక అంశాలగురించిన వివక్షలన్నిటినీ అడ్రస్ చేయాలనీ, అర్థమైన కొద్దీ భిన్నత్వం గురించీ, దాని ప్రాముఖ్యం గురించీ, వివక్షలను తొలగిస్తూనే భిన్నత్వాన్ని కాపాడుకోవటం గురించీ, అర్థమైన కొద్దీ స్త్రీల వుద్యమంలోనే దీనికి చోటుంటుందనిపించింది. స్త్రీల వుద్యమంలో నేను చేస్తున్న పని సమాజానికీ, నావ్యక్తిగత వికాసానికీ తోడ్పడుతుందనే నమ్మకం నాకుంది.

### ప్రస్తుతం మీరు ఏమి చేస్తున్నారు?

నేను ఒక రచయితగా స్త్రీవాద రాజకీయాలను నా కథలు, నవలలు, కవితల ద్వారా పాఠకులకు పరిచయం చేస్తున్నాను. ఆ పాఠకులు ఒక ప్రత్యేక తరగతికి చెందినవారు. అర్బన్ మిడిల్ క్లాస్ ఎడ్యుకేటెడ్ యంగ్ వుమెన్. రచనలు చేయటంతో నాకు పూర్తి తృప్తి కలగటంలేదు. అందువల్ల 'అస్మిత' (రిసర్చ్ సెంటరు ఫర్ వుమెన్) లో ఒక యాక్టివిష్ట్ గా పని చేస్తూ వీలైనంత ఎక్కువగా స్త్రీల వుద్యమంతో కలిసి పోతున్నాను.

అస్మిత స్త్రీల గురించి రకరకాల పనులు చేస్తుంది. చాలా ఏరియాస్ ని కవర్ చేస్తుంది. అవసరమైన స్త్రీలకు లీగల్ ఎయిడ్ యివ్వటంనుంచీ, హైదరాబాద్‌లోని రెండు పెద్ద స్లమ్స్‌లో స్త్రీలను ఆర్గనైజ్ చెయ్యటం,

రాష్ట్రంలోని తోటి స్త్రీల సంఘాలకు జెండర్ ట్రెయినింగ్ అందించటం, స్త్రీల ఆరోగ్యం గురించి ట్రెయినింగ్స్ చెయ్యటం, గ్రామీణ స్త్రీల చైతన్యం పెంచటానికి గ్రామాలకు వెళ్లి జాతరలు నిర్వహించటం యిలా ఎన్నో పనులు చేస్తుంది అస్మిత. బీజింగ్ మహా సదస్సు సందర్భంగా అస్మిత చాలా ముఖ్యమైన పాత్ర నిర్వహించింది. దక్షిణాది రాష్ట్రాలనుంచి కోఆర్డినేషన్ బాధ్యత తీసుకుంది. బీజింగ్‌కి ముందు దాన్ని గురించి ప్రచార కార్యక్రమం తీసుకుని తెలుగులో ఎంతో సమాచారాన్ని పబ్లిష్ చేసింది. గ్రామీణ మహిళలకు ఢిల్లీ తీసుకెళ్ళి కాన్ఫరెన్స్ ఆఫ్ కమిట్‌మెంట్ నిర్వహించింది. బీజింగ్ తర్వాత దక్షిణాది రాష్ట్రాలకు ఒక సదస్సు నిర్వహించి నేషనల్ ఎలయన్స్ ఫర్ వుమన్ ఆర్గనైజేషన్స్ () యేర్పరచి దేశవ్యాప్తంగా స్త్రీల వుద్యమానికి ఒక కొత్త స్వరూపాన్నీ, స్వభావాన్నీ యివ్వటానికి కృషి చేస్తోంది. అస్మిత చేస్తున్న పనులన్నిటిలో ఎక్జ్యుటివ్ ప్రెసిడెంట్‌గా నా బాధ్యత కొంత వుటుంది. నాకున్న సృజనాత్మక శక్తుల్ని ఆ పనుల్లో చొప్పించే ప్రయత్నం చేస్తూ వుంటాను.

## మీ పని స్త్రీలను ఎలా ప్రభావితం చేస్తోంది?

మనం చేస్తున్న పని కొందరు స్త్రీల జీవితాలనైనా తాకకపోతే యిక ఆ పని చేయటం అనవసరం. ఐతే కొన్ని పనులు వెంటనే ఫలిస్తాయి. మరి కొన్ని పనుల ఫలితాలు కాలక్రమంలోగాని మనకు తెలిసి రావు. స్త్రీలకు లీగల్ ఎయిడ్ యిచ్చినపుడో, మెటీరియల్‌గా వాళ్ళకు సహాయం అందించినపుడో వాళ్ళ జీవితాల్లో వచ్చే మార్పు మనకు వెంటనే కనిపిస్తుంది. స్త్రీల చైతన్యాన్ని పెంచే కార్యక్రమం చాలా బ్రాడ్ పెర్స్పెక్టివ్ తో చేసినపుడు వెంటనే దాని తాలూకూ ఎఫెక్ట్స్ కనిపించవు. ఐనా రెండు ఉదాహరణలు చెప్తాను. 'అస్మిత' రెండు పెద్ద స్లమ్స్‌లో స్త్రీలసంఘాలను యేర్పరచి వాటితో పని చేస్తోంది. బీజింగ్ సదస్సు గురించి ఆ స్త్రీలకు మేం అందించిన సమాచారంతో చాలా శక్తి సంపాదించుకున్నారు. వాళ్ళ ఏరియాకు దగ్గరలో పెద్ద గవర్నమెంట్ హాస్పిటల్‌లో రేప్ జరిగినపుడు ఆ హాస్పిటలో సూపరింటెండెంట్‌ని ధర్నా చేసి అతన్ని వాళ్ళంతట వాళ్ళు, ప్రశ్నించి ఎదుర్కొన్న తీరులో వాళ్ళ చైతన్య స్థాయి మాకర్థమై చాలా సంతోషించాం. అలాగే డొమెస్టిక్ సర్వెంట్‌గా పనిచేస్తున్న 12 సంవత్సరాల అమ్మాయిని యజమాని కొట్టినపుడు మా ప్రమేయం లేకుండానే వాళ్ళు పోలీస్‌స్టేషన్‌కి వెళ్ళి కంప్లెయింట్ యిచ్చి ఓనర్‌ని అరెస్ట్ చేయించినపుడు, ఆ ఏరియాఅంతా ఆ కేసుని ప్రచారంచేసి డొమెస్టిక్ సర్వెంట్స్‌ని ఆర్గనైజ్ చేసిన తీరు యివన్నీ ఆ స్త్రీలు చైతన్యవంతులయ్యారనటానికి నిదర్శనాలు. వాళ్ళేకాదు అస్మితలో పనిచేస్తున్న అందరిలోనూ నాతో సహా మేం చేస్తున్న పనివల్ల మా చైతన్యం పెరగటం. మా జీవితాలలో మార్పులు రావటం జరుగుతూనే వుంటుంది. అలాంటి మార్పులు మాలో రాకుండా బైట తీసుకు రావటం అసాధ్యమని అనుకుంటాను.

## ప్రస్తుతం ఉన్న తెలుగు సాహిత్యం మీద మీ అభిప్రాయలు ఏమిటి? దానిలో ఎలాంటి మార్పుల్ని కోరుకుంటారు?

వర్తమాన తెలుగు సాహిత్యం బాగానే వుంది. కమ్మర్షియల్, పాప్ లిటరేచర్ ఒక పక్క వున్నా - సీరియస్‌గా సమాజాన్ని ప్రతిఫలించే సాహిత్యంకూడా బాగా వస్తోంది. స్త్రీవాద సాహిత్యం, దళిత సాహిత్యం వుద్యమ స్థాయిలో మిగిలిన భారతీయ భాషలన్నిటికంటే క్వాలిటేటివ్‌గా, క్వాంటిటేటివ్‌గా తెలుగు భాషలో మెరుగ్గా వస్తున్నాయి. ఐతే సాహిత్య విమర్శలో తెలుగు వెనక బడింది. మంచి విమర్శ, రచయితలకూ పాఠకులకూ మేలుచేసే విమర్శ రావటంలేదు. పుస్తకాల ప్రచురణ రచయితలకు సమస్యగానే వుంటోంది. సరైన డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ లేదు. రైటర్స్ కోఆపరేటివ్ లాంటివి ఏర్పడి ఆ పనికూడా చేస్తే సాహిత్యం యింకా ఎక్కువగా జన జీవితంలోకి వెళ్తుంది.

## సాహిత్యం మీకు(స్త్రీవాదానికి) స్త్రీలకు రాజకీయ సాంఘిక అధికారాన్ని సంపాదించేందుకు ఒక పరికరం అని మీరంటున్నారు. అలా వచ్చే స్త్రీవాద సాహిత్యం ఏ సాంఘిక కట్టుబాట్లూలేని సాహిత్యంకంటె తక్కువ రకంగా ఉంటుందా? అంటే కమిటెడ్ సాహిత్యం మంచి సాహిత్యం కూడా అయ్యే అవకాశం ఉందా?

సమాజంలో స్త్రీల గురించో, కార్మికులగురించో, రైతుల గురించో రాసి, వాళ్ళు ఎంపవర్ అవ్వాలని చెప్పే సాహిత్యం తప్పని సరిగా లెస్సర్ క్వాలిటీతో వుండాలని రూల్ లేదు. కానీ అలా వుంటుందనే భ్రమ , అపార్థం వున్నాయి.

దానికి చాలా కారణాలు వున్నాయి. 'క్వాలిటీ' గురించి మనకు ముందే ఏర్పడిన అభిప్రాయాలు వుంటాయి. కొంత ఎబ్‌స్ట్రాక్ట్‌గా, రెటరిక్‌తో నగిషీలు చెక్కినట్లున్న సాహిత్యం క్వాలిటీ లేనట్లు భ్రమపడే సందర్భాలుంటాయి. చలం, రావి శాస్త్రి సాహిత్యానికొచ్చిన శిల్ప పరమైన గుర్తింపు కొ.కు.కి రాలేదు. కానీ తెలుగు వచనాన్ని వచన రచనకు అనుగుణంగా కొ.కు. మలిచిన తీరు అపూర్వం. చాలా సింపుల్‌గా రాయటం వల్ల దానిని సింప్లిస్టిక్‌గా తీసిపారేసే ప్రమాదం ఉంది. సోషల్ మిషన్ అనేది సాహిత్యానికి మరింత డెప్త్ తెస్తుంది. ఐతే ఒక వుద్యమంగా సాహిత్యం వచ్చినప్పుడు కొంత నాసిరకం సాహిత్యం ఎక్కువే వస్తుంది. దాని వల్ల మొత్తం సాహిత్యానికి సోషల్ మిషన్ వుంటే క్వాలిటీ తగ్గుతుందనుకోవటం పొరపాటు. క్వాలిటీని ఎసెస్ చేసే విధానాలు ఎప్పటి కప్పుడు మారాలి. దురదృష్టవశాత్తు ఆ విధానాలు తెలుగు సాహిత్యంలో మారటం లేదు.

## మెయిన్ స్ట్రీమ్ సాహిత్యకారులు రచయితలు మీ (స్త్రీవాద) సాహిత్యాన్ని తీవ్రంగా (రాడికల్ గా) ఉందని భావిస్తున్నారు. మీ రచనలపై ఏ వర్గాలనుండి ఎలాంటి విమర్శలు వసున్నాయి?

మెయిన్ స్ట్రీమ్ అంటే పాప్, పల్ప్ ఫిక్షన్ అనుకుంటే వాళ్ళకు ఈ సాహిత్యం రాడికల్‌గా అనిపిస్తుంది, అనిపించదు. అందులో ట్రెడిషనలిస్ట్‌లకి అనిపిస్తుంది, సెన్సేషనలిస్ట్‌లకి అనిపించదు. స్త్రీవాద సాహిత్యం మీద మొదట్లో అభ్యుదయవాదు లనుకున్న వారినుంచే దాడి జరిగింది. ఆ దాడిని ఎదుర్కొని స్త్రీవాద రచయితలు నిలబడ గలిగారు. విమర్శలు వుంటూనే వుంటాయి. ముఖ్యంగా కుటుంబ వ్యవస్థని విచ్ఛిన్నం చేస్తున్నాననే విమర్శ నేను ఎక్కువ ఎదుర్కొంటాను. ఐతే ఎలాంటి కుటుంబ వ్యవస్థని విచ్ఛిన్నం చేస్తున్నాను - ఎలాంటి ప్రజాస్వామిక వ్యవస్థను కోరుతున్నాను అనే దాని గురించి స్పష్టంగా చెప్పిన కొద్దీ ఆ విమర్శలు తగ్గుతుంటాయి.

వామపక్ష ఉద్యమాలు రాజకీయాలలోనూ, సాహిత్యంలోనూ ఫలవంతంకాలేదని ఇప్పుడు ఒక విమర్శ ఉంది. దీనితో మీరు ఏకీభవిస్తున్నారా? స్త్రీవాదానికి ఈ ఉద్యమాలకీ తేడా ఏమిటి?

వామపక్ష ఉద్యమాలు తమని తాము మార్చుకోకపోతే విఫలమవక తప్పదు. అట్లా ఎప్పటికప్పుడు కొత్త శక్తుల్ని కలుపుకోక, కొత్త ప్రశ్నలని వేసుకోక, సమస్యలని కొత్త భిన్నమైన దృక్కోణాలనుంచి చూడకపోవటం వల్ల యిప్పటికే వామపక్ష వుద్యమాలకు చాలా నష్టం జరిగింది. స్త్రీవాదం ఎప్పటికప్పుడు తనని తాను విమర్శించుకోవటం వల్లా, విముక్తికి ముందే ఒక నమూనాని యేర్పరుచుకోపోవటంవల్లా, ఎప్పటికప్పుడు కొత్త ప్రశ్నలకు అవకాశంయిచ్చి సమస్యలను అర్థంచేసుకోవటం వల్లా మిగిలిన వుద్యమాలకంటే భిన్నగా వుంటుంది. డైవర్సిటీని అంగీకరించి ఆమోదించటం వల్లా స్త్రీవాద వుద్యమం మిగిలిన వాటికంటే ప్రజాస్వామ్యయుతంగా పనిచేసే అవకాశం వుంది.

పితృస్వామ్యం అంటే ఏమిటి? అభ్యుదయవాదులైన మనుషులకు కూడా స్త్రీవాదాన్ని అర్థం చేసుకోవటం కష్టం అవుతోందన్నారు, ఎందువల్ల?

పితృస్వామ్యం ఒక సాంఘిక రాజకీయ విధానం. పురుషులే అధికారంలో వుండి ఆ అధికారాన్ని కొనసాగించుకునే క్రమం. స్త్రీలను అణచివేసి వుంచే పరిస్థితులను ఎప్పటికప్పుడు స్థిరపరచి బలపర్చుకుంటూ పోయే విధానం. ఉత్పత్తి విధానాలతోపాటు యిదీ రూపంలో మారుతూ వుంటుంది. సారాంశంలో స్త్రీల అణచివేతను మరింత ఎక్కువ చేస్తుంది. పురుషులు పితృస్వామ్యంలో తమకు లభించిన సౌకర్యాలను ఒదులు కోవటానికి యిష్టపడరు. ఆ భావాలు వాళ్ళలో బాగా జీర్ణించుకు పోతారు. అందు వల్ల ఎంత అభ్యుదయవాదులూ దాన్ని ఒదుల్చుకోలేరు. స్త్రీలు తమ స్థానాన్ని, స్థాయిని పెంచుకోటానికి చేసే పోరాటం ద్వారానే వాళ్ళలో మార్పు తీసుకు రాగలుగుతారు.

చలంని స్త్రీల సమస్యలకి స్పందించ గలిగిన గొప్ప రచయితగా మీరు గౌరవిస్తున్నారు. ఆయన మనలకి నేడున్న రెలవెన్స్ ఏమిటి?

స్త్రీలశరీరాల గురించీ, ఆలోచనలగురించీ, అనుభూతుల గురించీ చలం చెప్పిన విషయాలు యిప్పటికీ అవసరమవుతూనే వున్నాయి. స్త్రీవాదం యివాళ స్త్రీలను ఎంపవర్ చేస్తున్న తీరుకీ, చలం ఒకప్పుడు స్త్రీల స్వేచ్ఛ గురించి చెప్పిన మాటలకూ చాలా సామ్యం ఉంది. స్త్రీల ఆరోగ్యం, పునరుత్పత్తి హక్కులు, లైంగిక స్వేచ్ఛ, ఇంటి చాకిరీ ఈ విషయిలన్నీ చలం అడ్రస్ చేశాడు. అయన రాసిన కాలాన్ని బట్టి కొన్ని పరిమితులున్నా చాలా రాడికల్ ఆలోచనలు చేశాడు. ఇవాళ స్త్రీవాదం ఆ సమస్యల్ని సీరియస్‌గా, నిజాయితీగా చర్చించిన రచయితగా స్త్రీవాదులు చలాన్ని గుర్తించి గౌరవిస్తారు.

భిన్న వర్గాల స్త్రీల సమస్యలు వేరు వేరుగా ఉంటాయా? మీరు ఈ భిన్నత్వానికి ఎలా స్పందిస్తారు?

స్త్రీలలో వర్గపరంగానే కాక కులపరంగా, మత పరంగా, జాతి పరంగా కూడా భిన్నత్వం వుంది. స్త్రీల సమస్యల గురించి పనిచేసేటపుడు వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకోవాలి. ఉదాహరణకు మిడిల్‌క్లాస్, అప్పర్‌క్లాస్ స్త్రీల సమస్యలన్నీ ఒకేరకంగా వుంటాయని బయల్దేరితే పెరసనల్ లా దగ్గరకి వచ్చే సరికి చాలా చిక్కులొస్తాయి . హిందూ, ముస్లిం, క్రిష్టియన్ లా లు వేరు వేరుగా వుంటాయి కనుక ఆ సమస్యని వేరుగా చూడాల్సి వస్తుంది. అలాగే లోయర్‌క్లాస్ స్త్రీలలోకూడా ఈ తేడాలన్నీ పని చేస్తాయి. అప్పర్‌క్లాస్ స్త్రీలకి లోయర్ క్లస్ స్త్రీలకి సమస్యలు కొన్ని వేరుగా ఉంటాయని అందరికీ తెలుసు. ఈ సమస్యలగురించి వేరు వేరుగా ఆలోచిస్తూనే ఒక కామన్ ఎజెండాకోసం ప్రయత్నిస్తూవుంటాం. అన్ని తరగతుల, కులాల, మతాల స్త్రీలను వాళ్ళ సమస్యల్ని అడ్రస్‌చేయటం కష్టమైన పనే. మేం ప్రస్తుతం మధ్యతరగతి, బీద వర్గాల స్త్రీలలో ముఖ్యంగా హిందూ స్త్రీలలో పని చేస్తున్నాం. కాబట్టి ఆ సమస్యలతో కొంత సంబంధం వుంది. ఆఅన్మతలో కూడా హిందూ, ముస్లి, క్రిష్టియన్ స్త్రీలు కలిసి పనిచేస్తున్నారు.

అమెరికాలో ఉంటున్న తెలుగువారు చాల వరకు శాస్త్రసాంకేతికరంగాల్లో పనిచేస్తూ ఆంధ్ర ప్రదేశ్ గురించి ఆలోచించే మనుషులు. ఆంధ్రదేశంలోని సాంఘిక, సాహిత్య రంగాలలో వీళ్ళ పాత్ర యేమిటి? వీళ్ళనుండి ఎలాంటి కృషి జరగాలని మీరు అనుకుంటున్నారు?

ఇక్కడున్న మీకు ఎడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ అండ్ టెక్నలాజికల్ ఇన్ఫర్మేషన్ అందు బాటులో వుంటుంది. ఇక్కడినుంచి సమాచారాన్ని తెలుగులో తెలుగువారికి అందించే ప్రయత్నం చేస్తే, అక్కడ రిసెర్చి చేసే వారికి, యాక్టివిస్ట్‌లకి, రకరకాల ఉద్యమాల్లో పనిచేసేవారికి ఎంతో ఉపయోగంగా వుంటుంది.



# అమెరికా ఆంధ్రులు తినదగిన భోజనము

దవరసాన సత్యనారాయణ , బోస్టన్

కోటి విద్యలు కూటి కొరకే.

కష్టపడిసాధించిన విద్యతో సంపాదించిన కూడును ఇష్టమొచ్చినట్లు తినటంలో తప్పేమిటి? ఏ రకమైన ఆహారమైనా శరీర పోషణకే కదా? చేపలకొవ్వుతో నిండిన ఎస్కిమోల భోజనం, ఆఫ్రికా వాసుల అరటిపళ్లభోజనం, ఆంధ్రుల ఆవకాయ భోజనం, దక్షిణ అమెరికావాసుల పశుమాంసభోజనం అన్నీ శరీర పోషణకే కదా? భూగోళంలో మీ ఉనికిని బట్టి, ఆప్రాంతపు వాతావరణాన్ని బట్టి ఆహారపుటలవాట్లు ఉంటాయి. భూమధ్య రేఖను ఆనుకుని ఉన్న ప్రాంతాలలో నివసించేవారిని తీసుకుని వెళ్లి, ఉత్తర ధృవం దగ్గర వదిలి వేస్తే ఏ భోజనం చేస్తే ఆరోగ్యంగా ఉంటారు?

ఆంధ్రదేశం నుండి అమెరికాకు వచ్చి స్థిరపడిన వారు, అటు ఆంధ్రాభోజనం దొరకక, దొరికినా తినటానికి సమయం చాలక , ఏమి తింటే ఏ జబ్బు వస్తుందో తెలియక, హేమ్‌బర్గర్లు ఫ్రెంచిఫ్రైలు, కోకులతో కాలం గడుపుతున్నారు. శాకాహారులు పిజ్జారాయుళ్లుగా మారిపోతున్నారు. వలస వచ్చిన భారతీయులలో ఎక్కువగా గుండెపోటు, రక్తపుపోటు లాంటి జబ్బులు వస్తున్నాయని, అందుకు కారణం ఆహారమేనని పరిశోధనలలో తేలింది. అమెరికా ఆంధ్రులు తిన దగిన భోజనం ఏమిటి?

## కేలరీల సముద్రం

అమెరికా భూతల స్వర్గమని మా మామగారు, కాందిశీకులకు పెంపుడుతల్లి వంటిదని మరి కొందరు అన్నారు. "అతి"కి మారుపేరు అమెరికా అని ఈ మధ్య భారతదేశం నుండి వచ్చి అమెరికాలో యాత్ర చేస్తున్న మిత్రుల అభిప్రాయం. నాకు మాత్రం అమెరికా అంటే "కేలరీల సముద్రం "గా కనిపిస్తున్నది.

అది నేను అమెరికా వచ్చిన కొత్త రోజులు. 1966 సంవత్సరంలో అట్లాంటాలో ఉద్యోగ ప్రవేశం. ఆసుపత్రి కేంటీన్‌లో భోజనం. స్వల్పంగా ధనం చెల్లిస్తే వెలకు సరిపడ్డ భోజనం కూపన్లు ఇచ్చేవారు. ఒక రోజు కేంటీన్‌లో లంచి కోసం క్యూలో నిలబడ్డాను. కూపను తీసుకుని వంటకాలను ట్రేలో పెట్టేవారు.ఆరోజు కేంటీన్ సూపర్‌వైజరుగా పనిచేస్తున్న ఓ మాతృమూర్తి నన్ను చూసి ఇండియా నుంచి వచ్చారా? అని ప్రశ్నించింది. అవునన్నాను. అయ్యో పాపం, రాత్రి టి.వి. లో చూపించారు, ఇండియాలో ఎంతో మంది ఆకలితో అలమటిస్తున్నారట! ఎన్ని రోజుల నుండి సరియైన భోజనం లేదో? అంటూ రెండు చికెన్ లెగ్సు, రెండు కప్పుల మేష్‌డు పొటాటో, రెండు కప్పుల వెజటబుల్స్, రెండు కప్పుల రైస్ పుడ్డింగ్ వేసిన ట్రే (మామూలుగా వడ్డించే పోర్షన్లకు రెట్టింపు అన్నమాట) నా చేతికి ఇచ్చింది. నేను సుజలం సుఫలమయిన గోదావరిప్రాంతం నుంచి వచ్చానని, తిండికి లోటు లేని ప్రదేశమని చెప్పినా, వినకుండా, ఆ మాతృమూర్తి డ్యూటీలో ఉన్నప్పుడు రెట్టింపు పోర్షన్లు వడ్డించేది. ఆనెలలో ఐదు పౌనులు పెరిగాను. అమెరికా అనే కేలరీల సముద్రం లో మునగడం మొదలు పెట్టాను.

## పెట్టిందంతా తినాలనే తహతహ

అన్నం పరబ్రహ్మం అని, ఆకులో వేసిన ఆహారం వదిలి వేయరాదని, పూర్తిగా తినాలని మా పెద్దలు చెప్పేవారు. ఈ సూత్రాన్ని అమలు పరిచినందు వల్లనే అట్లాంటాలో ఐదు పౌనులు పెరిగాను. ఏదైనా ఒక మంచి రెస్టారెంటుకి వెళ్లి ఖరీదైన భోజనం ఆర్డరు పెడితే, ఎక్కడ ధననష్టం వస్తుందో అని పూర్తిగా తినటం, ఆ విధంగా అధిక కేలరీలను ఆస్వాదించటం జరుగుతున్నది. కేలరీల బడ్జటుకి అనుగుణంగా, డబ్బు నష్టపోకుండా ఇటీవల రెస్టారెంటుకి వెళ్లినప్పుడు, ఇద్దరం (శ్రీమతి, నేను) కలిపి ఒకే ఒక మెయిన్ డిష్ ఆర్డరు పెడుతున్నాం. లేదా డాగీబేగ్ పథకం అమలు పరుస్తున్నాం. ఎంగిలి కాకుండా ముందుగానే ఒక ప్లేటులోనికి ఇంటికి పట్టుకుని వెళ్లదలచుకున్న పోర్షన్లు విడదీసి ఉంచి, మిగిలిన భోజనాన్ని, కేలరీలను అదుపు చేసేమన్న తృప్తితో, తింటున్నాం. మెనూ కార్డులో గుండె గురుతు (Heart symbol) ఉన్న వంటకాలను ఆర్డరు పెడితే కొవ్వుతో పాటు కొలెస్టరాల్ తక్కువగా ఉన్న ఆహారం లభిస్తుంది.

## బ్రేక్‌ఫాస్టు (నిరాహార దీక్షవిరమణ)

నిరాహార దీక్ష చేపట్టి ప్రభుత్వాన్ని ఒక ఊపుఊపటం మన రాజకీయ నాయకులకు పరిపాటే. ఆంధ్రరాష్ట్ర అవతరణకు కారణం శ్రీ పొట్టి శ్రీరాములు గారి నిరాహార దీక్షయే కదా? నిరాహార దీక్షలో అంత శక్తి ఉన్నదని అన్ని వేళలా ఆహారపు దినుసులు అమితంగా అమెరికాలో తింటున్నవార్కి ఎలా తెలుస్తుంది ? మంచం మీద మేను వాల్చి నప్పటి నుండి, ఉదయం లేచే వరకు ఏమీ తినక పోతే దీనిని నిరాహారదీక్ష అనవచ్చును. ఉదయం లేచిన తరువాత ఏదైనా తింటే నిరాహారదీక్ష విరమణ చేసినట్లే కదా? బ్రేక్ ఫాస్టు అంటే నిరాహారదీక్ష విరమణ అని తెలుగులోనికి తర్జుమా చేద్దాం. లేకపోతే ముద్దుగా తొలి ముద్ద అందామా?

## ఆంధ్రదేశంలో భోజనం చేసే పద్ధతులలో మార్పులు

కాలంతో పాటు భోజనం చేసే పద్ధతులలో కూడ మార్పులు వచ్చాయి. ఏ మార్పులు వచ్చాయో తెలిపే పరిశోధన చేసిన మహామఖావులు డాక్టరు సుసర్ల మహదేవశాస్త్రి గారు. విజయనగరం జిల్లాలోని పల్లెల నుండి గత యాభై సంవత్సరాలుగా పల్లె ప్రజలు ఉద్యోగం కోసం విశాఖపట్నం వలస వస్తున్నారు. వారి ఆహారంలో మార్పు ముఖ్యమైనది. పల్లెలలో నివసించినప్పుడు అంబలిలో మజ్జిగ వేసుకుని ఉదయమే తినేవారు. విశాఖపట్నం వలస వచ్చిన తరువాత టీ తాగి బన్‌రొట్టెలను తిని పనికి పోతున్నారు. మిగిలిన రెండు పూటల భోజనంలో కూడ మార్పు వచ్చింది. తత్ఫలితంగా వీరిలో మధుమేహం ఎక్కువగా కన్పించింది. ఇదంతా భారతావనికి సంబంధించిన విషయం. ఆంధ్రా పల్లెల నుండి నగరానికి వలస పోయిన వారిలో మధుమేహం కనిపిస్తే, భారతదేశం నుండి అమెరికాకు వలస వచ్చిన వారిలో నాలుగు రెట్లు ఎక్కువగా గుండెపోటు వచ్చినట్లు తెలుస్తోంది.

## గుండెకాయను రక్షించుకోండి (Get Heart Smart)

అమెరికాలో గుండె జబ్బుల గురించి బోలెడంత పరిశోధన జరుగుతున్నది. అమెరికా వలస వచ్చిన భారతీయులలో గుండెపోటు ఎక్కువగా ఎందుకు వస్తున్నదో తెలుసుకోవాలని డాక్టరు ఈనాప్ పరిశోధనలు చేసారు.భారతదేశంలో ఇదే విషయంపై డాక్టరు రామ్ బి. సింగ్ పరిశోధనలు చేస్తున్నారు. మొరదాబాద్ (ఉత్తరప్రదేశ్) లో ఉన్న హార్టురిసెర్చి లేబొరెటరి లో ఇండియన్ డయట్, హార్టు స్టడి అన్న పేరుతో పరిశోధనలు జరుగుతున్నాయి.

శస్త్ర చికిత్సకు మూలవిరాట్టు అయిన సుశ్రుతుడు 2,500 సంవత్సరాల క్రితం చెప్పినది, ఈనాటి మేటి పరిశోధకులు ఈనాప్, రాంసింగ్ ప్రభృతులు చెప్పినది ఒకటే . ఏ గుండె జబ్బులు రాకుండా ఉండాలంటే తీపి వస్తువులు, కొవ్వుతో ఉన్న ఆహార పదార్థాలు తగ్గించి తినాలి. శారీరక పరిశ్రమ చెయ్యాలి. విజ్ఞాన విషయాలను ప్రచార సాధనాలు మన ముందు ఉంచినా, వాటిని ఆకళింపు చేసుకుని, ఆచరణలో పెట్టాలనే ఊహరానంత కాలం, ఆరోగ్య జీవనం కష్ట సాధ్యమే.

## సుశ్రుత వాక్యం

"అతిగా తీపి వస్తువులు, కొవ్వు ఉన్న వంటకాలను తినటం, శారీరక శ్రమ లోపించటం, ఎక్కువగా నిద్రపోవుట వలన శరీరానికి కొవ్వు పడుతుంది. శరీర కణాలలో మార్పు వచ్చి, కణాల శిథిలావస్థకు, నీరసానికి దారి తీస్తుంది. వివిధ రకాల నాళాలలో పూత వలన , శరీర పోషణకు అవసరమయిన మూల్యముల పోకడకు అడ్డు ఏర్పడుతుంది. ఆ మార్పులు మరణానికి దారి తీస్తాయి. గుగ్గుల్, శిలజీత్, మూడు రకాల ఎండు పళ్లు,గోమూత్రం, తేనె తీసుకుని, శారీరకపరిశ్రమ చేస్తే, రక్షణ కలుగుతుంది" అని సుశ్రుతుడు క్రీస్తుకు పూర్వం 600 సంవత్సరాల క్రితం "సుశ్రుత సంహిత "లో వ్రాశాడు.

## భారతీయ ఆహార-హృద్రోగ పరిశోధన

(The Indian Diet, Heart Study)

రాం బి. సింగ్ ప్రభృతులు 1992 సంవత్సరంలో చేసిన పరిశోధనలలో 931 మంది రోగులకు రెండు రకాల భోజనం ఇచ్చారు. మొదటిరకం మామూలు భోజనం, రెండవది ఎక్కువగా పళ్లు కాయకూరలతో కూడిన భోజనం. ఆ రెండు రకాల ఆహార ప్రభావం రక్తంలో ఉన్న కొలెస్టరాల్, కొవ్వు, గ్లూకోజుల పై ఎలా ఉందో పరిశీలించి, ఆ పరిశోధనా ఫలితాలను అమెరికన్ జర్నల్ ఆఫ్ కార్డియాలజీ (American Journal of Cardiology) జూన్ 1, 1993 తేది సంచికలో (పేజీలు 1283-1288 ) ప్రకటించారు. ఈ పరిశోధనల సారాంశం ఏమిటంటే మన ఆహారంలో హెచ్చుగా కాయ కూరలు, పళ్లు ఉండాలని, ఎక్కువ కేలరీలు కాంప్లెక్సు కార్బొ హైడ్రేటు (బియ్యం, గోధుమలు) లనుండి లభ్యం కావాలని, పీచు (Fibre) , ఏంటై ఆక్సిడెంట్లు (Anti-oxidants) . లవణాలు, విటమిన్లు తరుమోతాదుల్లో లభ్యం కావాలని. పుష్కలంగా ఫలాలు ఉన్న ఆహారం తీసుకుని, వ్యాయామం చేసి, యోగాసనాలు వేస్తే ఆరోగ్యం అన్ని విధాల బాగుంటుందని పరిశోధనల వలన తేలింది.

## తొలి ముద్ద

ఉదయమే హడావుడిగా ఆఫీసుకి పరుగెత్తే ముందు తినగలిగిన అల్పాహారపు పోషక పదార్థాల విలువలు ఒకటవ పట్టికలో ఇచ్చాను.

(ఒకటవ పట్టిక)

| ఆహారం | బరువు గ్రాములు | కేలరీలు | పిం.ప. గ్రా | మాం.కృ. గ్రా | కొవ్వు గ్రా | కొలె. మి.గ్రా. |
|---|---|---|---|---|---|---|
| 1. కారన్‌ఫ్లేక్సు | 25 | 97 | 21.3 | 2.0 | 0.1 | 0 |
| 2. నారింజరసం | 249 | 122 | 28.9 | 1.7 | 0.2 | 0 |
| లేదా | | | | | | |
| అరటిపండు | 100 | 79 | 17.6 | 1.1 | 0.4 | 0 |
| 3. పాలు1%వెన్న | 244 | 102 | 11.7 | 8.0 | 2.6 | 10 |

1. కారన్‌ఫ్లేక్స్‌కి బదులు సగం బేగల్, రెండు రొట్టె ముక్కలు, ముప్పైగ్రాముల ఓట్స్ తినవచ్చును. 2. అరటి, నారింజ, ఏపిల్, పీచ్, ప్లమ్ లాంటి పండు ఏదైనా ఒకటి తినవచ్చును. 3. కొలెస్టరాల్ తగ్గించుకోవాలని కోరుకునేవారు వెన్నతీసిన పాలు (Skim milk)వాడవచ్చును.

## కుచేలుని అటుకులు – కెల్లాగ్స్ ఫ్లేక్స్

మా బంధువుల అబ్బాయి కెల్లాగ్స్ కంపెనీలో పనిచేసాడు. 1894 సంవత్సరంలో జాన్ హార్వే కెల్లాగ్ గోధుమల అటుకులను సృష్టిస్తే, ఆయన సోదరుడు 1898 సంవత్సరంలో జొన్న అటుకులను తయారు చేసాడు. అటుకులను సృష్టించి మానవ జాతికి కెల్లాగ్ సోదరులు మహోపకారం చేసారని అతని అభిప్రాయం. ఇంగ్లీషు బడులలో చదువుకుంటూ, బ్రెడ్‌టోస్టు, ఆమ్‌లెట్ తినే తెలుగు పిల్లలకు అటుకులు అనేవి ఉంటాయని, అవి తింటారని తెలియదు. కుచేలుడు కడు బీదవాడు. అవతార పురుషుడయిన కృష్ణపరమాత్మునికి ప్రియమిత్రుడు. మిత్రుడు కృష్ణుణ్ణి చూడాలని కుచేలుడికి కోరిక కలిగిందట. ఫలమో, పుష్పమో, తోయమో తీసుకుని వెళ్లాలి కదా? కాని చేతిలో చిల్లు గవ్వ కూడా లేదు. ఇంటిలో ఉన్న అటుకులను మూట కట్టి మిత్రునికి భక్తిగా ఇస్తే, ఆ కృష్ణపరమాత్ముడు ఆనందంగా అటుకులను తిన్నాడట. అవతార పురుషుడు శ్రీకృష్ణుడే అటుకులు తినగా మనమెందుకు తిన కూడదు?

## మధ్యాహ్నపు భోజనం

అరవై సంవత్సరాల క్రితం ఆంధ్రాలో మోతుబరులైన రైతు కుటుంబాలలో మధాహ్న భోజనానికి ప్రత్యేకత ఉండేది. తెల్లవారుఝామున నాలుగు గంటలకు లేచి పొలానికి పోయి కూలీలతో పనిచేయించి, మధ్యాహ్నం 12 గంటలకు ఇంటికి వచ్చి, మస్తుగా భోజనం చేసి, నిద్రకుఉపక్రమించేవారట.సూర్యాస్తమయ సమయానికి నిద్ర నుండి లేచి పొలంలో పనిచేసి వచ్చిన కూలీలకు భత్యం ఇచ్చి, మరునాటి పొలంలోని పనులను పురమాయించేవారట.

అమెరికా వాసులకు ఆనాటి ఆంధ్రా రైతుల సియస్టా గురించి వింటే ఆశ్చర్యం కలుగుతుంది. ఆనాడు ఆంధ్రాలో పనిచేసినప్పుడు , ఈనాడు అమెరికాలో పనిచేస్తున్నపుడు మధ్యాహ్న భోజనానంతరం విపరీతంగా నిద్ర వస్తుంది. దీనికి కారణం భోజనానంతర నిద్ర జీను ( Siesta Gene) మా పెద్దలనుండి సంక్రమించి ఉంటుంది. అమెరికాలో మధాహ్న భోజనం తినటానికే సమయం లేకపోతే సియస్టాకు చోటు ఎక్కడ ఉంటుంది ? అందువలన తక్కువ సమయంలో పుష్టికరమైన భోజనం ఏమి తినాలో చెప్తాను.

## మధ్యాహ్నపు భోజనం – అమెరికన్ స్టయిల్

పని వత్తిడి వలన అమెరికాలో లంచి తక్కువ వ్యవధిలో తినాలి. రుచికరమైన, తక్కువగా కొవ్వు ఉన్న, 600 కేలరీల శక్తి కల్గిన, కనీసం 20 గ్రాముల మాంసకృత్తులు ఉన్న ఆహారం ఎలా ఉండాలో దిగువ చూపిన పట్టికల్లో ఇచ్చాను.

కేంటీన్‌లోగాని, రెస్టారెంటులో గాని లంచి తినదలచుకున్నవారికి సింపుల్ లంచి- సేలెడ్‌తో (రెండో పట్టిక)

| ఆహారం | బరువు గ్రాములు | కేలరీలు | పిం.ప. గ్రా | మాం.కృ. గ్రా | కొవ్వు గ్రా | కొలె. మి.గ్రా. |
|---|---|---|---|---|---|---|
| మినిస్ట్రోన్‌సూప్ | 245 | 105 | 14.2 | 4.9 | 2.7 | 2 |
| రొట్టె | 100 | 272 | 50.4 | 8.8 | 3.2 | 0 |
| ఆకు,కాయ: | | | | | | |
| కూరముక్కలు | 250 | 72 | 12.5 | 4.1 | 0.7 | 15 |
| పాలు 1% వెన్న | 244 | 102 | 11.7 | 8.0 | 2.6 | 10 |
| ఏపిల్ | 150 | 80 | 20.0 | 0.3 | 0.8 | 0 |
| మొత్తం | | 631 | 118.8 | 26.1 | 10.0 | 27 |

సేలెడ్ డ్రస్సింగులో నూనె గాని క్రీముగాని ఉంటుంది కాబట్టి తక్కువ మోతాదులో సేలెడ్ డ్రస్సింగు వేసుకోవాలి. లేదా సేలెడ్ డ్రస్సింగుకి బదులు పెరుగుతో చేసిన సేలెడ్‌డ్రస్సింగువాడవచ్చును.నాలుగుఎగ్‌వైట్సు, ఉల్లి, మిరప, మష్‌రూమ్, టమాటముక్కలతో వేసిన ఆమ్‌లెట్ లేదా ట్యూనా సేండ్‌విచ్ మేనేజ్ వేయకుండా, లంచిలో తినవచ్చును.

## ఆంధ్రా స్టయిల్ లంచి

ఆంధ్రా లంచి కేంటీన్‌లో అమ్మరు కనుక, ఇంటి దగ్గర నుండే లంచి బాక్సు పట్టుకుని వెళ్లేవారికి రెండు రకాల సింపుల్ లంచి గురించి వివరిస్తాను. ఇవి తక్కువ సమయంలో తినటానికి వీలవటమేకాక, ఆంధ్ర భోజనం తిన్నామన్న తృప్తి కలుగుతుంది.

## పప్పుచారుతో లంచి ( మూడో పట్టిక)

| ఆహారం | బరువు గ్రాములు | కేలరీలు | పిం.ప. గ్రా | మాం.కృ. గ్రా | కొవ్వు గ్రా | కొలె. మి.గ్రా. |
|---|---|---|---|---|---|---|
| అన్నం (కప్పు) | 200 | 222 | 50.0 | 4 .4 | 0.3 | 0 |
| పప్పుచారు | 160 | 81 | 12.0 | 4.0 | 2 .1 | 10 |
| అరటిపండు | 100 | 79 | 17.6 | 1 .1 | 0 .4 | 0 |
| పాలు1%వెన్న | 244 | 102 | 11.7 | 8.0 | 2 .6 | 10 |
| మొత్తం | | 484 | 91.3 | 17.5 | 5 .4 | 20 |

కాయకూరలు వేసి చేసిన పప్పుచారు కమ్మగా ఉంటుంది. అన్నంలో పప్పుచారు వేసుకుని అప్పడాలతో తింటే లంచి పసందుగా ఉంటుంది.

## పెరుగుతో లంచి

అన్నం (కప్పు), పెరుగు (కప్పు), జుకినీ కూర లేక స్పినాచ్ లేక వంకాయ కూర (కప్పు), వంద గ్రాముల ద్రాక్ష పళ్లు లంచిలో తిన వచ్చును.

( నాలుగో పట్టిక )

| ఆహారం | బరువు గ్రాములు | కేలరీలు | పిం.ప. గ్రా | మాం.కృ. గ్రా | కొవ్వు గ్రా | కొలె. మి.గ్రా. |
|---|---|---|---|---|---|---|
| అన్నం | 200 | 222 | 50.0 | 4.4 | 0.3 | 0 |
| పెరుగు | 227 | 139 | 10.6 | 7.9 | 7.4 | 29 |
| వంకాయ,బంగాళ దుంపల కూర | 130 | 134 | 17.0 | 1.7 | 6.7 | 0 |
| వారింజపండు | 204 | 71 | 18.1 | 1.1 | 0.3 | 0 |
| మొత్తం | | 566 | 95.7 | 15.1 | 147 | 29 |

## రాత్రిభోజనం

హడావుడిగా లంచి తిన్నవారికి, సాయంసమయానికి మంచి ఆకలిగా ఉంటుంది. అందువల్లనే సాయంత్రం ఆరు గంటలకే అమెరికాలో భోజనం చేస్తారు. దాసీలు లేని దేశంలో రాత్రి ఇంటికి వచ్చేటప్పటికి భోజనం తయారుగా ఉండదు. భార్యభర్తలిద్దరు ఆఫీసులో పనిచేస్తేగాని గడవని రోజులు. తక్కువ సమయంలో భోజనం తయారు చేయాలి. అప్పుడే అమెరికాకు దిగుమతి అయిన మగ మహారాజులుగాని, అల్లుళ్లు గాని చొరవచేసుకుని వంటగదిలోనికి రారు. అబ్రహాం లింకన్ స్లేవరీ ని ఎందుకు రద్దు చేసాడా అని వాపోయిన పాత అల్లుళ్లను చూసాను.

ఆంధ్రులు ఆకుకూరలు, కాయకూరలు రుచికరమైన పోపుకూరలుగా, వేపుడు కూరలుగా వండి వడ్డిస్తే తిని ఆనందించలేని వారు ఎవ్వరు?

## బెల్ పెప్పర్, పొటాటోలకూరతో ( ఐదో పట్టిక )

| ఆహారం | బరువు గ్రాములు | కేలరీలు | పిం.ప. గ్రా | మాం.కృ. గ్రా | కొవ్వు గ్రా | కొలెస్టరాల్ మి.గ్రా. |
|---|---|---|---|---|---|---|
| అన్నం | 200 | 222 | 50 | 4.4. | 0.3 | 0 |
| కూర | 125 | 116 | 16 | 1.9 | 5.1 | 0 |
| పెరుగు | 227 | 139 | 10.6 | 7.9 | 7.4 | 29 |
| మామిడి పండు | 300 | 152 | 38.8 | 1.6 | 0.9 | 0 |
| మొత్తం | | 738 | 132.4 | 21.8 | 15.7 | 29 |

విరివిగా మాంసాహారపదార్థాలు దొరికే దేశమిది. చేపలు, రొయ్యలు, పీతలు, క్లేమ్స్, లోబ్‌స్టర్ సరసమైన ధరలలో దొరుకుతాయి. గుండెపోటు రాకుండా ఉండాలంటే కొవ్వులేని కోడి భాగాలు, చేపలు తినాలి. రొయ్యల్లో ఎక్కువగా కొలెస్టారాల్ ఉంటుందని గమనించాలి.

## కోడికూరతో భోజనం ( ఆరో పట్టిక )

| ఆహారం | బరువు గ్రాములు | కేలరీలు | పిం.ప. గ్రా | మాం.కృ. గ్రా | కొవ్వు గ్రా | కొలెస్టరాల్ మి.గ్రా. |
|---|---|---|---|---|---|---|
| అన్నం | 200 | 222 | 50 | 4.4 | 0.3 | 0 |
| కోడికూర | 125 | 257 | 4 | 25.7 | 15.3 | 191 |
| కేరట్‌కూర | 95 | 100 | 10 | 1.9 | 6.0 | 0 |
| పెరుగు | 227 | 139 | 10.6 | 7.9 | 7.4 | 29 |
| ద్రాక్షపళ్లు | 100 | 64 | 16 | 0.4 | 0 | 0 |
| మొత్తం | | 782 | 90.6 | 40.3 | 29 | 220 |

ఆవకాయపచ్చడి, గోంగూర పచ్చడి తిన కుండా తెలుగు భోజనం చేసామంటే చెల్లుతుందా? పెరుగుతో అన్నం భోజనం చివరనే ఎందుకు తినాలి అని అడిగిన అమెరికన్ మిత్రునికి సమధానం ఏమిటి? ఆహారపువాళిక, జీర్ణకోశాలను జఠరాగ్ని (Gastric Acidity)నుండి పెరుగు రక్షిస్తుందా?

ఆంధ్రులు భోజనప్రియులా? ఆవకాయకు ఎడిక్ట్ అయిన వారా? గోంగూరపచ్చడి లేకపోతే గగ్గోలు పెడతారా?

నాన్యుట్, న్యూయార్కు రాష్ట్రంలో జరిగిన శతావధానంలో, ఆంధ్రుల భోజనాభిమానిని కాబట్టి 'మానిని' వృత్తంలో అమెరికా ఆంధ్రుల భోజనాన్ని వర్ణించమని శతావధాని శ్రీ మాడగుల నాగఫణిశర్మగారిని కోరగా వారు చెప్పిన పద్యం:

అందక అందక అప్పటికప్పుడు ఆంధ్రులకందిన అద్భుతమై
పొందక పొందక భూరిజనావళి పొల్పుగ పొందిన భోజనమై
చందములందున సద్రుచిమందిర చారురసప్రియ చారుమతీ
ఎందున చేరిన ఏదిశనుండిన ఈయదియే తెలుగిట్లు గదా!

( డా.కిడాంబి రఘునాథ్, డా. శ్రీమతి పూడిపెద్ది శేషుశర్మ, ప్రొ.పెమ్మరాజు వేణుగోపాలరావు, ప్రొ.వి.ఆర్.వేమూరి, డా.పూడిపెద్ది జగన్నాధరావు గార్లకు కృతజ్ఞతతో )

కలలోకలలోకలలోకలలోకలలోకలలోకలలోకలలోకలలోకలలోకలలోకల

లో లో

లకలోలకలోలకలోలకలోలకలోలకలోలకలోలకలోలకలోలకలోలకలోలక

**పి.వి.జి.**

స్వర్ణభాను కిరణవర్ణ కాంతులలో
వికసించిన మందారమొకటి
ఒకనాటి తన జీవితంలో
కల్మషరహిత భావనలతో
నిండిపొంగిన తన మనస్సులో వలపుమీర కల కన్నది.

మృదుహస్తాల స్పర్శలు
తనని తడివి పలకరించి
మనసు మీర ఆఘ్రాణించి
తుడిమి తుడిచి దుమ్ముదులిపి
పరమశివుని ప్రతిమ ముందు
పుష్పం సమర్పయామి అని
అనురాగసుధారసాత్మజ
పరిపూర్ణ విశారద ఆశాలత వలపు మీర కలకన్నది.

ఎదుటనున్న శివుని మూర్తి
కోమల మధుర మూర్తియై
కోరికలు పదివేలు మీర
కోమలిని పలకరించి
తనతో ఐక్యము మనసని
మనసిమ్మని మర్యాదగ
మృదుహస్తముల స్పర్శించె
పరమశివుని మృదుస్పర్శలు
శశికళల నాట్యకళలై
అనురాగ పరిష్వంగభాషలో
ప్రవేశదరువుల ప్రభాసించె
అందని ఆశాపుష్పం
నా మనోహర సుందరదృశ్యం
ముగ్ధుడైన మహాశివుడు వలపు మీర కలలు గనె.

తనకలలలో ఎటుచూసిన
తనువులేని అణువులన్ని
ఆకృతికై ప్రాకులాడుచు
ప్రకృతి న్యాయము లెరుగక
కలవరపడి నాట్యమాడె.
ఆవేదన నణచి ఆనందం పొంగించి
తనరూపమే విశ్వరూపమై
తాండవనృత్యము చేసె
తథిగిణతోం తథిగిణతోం
నాట్యమాడె నటరాజు
సృష్టికి సూత్రములు కట్టె
అనంత కల్లోల అవకాశంలో
అనంతు డాదిశేషు తలపై
అవతరించె పద్మనాభుడు వలపుమీర కలలు కనెను

అతని కలయే మన ప్రపంచం
తోడుగ లక్ష్మి ప్రసూన
అనువుగ చతురాననలు
వారి వారి సరస్వతులు
అనేక బ్రహ్మలతర్వాత
మన బ్రహ్మ మన్వంతరాల
వైవస్వత మన్వంతరంలో
అనేక వేల అవస్థల పర్యంతం
మాయింట మందారం వికసించింది
నా కలలో కలగా మొలచిన
మహలక్ష్మి కుతూహలములు
మందారపు మధురభావనలు
ఎవరికలలో కలలు?

*With Best Compliments from* **THOGA VISWAM**

# Viswam Financial Services

Financial Strategies for the 90's

✦ **Business** ✦ **Executive**
✦ **Professional** ✦ **Personal**

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# వయసొచ్చింది(చిన్న రచన !)

–భావరాజు పర(బహ్మ మూర్తి, Parsippany, NJ

'ఏమండి మనం పెద్దవాళ్ళం అయిపోతున్నాం కదూ... ఇదివరకులాగ పనులు చేయడం కష్టంగా ఉంది.' అని ప్రకటించారు కుమారిగారు తె.క.స. సామావేశం భోజన సమయంలో, ప్రక్కనే భోజనం చేస్తున్న మిత్రులతో. అక్కడే కూర్చున్న నేను వెంటనే 'మీరు పెద్దవాళ్ళవుతున్నారేమో కాని నేను మాత్రం కావడం లేదండి' అని జవాబిచ్చాను. కుమారి గారు కోపంగా నా వేపు చూస్తూ, అందరితో 'అయ్యో చూడండి ఈయన ఎల్లా అంటున్నారో... మనం అందరికీ వయసు వస్తోంటే ఈయన ఒక్కరూ యువకుమారుడట!' అన్నారు. అందరూ కుమారి గారి మీద జాలి పడుతూ, నన్ను తప్పు చేసినవాడిలా చూశారు. ఈ చిక్కు నుంచి బయట పడడానికి నేను అన్న మాటలకు కారణం చెప్పాను: 'చూడండి... మనకంటే పెద్దవాళ్ళు ఇంకా ఉత్సాహంతో, అలుపు లేకుండా ఉద్యోగాలు, సంఘ సేవ చేస్తుంటే మనం పెద్ద వాళ్ళయి పోతున్నామని విచారపడడం భావ్యం కాదు. మా నాన్నగారికి 80 ఏళ్ళు. క్రొత్తగా ఈ మధ్య ఒక కళాశాల ప్రారంభించారు, ఇంకా ఊరి సమస్యలని, పిల్లల–మనుమల సమస్యలని పరిష్కరించే పనులతో మునిగి ఉన్నారు. నాకు వయసొస్తోంది, పనులు చేయలేను అని ఎప్పుడు అనరు. డాక్టర్లు ఆయనను పనులు తగ్గించుకోవడం మంచిదని చెప్తే, ఆయన ఇచ్చిన జవాబు ఇది:' ఈ ముఖ్యమైన పనులన్నీ మానేసి మరొక రెండేళ్ళు ఎక్కువ బ్రతికితే దాని ఉపయోగం ఎవరికి?' అన్నారు. వేమూరి రామనాథం గారికి 76 ఏళ్ళు. ఇంకా దేశదేశాలు పర్యటిస్తూ, సాహిత్య కృషి చేస్తూ, చిన్నవాళ్ళ కంటె ఎక్కువ ఉత్సాహంతో జీవితం గడుపుతున్నారు. ఇటువంటి వాళ్ళు కొంతమంది మీకూ తెలిసే ఉంటారు.'

నా మాటలతో, ముఖ్యంగా కుమారిగారు చల్లబడ్డారు. నా ఉపన్యాసం ఇంకొంచెం కొనసాగించాను.

'అసలు మనందరికి మూడు రకాల వయసులట. ఒకటి, పుట్టినరోజు నుంచి లెక్క పెట్టే సంవత్సరాలు (chronological age). రెండవది, ఆరోగ్యం మీద ఆధారపడే వయసు (biological age). 50 ఏళ్ళ వాళ్ళలో 40 ఏళ్ళ వారి ఆరోగ్యం ఉన్న వాళ్ళుంటారు. మరికొందరు 50 అయినా, 60 ఏళ్ళ ఆరోగ్యం లేక అనారోగ్యం కలవాళ్ళుంటారు. మూడవది మానసిక వయసు (mental age). 50 ఏళ్ళు వచ్చినా, 25 ఏళ్ళ వాళ్ళతో కంప్యూటర్ల గురించి, 15 ఏళ్ళ యువజనంతో 'బేస్‌బాల్' – క్రొత్త music గురించి, 8 ఏళ్ళ పిల్లలతో క్రొత్త కార్టూన్‌లు, విడియో ఆటల గురించి చర్చించగలవాళ్ళు ఎప్పుడూ చిన్నవాళ్ళే.. కాలం మార్పులతో మారలేక, మన పిల్లలు మనలాగ లేరని తరచూ వాళ్ళతో ఘర్షణ పడుతూంటే వయసు త్వరగా వచ్చేస్తుంది... ' ఈ నా ఉపన్యాసం ఎక్కడ ఆపాలా అనే సమస్య లేకుండా, తె.క.స. కార్యకర్తలు కార్యక్రమం ప్రారంభం అవుతోంది, ఆడిటోరియమ్ లోకి రండి అని ప్రకటించారు.

రామనాథంగారు తెలుగు 'సారస్వత సమూహం' సమావేశంలో చదవడానికి ఏమన్నా వ్రాయమంటే ఇది వ్రాశాను. ఇక్కడికి వచ్చేముందు ఒక మిత్రుడికి చదివి వినిపించాను.

' ఇంత చిన్న రచనా? ఇది సారస్వత సమూహం కన్నా బాతాఖానీ కొట్టుకునే 'తెలుగు మూకకి' సరిపోయేలా ఉంది' అని విమర్శించాడా మిత్రుడు. నిజమే, నేను వ్రాసిన రచన చిన్నదే, అందులో పెద్ద పదాలు, పొడుగైన వర్ణనలు, లోతైన వేదాంతం లేవు. దానికి కారణం నా ఆరోగ్యం కాపాడు కోవడం. అంటే మరేం లేదు. ఈ సారస్వత సమూహం రచనలు కొన్ని మా ఆవిడకి తెలుగు జ్యోతికి కంప్యూటర్‌లో టైపు చేయడానికి వస్తాయి. పెద్ద రచనలయితే చాల గంటలు, రోజులు పడుతుంది టైపు చేయడానికి. అప్పుడు మా ఆవిడ వంటకి, నాకు లభించే తిండికి ఇబ్బందులు కలుగుతాయి. అందుకని నేనే కాదు, అందరూ చిన్న రచనలని వ్రాయమని నా మనవి. ఉదాహరణకి, సూర్యుడు ఉదయించాడు అంటే చాలు, ఆ సూర్యుడి రంగు, ఆకాశం, సముద్రం ఎంత బాగున్నాయో... ఇవన్ని వివరాలు ఎందుకు? ఒక ఇల్లాలు ఏదో భర్త గొడవలో విచారిస్తోందనుకోండి.... ఆ విషయాన్ని ఆవిడ కళ్ళు ఏడిచి ఎంత ఎర్ర బడ్డయో, ఎన్ని రుమాళ్ళు కన్నీళ్ళతో తడిసి పోయాయో, వివరించి ఆవిడకంటె మనకే ఎక్కువ కన్నీళ్ళు వచ్చేలా చేయడం ఎందుకు? ఈ వివరాలన్నీ మరో గంట పడుతుంది టైపు చేయడానికి. ఇంకా ఎన్నో ఉదాహరణలు ఇయ్యగలను కాని అవన్నీ టైపు చేయవలసిన బాధ లేకుండా వదిలేద్దాం.

చదివేవాళ్ళు తెలివైన వాళ్ళు, ఒక వాక్యం చదివి మిగిలిన వివరాలు ఊహించగల వాళ్ళు కనుక చెప్పేది సూటిగా, కొద్ది వాక్యాలతోనే చెప్పమని నా సలహా. చెప్పానుగా, నా భోజనం, ఆరోగ్యం మీదే బాధ్యత. (కిడాంబి రఘునాథ్ గారి ఆరోగ్యం కూడా... ప్రభ రఘునాథ్ గారు కూడా బోలెడు తెలుగు జ్యోతికి టైపు చేస్తున్నారుగా!)

నేను అంటున్నది మీకు నచ్చకపోతే, మీకు తోచినన్ని పేజీలు వ్రాసుకోండి, కాని మా యింటికో, రఘునాథ్ గారింటికో వచ్చి మీ రచనలను మీరే టైపు చేసుకుంటే మంచిది. ఇక సెలవు. ✪


# CALL INDIA FOR 59¢ / MIN

ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5
Processing fee = 170 Minutes to India)

No Activation Fees
No Added Surcharge
No Switching Present Carrier
No Monthly Fees
No Fine Print
No Minimum Usage Required

SEND YOUR CHECK OR MONEY ORDER TO:

U.S. Universal INC.
N5152 Summit Drive
Fond du Lac, WI 54935

1-800-929-9996
Tel: 414-929-8696
Fax: 414-922-7024

Laxman Kailas, President

DOMESTIC LONG DISTANCE LOW RATE CARDS ALSO AVAILABLE

Tel:(212) 888-3900

Fax: (212) 888-4783

**SVR SECURITIES, INC.**
**155 E. 55TH STREET..SUITE 4K**
**NEW YORK, NY 10022**
Member NASD/SIPC

**Vaikunta Murty Gulivindala**
***President***

**(800) 469-5592**

***SVR*** is successful brokerage house offering a wide range of investment choices. Our investment philosophy consists of capital preservation, growth, personalized service and client satisfaction.

SVR

*Investment Choices*

*STOCKS & BONDS
*Treasuries & Options
*IRA and Pension Plans
*Mutual Funds
*Zero Coupon Bonds & CD's

***Accounts Insured up to $50 million***

***Clearing Agent***
***Pershing/DLJ Secutities***

***Traders and Broker Inquiries welcome!***

# KALA-BHAVAN

( School of Indian Dances )



is glad to announce that
***KUCHIPUDI*** dance
classes are being conducted by

**Indira Sree Ram**
(Disciple of Vempati Chinna Satyam)

***at New Jersey, Queens, Long Island and Connecticut***

**We are also holding a "KUCHIPUDI" DANCE SUMMER CAMP.**
**Please call for further information and for the nearest location to you.**

**516-775-1389** **203-847-3785** **908-985-5156**

## TELUGU ASSSOCIATION OF NORTH AMERICA.
## ELEVENTH BIANNUAL CONFERENCE
## LOS ANGELES, JULY 4-5, '97

*ARTICLES IN TELUGU AND ENGLISH ARE INVITED FROM ALL ON THE FOLLOWING TOPICS FOR PUBLICATION IN THE SOUVENIR.. THEY SHOULD BE SENT TO: SOUVENIR '97 , 3950 Padua Ave. Claremont, Ca. 91711. Ph.&Fax: (909) 624 9331*

**Last date for receipt : February 1, 1997**

Articles may be one or two pages long on any aspect chosen from the following:

**1. The immigration scene.**

Trends in immigration. Future of the Indian immigrant in America-continuing the economic performance. Professions-where will the jobs for the future immigrants and immigrant children be? Doctors! Is the foreign doctor an endangered species in the U.S. Academic world-How are Indians doing and what is the future like.

**2. The Family scene:**

Marriage and divorce in the immigrant community. Children of divorce- status report. Arranged marriage and the second generation. Mixed marriages and their performance. Role of women in the immigrant family. Continuities and change in the traditional relationships between men and women. Drugs, crime and other problems in the immigrant family. Daughters and sons - role of tradition and the impact of the larger society. Grandparents in the immigrant family - their status-tradition vs. change.

**3.. The sunset years:**

Planning for the sunset years. Savings and debt habits of the immigrant community. Retirement communities for the immigrant families. What do we want to do in our senior years.

**4.. The social scene:**

Status of language in the first and second generation immigrants. Comparisons across linguistic groups. Movies and the immigrant community. Humor in the telugu community. The practice of caste in the immigrant community. Caste and the second generation. Arts, drama, literature, dance, music in the immigrant telugu. Temples, traditions and their future.

**5. India and the NRI**

Emerging trends in NRI's relationship to India.
NRI and politics in India. NRI and development in India.
NRI and technology in India. NRI and consumerism in India.
NRI and corruption in India. NRI and arts etc., etc.,

**6. Essay contest:**

In an earlier era, before the term NRI was invented,many 'foreign-returned' Indians went back to India and struggled to make the country free and better. The most important among them is ofcourse, Gandhi. What can today's NRI do to make India a better, fairer and more just society as opposed to supporting a mode of development that aggravates disparities and promotes ugly consumerism. Two views will be published in this category. Write an essay under the heading:

**'NRIs FOR A BETTER INDIA'**

******Young people are encouraged to write

## తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా
## పదకొండవ తానా సభలు, లాస్ ఏంజిలిస్
జూలై 4-5, 1997

పై సభల సందర్భంలో వెలువడే సావనీర్‌లో ప్రచురణకై చక్కటి కథలు, కవితలు, వ్యాసాలు, జోకులు, కార్టూన్లు, బొమ్మలు, ఛాయాచిత్రాలు వగైరా పంపించమని కోరుతున్నాం.

1997 లో మన దేశానికి స్వాతంత్రం వచ్చి 50 సంవత్సరాలు అవుతుంది. దాన్ని దృష్టిలో ఉంచుకుని దేశంలో - అందునా మన తెలుగునాట - రాబోయే ఒకటి రెండు దశాబ్దాలలో, ప్రజ ఎదుర్కోవలసినపరిస్థితులను,వాటిపూర్వాపరాలను గూర్చిన పర్యావలోకనం చెయ్యాలని తలబెట్టాం. అలాగే ఇక్కడ ప్రవాసంలోకూడా, మన జాతి మనుగడ గూర్చిన ఆలోచనను పొందు పరచే ప్రయత్నం జరుగుతుంది.

రచయిత (త్రు )లు తమ రచనలలో ఈ రకమైన చేతనను ప్రదర్శించాలని కోరుతూ, అన్ని రకాల ప్రక్రియలను ఆహ్వానిస్తున్నాం.

రచనలు మాకు చేరవలసిన ఆఖరు తేది- ఫిబ్రవరి 1,1997. పంపవలసిన చిరునామా,

*TANA SOUVENIR-97*
*c/oMurali Chanduri*
*3950 Padua Ave*
*Claremont, Ca.91711*
*Ph.&Fax:(909) 624 9331*

## అ - మెరిక

అమెరికా అమెరికా అంటారు
అందులోని అంతరార్థ మెవరి కెరుక
పేరులోనె ఉంది దాని గూడార్థం
మెరిక లేనిదని గదా పదార్థం

ఆవేశం ఎక్కువ ఆలోచన తక్కువ.
విలాసం ఎక్కువ విలువలు తక్కువ.
గతంలేని వింత చరిత వీరిది.
గతించిన మహా చరిత మనది.

– జనని కృష్ణ
**Holmdel, NJ**



# మెఱపులు : కథాకల్పన

వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ

ఇటీవల కూచిపూడి ఆర్ట్స్ ఎకాడమీవారి హృదయంగమమైన శ్రీనివాసకల్యాణ నృత్యప్రదర్శన చూస్తూఉండగా, అందులోని ప్రదర్శన వైశిష్ట్యంతో పాటు అనాదిగా వస్తున్న ఆ కథలోని కల్పన, కథనము ఎంతో నిరుపమానంగా ఉన్నట్లు తోచింది. అప్పటినుండి యీ అంశాలను గూర్చి మనస్సులో తహతహ బయలుదేరి యీక్రింది వ్యాసాన్ని ప్రేరేపించింది.

కథను రసవంతంచేసే సాధనలలో కల్పన ఒకటి, కథనము మఱొకటి. కల్పనఅంటే కథావస్తువును, అందులోని ఉపభాగాలను సృష్టించగల్గటం. కథనముఅంటే కథ చెప్పేతీరు. దీనికిగల ప్రాముఖ్యం నన్నయగారి భారతాది పద్యంలోని "ప్రసన్న కథా కవితార్థ యుక్తి" అన్న ప్రయోగంవల్ల ప్రస్ఫుటమవుతుంది.

ఈ రెండుగుణాలు ఉత్తమంగా నిర్వహించబడిన ఒక సందర్భం తీసికొని, అందులోని కల్పన-కథన-ఔచిత్యాలు ఎంతగా ఉన్నాయో వివరిస్తాను. ఈసందర్భం మనలో చాలమందికి తెలిసిన "శ్రీనివాస కల్యాణం". ఈ కథ తెలియని తిరుపతి ప్రయాణికులు సాధారణంగా ఉండరు; ఎవరైనా ఉంటే, ఆ కొండమీద వేంకటేశ్వరస్వామి ఎలా నిలబడిపోయి ఉన్నాడో కథారూపంలో తెలిసికొనండి.

నా వ్యాసం మూడు మెట్లమీద నడుపుతాను, మొదట, ఈకథను మర్త్యలోక పరంగా పరిశీలించుదాం. తర్వాత, దానిని మర్త్యలోక-ఇతరంగా చూతాం. చివరకు, నారదుడు అన్న పాత్రను గుఱించి ముచ్చటించుదాం.

మర్త్యలోకపరంగా అంటే, మహిమల తికమకలు లేకుండా మన దైనందినస్థాయిలో జరిగే సంఘటనల తీరు. ఆ పాత్రలు మనుష్యులే అని భావించి, వారి కథ ఎలా కల్పించబడిందో ఎలా చెప్పబడిందో చూతాం. ఇది మన తొలిమెట్టు.

శ్రీనివాసుడు వకుళాదేవి యిల్లు చేరుతాడు-మన సినిమాలలో ఎందరు "హీరో" లు ఎవరో తెలియని తల్లిదండ్రులనో, గృహమో, చేరటంలేదు? పద్మావతిని ఒక వనంలో చూస్తాడు, ప్రేమిస్తాడు, మోహిస్తాడు, ఆమెకోసం అన్నాపానాదులు కూడ మఱచిపోతాడు. వకుళాదేవి ఇది కనిపెట్టి, అతని మనసు తెలిసికొని, "ఇంతేనా, నేనుపోయి ఆ ఆకాశరాజుతో మాట్లాడి నీపెళ్ళి కుదుర్చుతాను" అంటుంది, వెఱ్ఱిబాగుల తల్లి. ఆమె ఉత్సాహంతో పయనమయ్యే వేళకు నారదుడు వస్తాడు. విషయం కనిపెట్టి, "తల్లీ, అలాకాదు, నేనొక ఉపాయం చెపుతాను, విను" మని చక్కని కల్పన చేస్తాడు.

ముందు శ్రీనివాసుడే యెఱుకవేసంలో సోది చెప్పునట్లు నటిస్తూ వారి యింటికి పోవాలి. సోది అన్నది వెనుకటి రోజులలో – ఈ కథ ఎన్ని సహస్రాబ్దాల వెనుకటిదో–సాంఘిక లాంచనం గదా. పద్మావతి కొట్టుకుంటున్న ప్రేమతాపం కనిపెట్టి, సహించని, ఆమె తల్లికి ఇలాంటి భవిష్యత్-వాణి వినాలన్న తహతహ సహజం. ఈ సోదెమ్మ వేషంలోని శ్రీనివాసుడు పద్మావతి చేయిచూసి, మామూలు ఎఱుకలమ్మ పదాలతో, మకుటాలతో, యాసతో, ఆమె ఒకరిని ప్రేమించింది, అతడు మహనీయుడు, వారిద్దఱికి వివాహం సిద్ధం అని తీర్మానంగా వక్కాణిస్తాడు. తగు పారితోషికాలతో తిరిగివస్తాడు శ్రీనివాసుడు.

"ఆ తరువాతనమ్మా నీవు వెళ్ళి మాట్లాడవలసింది" అని నారదుడు చెపుతాడు.

ఇది ఒక విచిత్రకల్పన. సందర్భానికి తగిన అల్లిక. అంతేకాదు, ఎఱుకలమ్మ నిష్క్రమిస్తూ పద్మావతి చెవిలో ఊదుతుంది, "పెళ్ళినాడు నిన్ను కలిసికొంటానులే" అని. ఆమాటతో ఆమెముఖం చంద్రబింబం కన్న కళావంతం అవుతుంది. ఆపలుకు, మొగం ఎలాఉన్నా ఆమెకు కేవలం శ్రీనివాసస్వరం తట్టింది. మఱొక కల్పన విశేషం గమనించుదాం. వకుళాదేవి, శ్రీనివాసుడు పేదవారు. అవతలివారు శ్రీమంతులు. వారితో కొంతగానైనా సరితూగవలె గదా పెండ్లిసంరంభంలో. కాని తమయొద్ద పైకంలేదు. అందువలన కుబేరుడు అన్న నిత్య సౌభాగ్యశీలిని పడతారు. ఆయనదగ్గఱ అప్పుతీసికొంటారు. ఆఋణం ఎలాంటిదంటే ఈయన ఎంత సంపాదించినా యీ కలియుగాంతం వఱకు తీరనంతటిది. ప్రేమకోసం పెళ్ళికోసం అలాటి అప్పు నెత్తిన వేసికొంటాడు శ్రీనివాసుడు. అది సంపాదించే నిరంతర ప్రయత్నమే మనలనందఱను పదేపదే తిరుపతి కొండ ఎక్కించటం.

ఇంతేకాదు. ఈ 'హోంలెస్' వ్యక్తికి ఉండటానికి, అందున క్రొత్తగా పెళ్ళి అవుతున్న వానికి, ఒక జాగా కావాలి గదా. శ్రీ శేషశైలం బాగున్నట్లు తోచింది. కాని అది అప్పటికే నరసింహస్వామి గారిది. అందువల్ల ఆయన దగ్గఱ చేరి "అన్నా, అన్నా, నాకు కొంతమేర అద్దెకియ్యవా" అని అడుగుతాడు.

ఇలా అప్పుతో, అద్దె బరువుతో తన వైవాహిక జీవనం ప్రారంభిస్తాడు శ్రీనివాసుడు. మీకు గుర్తే ఉంటుంది వెనుకటి హాస్యోక్తి: "అరుంధతి నక్షత్రం చూడునాయనా, కనపడ్డదా" అని పెళ్ళికొడుకు నడుగుతే,"అరుంధతి నక్షత్రం కనపడలేదు గాని, పెళ్ళికి చేసిన అప్పుమాత్రం స్పష్టంగా కనపడుతున్నది" అన్నాడా వధూవరుడు.

ఇంతవఱకు మానవలోకపరంగా ఈ కథను వ్యాఖ్యానించి అందులోని కొన్ని కల్పన, కథన-సౌందర్యాలను గమనించాం.

ఇక రెండవ మెట్టు ఎక్కుదాం, ఊహాప్రాయంగాను (నమ్మినవారికి) భౌతికంగాను మహోన్నతమైనది. తొలుదొల్తగా శ్రీనివాసుడు నేలమీద సంభవించటం ఎందకు జరిగింది అన్న ప్రశ్న చక్కని కల్పనతో నిర్వహించబడింది. ఏదో ఒక ఉదయం విష్ణువుకు అలా అనిపించి ఠపీమని క్రిందకు దిగలేదు. తగిన కారణం కల్పించబడింది. త్రిమూర్తులలో ఎవరు యజ్ఞఫలం ఈయగలవారు అన్న జిజ్ఞాస ఒకటి రేకెత్తింది, భృగు మహర్షి సమక్షంలో. ఈ సంశయానికి మఱొక అర్థం, ప్రచ్ఛన్నంగా, త్రిమూర్తులలో ఎవరు అత్యధికుడు అని. ఇది తేల్చటానికి భృగువే తగినవాడని నారదుని సమక్షంలో నిర్ణయమయింది. ఆ మహర్షి బ్రహ్మలోకానికి వెళ్ళి బ్రహ్మకు శాపం ఇచ్చి, కైలాసానికి పోయి శివునికి శాపం ఇచ్చి, చివరకు వైకుంఠానికి వెళ్ళాడు. అక్కడకూడ తనకు క్రోధం కల్గించే సన్నివేశమే యెదురయింది, లక్ష్మీ విష్ణువులు శృంగారలోలులై తనను నిర్లక్ష్యం చేశారని మండిపడి విష్ణువు యొక్క వక్షస్థానంమీద తన్నుతాడు. వెంటనే లక్ష్మీదేవికి రోషం, క్రోధం రేకెత్తినాయి తన స్థానంమీద అతడు తన్నినందుకు. విష్ణుమూర్తి మాత్రం నేర్పరితనంతో భృగువు పాదాలు ఒత్తుతూ, మఱెవ్వరికి లేని అతని అరికాలి నేత్రం నొక్కివేస్తాడు. (ఆవిధంగా భృగు మహర్షికి గర్వభంగమై, జ్ఞానోదయమవుతుంది.) లక్ష్మీదేవికి మాత్రం శాంతి కల్గలేదు. ఇక ఈ వైకుంఠంలో ఉండటం వ్యర్థం అన్నరీతిని భూలోకానికి పయనమవుతుంది. లక్ష్మి దగ్గఱ లేక విష్ణువు ఖిన్నుడై తానుకూడ ఆమెనన్వేషిస్తూ భూలోకం చేరుతాడు.

ఇది ఈ అమర్త్యగాథలోని మొదటిభాగం. ముందుకు పోయేముందు ఒక చిన్న చర్చ చేతాం. ఇంద్రియనిగ్రహం కల్గి, గుణాతీతులయిన దివ్యులలోకూడ–

అందున త్రిమూర్తులలో ఒకడైన విష్ణువుయొక్క భార్య లక్ష్మీదేవికి కూడ–మనకున్నట్లే–రోషము, కోపము, పతిని యింటిని (తాత్కాలికంగానైనా) వదలి వెళ్ళటం ఉన్నవా? ఉంటాయా? అసలు ఉన్నవో లేవో మనకు తెలియదు కాని, ఉన్నవని మనం ఊహించి కల్పనచేశాం. నేను నా "సన్నుతి" పద్యకావ్యంలో వ్రాసిన ఒక పద్యపాదం గుర్తువస్తున్నది: వేంకటేశ్వరుడు నిద్రించటం, ఆయనను మనం మేల్కొల్పటం: "మంగళప్రదముగ నిన్ను తమ్మువలె భావన చేయు ప్రజోహ" యేమొ అన్నాను. ఇలా మన గుణాలు, తదనుగుణంగా మనం ప్రవర్తించినట్లే దివ్యులు కూడ ప్రవర్తించటం, ఇవన్నీ ఇతిహాస పురాణాలలో నిండుగా ఉన్నాయి. ఆ కారణంగానే లక్ష్మీదేవి, జగన్మాత కోపంతో, విష్ణువు భృగువును వెనుక వేసికొని ఎంత చెప్పినా వినక, భూలోకంలోనికి దిగింది.

ఇక రెండవ భాగం. భూలోకానికి దిగిందేకాని, అనుక్షణం పతి ఆలోచనయేగదా, తపస్వి అయింది. బ్రహ్మ, శివుడు ప్రత్యక్షమై విష్ణువు శేషశైల ప్రాంతంలో బికారిలా తిండిలేక వగపుతో కుందుతున్నాడని చెబుతారు. వెంటనే ఆయనకు క్షుద్బాధ తీర్చవలెననే (స్త్రీ) సహజమైన ఆతురత ఆమెలో పెరిగింది. అయితే, అది నిర్వహించటంలో ఒక చక్కని పన్నాగం వేసింది. ఇది ఒక తార్కాణం,కల్పన సౌందర్యానికి. శివుడు గోవుకావాలి, బ్రహ్మవత్సము కావాలి. ఈ ఆవుదూడలను తాను తోలుకు వెళ్ళి, శ్రీనివాసుని పరిసరాలలో ఒక ధనాధికునికి విక్రయించాలి. ఆ విధంగా గోక్షీరం శ్రీనివాసునికి దగ్గఱ అవుతుంది. ఈ పన్నుగడ సాగింది. ఆ ఆవు ప్రతినిత్యం శ్రీనివాసుని నోటిలో పాలుచేపటం, ఇది కనిపెట్టిన ఆసామి ఆవుని దండించటం, ఆ దండనలో శ్రీనివాసునికి గాయమై నెత్తురు కారటం, అంతా అయిన పిమ్మట శ్రీనివాసుడు ప్రత్యక్షమై ఆవు యజమానికి వరం ఇవ్వటం జరుగుతుంది. వరమేమని, వచ్చేజన్మలో అతడు ఆకాశరాజు అవుతాడు, లక్ష్మీదేవి పద్మావతిగా అతనికి బిడ్డ అవుతుంది. తనకు–శ్రీనివాసుడుగా–ఆమెనిచ్చి పెళ్ళిచేయటం తటస్థమవుతుంది.

అనంతరం శ్రీ మహా విష్ణువు శ్రీనివాసుడుగా వకుళాదేవి యింట చేరుతాడు; తిరిగి మర్త్యలోక స్థాయిలో కథ సాగుతుంది, మనం ఇంతకుముందే గమనించినది.

ఈ వ్యాసభాగం వదిలేముందు, మఱొక కల్పన విశేషం–నాకు తోచినది–చెప్పవలసి ఉంది. శివుడు, బ్రహ్మ వచ్చి విష్ణువుకు క్షీరం చేకూర్చటం, త్రిమూర్తులలోని ఐక్యానికి ఒక చిహ్నం. త్రిమూర్తులలో ఎవరు గొప్ప అన్న మొట్టమొదటి ప్రశ్నతో–కథాసంవిధానం రీత్యా–ఈ కల్పనకు సంబంధం ఉన్నది.

ఇక మూడవ మెట్టు: అన్నిటికన్న అనూహ్యమైన ఔచిత్యం కలది. ఈ కథలో నారదుడు సూత్రధారిగా పని చేస్తాడు. అమర్త్య స్థాయిలోని కథలో అసలు అతడే తరువాతి కథకంతకు కారకుడు, భృగు మహాముని అహంకార భంగానికి కూడ. మర్త్యలోకపు కథలోకూడ శ్రీనివాస కళ్యాణానికి మేలైన ఉపాయం సూచించినది నారదుడే.

నేను చాల రోజులక్రింద ఒక వ్యాసం వ్రాశాను మెఱుపులలో, "నారదుడు" గూర్చి. నారదుడు విశ్వమాయకు ప్రతిబింబం. కాదు, నారదుడన్న వ్యక్తి ఎప్పుడు ఏమి చేయవలెనో విశ్వమాయయే చెపుతుంది, ఆప్రకారం సంఘటనలు తటస్థమవుతాయి, కార్యాలు సిద్ధిస్తాయి.

తిరిగి, ప్రకృతానికి వచ్చి, "కథ" ను గూర్చి చర్చింటంలో, నారదునికి కల్పనలోని మలుపులలో గల పాలుపు మనకు తేటతెల్లమవుతుంది.

చివరికొకమాట. కథ వ్రాయటం కేవలం వచనం వ్రాయటమంత తేలిక పనికాదు. కథనశక్తి పుల్లంగా, హృదయంగమంగా లేని కథ ఎండుకట్టె వంటిది, నవనవలాడే పుష్పలతికగా పరిమళించదు. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు అంటూ ఉండేవారు, కథ చెప్పటంలో నన్నయ్యను పోలినవారు లేరు అని. ప్రపంచ వాఙ్మయంలో నిరుపమానమైన కథాపరిధి గల మహాభారత సాగర తరంగాల మీద కథనకౌశలంతో అవలీలగా ఈదినవాడు నన్నయ్య. కల్పనకు, కథనానికి ఆవశ్యకత, అవకాశం పద్యంలోను, గేయంలోను, వచనంలోను, అన్నింటిలోను ఉన్నవి అని రచయితలు గమనించాలి.

***

వ్యాసం పూర్తి అయినదనుకొన్న తర్వాత రెండుమూడు రోజులకు ఒక ఆలోచన తట్టింది, కల్పన, కథనం రమ్యంగా ఉన్నది పై ఉదాహరణ. అవి కొంతగా కొఱవడిన ఉదాహరణ కూడ ఒకటి యిస్తే బాగుంటుంది అని. ఇదికూడ ఈ కూచిపూడి వారి నృత్య ప్రదర్శనం నుండియే తీసికొంటున్నాను: హరవిలాసం. అందులో మూడు అంశాలు విశదీకరిస్తాను. 1 . శివుడు తన తపోభంగం అయిన పిమ్మట తొలుదొల్త పార్వతిని స్వీకరిస్తాడు; తరువాత మన్మథుని భస్మంచేస్తాడు. 2. శివుడు పార్వతికి తనపైగల మక్కువ స్పష్టంగా అనుభవమయిన పిదప, ఆమెను పరీక్ష చేయవలెనని మారువేషంలో వచ్చి విష్ణువును పెళ్ళి చేసికొనుమని బోధించ చూస్తాడు. 3. శివ పార్వతుల దాంపత్యం ఎన్నడో నిశ్చయమైనదని ఆనందంతో ఎఱిగియున్న హిమవంతుడు చివరి రంగానికి ముందు "ఆమెకు తగిన వరుడు ఎవరా" అని ప్రశ్న ప్రచురిస్తాడు.

నా సమీక్ష. 1 . శివునికి తపోభంగం కల్గిన మహా క్రోధంలో ప్రప్రథమంగా మన్మథుడిపై తన ఫాలనేత్ర–అగ్నిని ప్రజ్వలింప చేయాలి, తరువాత పార్వతిని స్వీకరించాలి. అసలు ఏమి జరిగిందో ఎవరికెఱుక? కథగా మనం దీనిని పరిగణిస్తున్నాము కాబట్టి, కథనమెలాఉంటే రసవంతంగా ఉంటుంది అన్నది మన ప్రశ్న. మఱొక విషయం ఈ సందర్భంలో పేర్కొనాలి. మన్మథుడు ఇక అదృశ్యంగా ఉన్నా, రతీదేవికి మాత్రం దృశ్యుడుగానే ఉంటాడని వరమిస్తాడు శివుడు. ఈ పురాణగాథ–మనం చిన్ననాటనే చదువుకొన్నది–ఇరికించి ఉంటే ఘనంగా ఉండేది–మన్మథుని భస్మం చేసిన శివునికి మన్మథుని ప్రేరేపించిన దివ్యులకు, రతీదేవికి, మనందఱకు.

2. పార్వతి ప్రేమ పరీక్ష–క్షమించాలి–ప్రహసనం స్థాయిలో ఉన్నది. పార్వతి ఎవరు, జగన్మాత, అమ్మవారు, శక్తి స్వరూపిణి. ఆది శంకరుడు ఈ "తమాషా" చేశాడనటం ఎంత సమంజసం? పార్వతి తనకోసం తపస్సు చేస్తూ ఉన్నదన్న విషయం శివునికి తెలియనే తెలుసునుగదా. ఈ కల్పన బహుశా ఈ ప్రదర్శన కర్తలే కనిపెట్టి ఉండకపోవచ్చును. అంతకుముందు ఏ గాథాకారుడు అది ప్రవేశపెట్టినా, నా విమర్శన అతనిపైన ముందు, అనవసరమైన యీ కల్పనను స్వీకరించిన యీ ప్రదర్శన కర్తలపైన తరువాత, నిజంగా పరమ శివుడే అలా చేసిఉంటే, సర్వజ్ఞుడవు గదా, ఇలా చేయవలసిన అవసరం ఏమయ్యా అని అడిగి, నా యీ విమర్శన–అవివేకానికి క్షమ చూపుమని ఆయననే కోరుతున్నాను. వరుడు తనవధువుకు ఇతరులను వరించుమని బోధించే కల్పన నల దమయంతుల కథలోఉంది. అయితే, అక్కడ బలవత్తరమైన కారణం ఉంది: ఇంద్రాది దివ్యులు నలుణ్ణి ఎదురు చెప్పలేని ఇబ్బందిలో పెడతారు. వివరాలకు ఆకథను చదవండి, ఇక్కడ చోటులేదు.

3. తగిన వరుడెవరా అన్న ప్రశ్నారంగం కావలెనంటే కథలో ముందుగా ప్రవేశపెట్టవలసింది. నిజానికి ఒక ముందురంగంలో పార్వతి దాక్షాయణి యని శివుని వివాహమాడ పుట్టినదని వాచ్యం చేయుబడుతుంది.

ఈ పరీక్షా, ప్రశ్నారంగాల బదులు పార్వతి చేత మనోహరమైన ఒక శివవరణ–ఆనంద నృత్యం చేయిస్తే బాగుండేది.

ఈ వ్రాతతో ఎవరితో "గిల్లికజ్జా" తెచ్చుకుంటున్నానో నాకు తెలియదు. నా విచక్షణ సాహసానికి క్షమించుడని శివునినుండి మీదాకా అందఱను ప్రార్థిస్తున్నాను..........

మీ యింటిపై ఋణాలను తగ్గించవలెనన్నా , మీ వసతిసౌకర్యాలను ఉచితంగా చర్చించదలచుకున్నా

శ్రీ ఎర్రమిల్లి సత్యనారాయణమూర్తిగారిని సంప్రదించండి

కొత్త నివాసాన్ని కొనదలచుకున్నా, ప్రస్తుత నివాసపు ఋణాలను పొదుపుచేయదలచుకున్నా ఎన్నో ప్రణాళికలనివ్వగలము.




*Interest savings are based on a 30 year, $100,000 loan with an interest rate of 8.875% and a total payment of $1,100.*

U.S. MORTGAGE LENDERS

INCORPORATED

**BUYING OR SELLING A HOME ?**
BEFORE YOU PICK UP THE PAPER PICK UP THE PHONE CALL AND ASK FOR

**MURTHY YERRAMILLI**
YOUR COMMUNITY REALTORS AT

**WEICHERT REALTORS ®**

908-297-0200 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

**For your residential, commercial and business needs.**

We also offer free market analysis, free pre-qualification and free school reports.

I am a notary public too.

# Home Owners



$ave
$50,000
to
$100,000

ON YOUR EXISTING HOME LOAN

*Without* **REFINANCING !!!**

FREE INFORMATION AND A FREE COMPUTER MORTGAGE ANALYSIS

908-297-0200 CALL: 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

# ప్రాథమిక కంప్యూటర్ విజ్ఞానం: ఒక సమీక్ష

రచన: రాధామనోహరన్

ప్రకాశకులు: వనజ పబ్లికేషన్స్, చాకిరాల, కనిగిరి తాలూకా, ప్రకాశం జిల్లా

ఈ 60 పేజీల పుస్తకం కేవలం పన్నెండు రూపాయలు! అమెరికా లెక్కలో ఇరవై సెంట్లు! ఇంత చవుకగా పుస్తకాలు ఇండియాలో అచ్చవుతున్నాయంటే ఆశ్చర్యంగా ఉంది. పుస్తకం బాగోగులు ఎలా ఉన్నా ఈ ప్రయత్నాన్ని మెచ్చుకోవాలి. ఈ పంథాలో ఇంకా పుస్తకాలు రావాలి. ఇటువంటి ప్రయత్నాలని ప్రకాశకులు, ప్రజలు ప్రోత్సహించాలి.

పీఠిక లేదు కనుక రచయిత ఏ దృక్పథంతో రాసేరో, ఎటువంటి పాఠకులని ఉద్దేశించి రాసేరో తెలియదు. ముందు, వెనక అట్ట మీద బొమ్మలని బట్టి, చిన్న పిల్లలని ఉద్దేశించి రాసినట్లనిపిస్తోంది. రచయిత విద్యాగంధ నేపథ్యం గురించి ఏమీ లేదు, కనుక కంప్యూటరు రంగంలో రచయిత ప్రావీణ్యత ఎంతో తెలియదు.

మెచ్చుకో తగ్గ ప్రయత్నమే కాని చాల లోపభూయిష్టంగా ఉంది. రచయితకి కంప్యూటర్లతో పరిచయం అంతంత మాత్రమే అని కొట్టొచ్చినట్లు తెలుస్తోంది. పుస్తకం నిండా అచ్చు తప్పులు. ఇంగ్లీషులో ఉచ్చారణ దోషాలు యధాతధంగా తెలుగులోకి దిగుమతి చేయబడ్డాయి. ఉదాహరణకి 'సిలికాన్' అనడానికి బదులు 'సిలికోన్' అనడంతో మదిలో స్పందించే స్ఫూర్తే వేరు. ఇలాగే 'మెమరీ కేపబిలిటీ' అంటే స్ఫురించే అర్థం ఒకటి, 'మెమరీ కెపేసిటీ' అంటే స్ఫురించే అర్థం మరొకటి. ఈ రకాల తప్పులని భరించ వచ్చు. కాని పోహికమైన (కాన్సెప్ట్యువల్) తప్పులు చాల ఉండబట్టి భావ పారిశుధ్యం నశించింది; అపోహాలకి ఆస్కారం పెరిగింది. 'సిస్టమ్ సాఫ్ట్‌వేర్' అంటే 'ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ మాన్యువల్స్' అనీ, 'యుటిలిటీ సాఫ్ట్‌వేర్' అంటే 'టేపులూ, డిస్కులు' అని రాసేరు. ఇది శుద్ధ తప్పు. మరొక చోట: 'ఎడిటర్' అనేది ఒక 'ఇంటరాక్టివ్ ప్రోగ్రాం' అన్నారు. వెనకటికి ఒకడు పిల్లి అంటే ఏమిటిరా అంటే మార్జాలం అన్నాడుట! పోనీ అని ఊరుకుని తర్వాత వాక్యం చూద్దును కదా, ''అంటే ఇది ఏ ప్రోగ్రాములో తప్పులున్నా సవరించ గలదన్నమాట'' అని ఉంది. ఇదే నిజమైతే ఎడిటర్ నిర్మాణం తెలిసిన వాడు బంగారపు ఇటికలతో మేడ కట్టగలడు. ఇలాంటి తప్పులు కొల్లలు. అందుకనే ఏదో ఇంగ్లీషు పుస్తకం ఎదట పెట్టుకుని దానిని తెలుగులోకి అనువదించేరేమోనని అనిపించింది. ఇది చిన్న పిల్లలకి అర్థం అయే పుస్తకం కాదు. పేరుకి 'ప్రాథమిక కంప్యూటర్ విజ్ఞానం' కాని, లోపల చాల మట్టుకి కంప్యూటర్ల చరిత్ర ఉంది. 1937లో హవర్డ్ ఐకెన్ నిర్మించిన ''మార్క్-1'' కంప్యూటర్లో ''60 బటన్ సెట్లూ, 60 స్విచ్ సెట్లూ, 2 వైర్‌ప్లగ్ బోర్డులు'' ఉన్నాయంటే పిల్లలకి ఏమి అర్థం అవుతుంది?

కంప్యూటరు శాస్త్రంలో నిష్ణాతులైన తెలుగు వారు తెలుగులో పుస్తకాలు రాయకుండా ఉదాసీన భావంతో కిమ్మనకుండా కూర్చున్నంత సేపు ఇటు వంటి పుస్తకాలను విమర్శించే హక్కు మనకి లేదు. ప్రయత్నం చేసినందుకు మెచ్చుకోవాలి. పుస్తకాన్ని అచ్చు వేసే ముందు ఎవరికైనా చూపించి తప్పులన్నీ సరిదిద్దించి ఉంటే, చిన్న పిల్లల కుతూహలాన్ని రేకెత్తించే విధంగా బొమ్మలతో విషయాన్ని విపులీకరించి ఉంటే, కొంచెం రాణించి ఉండేదేమో.

– వేమూరి వేంకటేశ్వరరావు


**NU DESIGNS**
Where Creativity Blooms!
Parsippany, NJ

**Professional Decorating Service for Weddings, Parties & Special Occasions**

*Wedding Mantapams
*Distinctive Arches & Props
*New Innovative Fresh Floral Design
*Unique Hall & Stage Decorations
*Custom Silk Floral Designs
*Balloon Arches and Centerpieces
*Customized Gifts

**Specialized Decorations & Favors for: Sweet 16, Anniversaries, Bridal & Baby Showers**

*Unbeatable Wedding & Reception Packages Available*
Experienced decorator and designer to guide you in making your special event really SPECIAL!
Call Malini Chandrasekhar (201) 884-0885





# DAMA VENKAIAH ASSOCIATES

TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

**F96078305**: Telugu Brahmin parents invite correspondence for their daughter 34/5'4", fair complexion, never married, health professional, working in East Coast, raised in U.S. and US citizern from Telugu Brahmin gentlemen, non-smokers with good family background. Pl. respond with biodata and a recent photo to the following address.

**F96098403:** Parents invite alliance from South Indian families, a suitable, highly educated professional male for their beautiful US-MD daughter, 25, 5'4", doing residency in US. Please send returnable photo, biodata and horoscope to the following address.

**F96098503:** Telugu Brahmin Physician family invites correspondence for their daughter, brilliant, accomplished, US-raised 25/5'8", beautiful, professional from tall, handsome medical/professionals. Please respond with photo and biodata to the address given below.

**F96118601:** Alliance invited from employed and professional boys for 28 yrs/5'2", BDS from educated Naidu/Balizj family. Currently in Bangalore and planning to be in USA during Spring'97. Reply w/photo and biodata to: P.O.Box 5306, Beaverton, OR 97006.

**F96118701:** Uncle well settled in US invites corrspondence from well settled Vaishnava boys for a beautiful 22 yrs, 5', BVSC & AH, graduating in March 1997 in India. Pl. reply with photo to the following address.

**F96118801:** Uncle, well settled in US invites correspondence fromwell settled vaishnava boys for a beautiful 23, yrs. 5'2", Diploma in Computer Sciences and working in India. Pl. reply with photo to the following address.

**M96096403:** Parents seeking suitable alliance from highly educated girl, 24-27, from USA for their US-MD tall, handsome son doing third year residency. Please send returnable photo, biodata and horsocope to the address given below mentioning the box number.

**M96096503:** Telugu Brahimin Physician family invites correspondence for their son, smart, handsome, athletic, US-raised, 27/5'11" professional (MBA) from tall, beautiful professional girls. Please reply with biodata and photo to the address given below mentioning the box number.

**M96096603:** Telugu Brahmin Vaideeki Bharadwaja parents invite alliance for their son, 24 yrs, traditional, 5'4", in Medical School graduating in June 1998. Please respond with family data, horoscope and phto to the address given below.

**M96116701:** Telugu Arya Vysya parents invite correspondence from well educated, employed, US settled girls for their son, 30, 5'8½", fair complexion, green card holder, software systems qualified and working for an international company in Atlanta. Pl.Cl. (610) 391-1473.

**M96116801:** Telugu brahmin parents (Atreyas Gotram) currently in USA are looking for a match for their son, 29 yrs. B.Tech IIT, MS in Mech. Engg. and Computer Sciences and employed near San Francisco. The girl should be from Telugu Brahmin Family, 23-27 yrs. and studying or working in USA. Pl. Cl. (573) 445-3162 or (314) 928-6780.

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month. We request the members not to insert on behalf of not-immediate family.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial number; Next digit: Number of times it appeared.**




తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# దు( )రాలోచన

బేతనపల్లి బోస్, **Fairlawn, NJ**

New York
June 10, '95

గంగా భాగీరథీ సమానురాలైన అత్తమ్మకు,

నరసింహం నమస్కరించి వ్రాయునది. సుదీర్ఘమైన మీ ఉత్తరం నిన్ననే జేరింది. తండ్రి సంవత్సరీకానికి పిల్లలు రాలేక పోయారు అంటూ బాధగా వ్రాశారు. చిన్నప్పటి నుండి ఆడిన ఆటలు, మాటలు, పాడిన పాటలు, సరదాలు, సంతోషాలు, ప్రేమలు, ఆప్యాయతలు, పెద్దయిన తరువాత, పిల్లలు ఎలా మర్చిపో గలిగారు? అంటూ ప్రశ్నించారు. జయంతి అయినా, వర్ధంతి అయినా, దేశనాయకుడో, సినిమా స్టారో, బాగా డబ్బున్న మనిషి అయితే తప్ప, కేవలం, నా బిడ్డలు, వాళ్ళ భవిష్యత్తు అనుకొని, వంచిన తల ఎత్తకుండా, జీవితమంతా కష్టపడి, పిల్లల భవిష్యత్తుకు ఒక దారి చూపించి చప్పుడు చెయ్యకుండా వెళ్ళిపోయిన సాధారణ మనిషైన నాన్నగారంటే ఇచ్చే గుర్తింపు ఇదేనా? పిల్లలు ప్రవర్తించ వల్సిన తీరు ఇదేనా? అంటూ నిగ్గ తీసి అడిగారు.

పిల్లలకు ఒంట్లో కాస్త నలతగా వుంటే తన వంట్లో బండ పడ్డట్టు బాధ పడిన తండ్రిని, పరిగెత్తినట్లే వాళ్ళను డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళి నయం అయ్యే వరకూ, మందు క్రమం తప్పకూడదని నిద్ర మానుకొని వాళ్ళ బెడ్స్ ప్రక్కనే జాగారం చేసిన తండ్రిని, కష్ట నష్టాలకు తట్టుకొంటూ వాళ్ళను కాలేజీలకు పంపి, మంచి ఉద్యోగాలు వచ్చి నట్లు చేసిన తండ్రిని, పెళ్ళిళ్ళు, పేరంటాలు జరిపించి ఒక ఇంటి వాళ్ళను చేసిన తండ్రిని పిల్లలు ఎలా మర్చిపోగలరు? అంటూ దీనంగా వ్రాశారు.

రాబడి బాగానే వున్న ఉద్యోగాల్లో వున్నారు. డబ్బుకు ఇబ్బంది లేనప్పుడు వచ్చి వెళ్ళడానికి ఇబ్బంది ఏమిటి? బహుశా కోడళ్ళు వెళ్ళనివ్వ లేదేమో అన్న అనుమానం వ్యక్తం చేశారు. ఏనాడో చేసుకొన్న పాపమో! శాపమో! ఇలా అనుభవించాల్సి వస్తుంది అంటూ విచారంగా వ్రాశారు.

అత్తమ్మా! మీరు మీ పిల్లల్ని చిన్నప్పటి నుండి చాలా డిసిప్లిన్‌తో పెంచారు. వేళకు లేవడం, చకచకా పనులు చేసుకోవడం నేర్పారు. స్కూలు రోజు అయినా, శలవు రోజయినా, పండుగ రోజయినా అదే రూలు. పెట్టింది తినాల్సిందే గాని ఎదురు ప్రశ్నలకు ఛాన్సు కాదు. నీట్‌గా తయారయ్యి స్కూలుకి వెళ్ళి, తిన్నగా ఇంటికి రావడమే జరిగింది. స్కూల్లో ఆటలు ఆడ లేదు, గెంత లేదు. ఒంటికి దెబ్బలు, బట్టకు మట్టి. అంతేగా! వాళ్ళు వర్షంలో తడవనూ లేదు వడగళ్ళు ఏరనూ లేదు. వానా వానా వల్లప్ప అని పాటలు పాడనూ లేదు. తడిస్తే జలుబు, ఆపైన జ్వరం. వాళ్ళు గాలిపటాలు ఎగుర వెయ్యనూ లేదు. వాళ్ళ ముడుకులు కొట్టకు పోనూ లేదు. శ్రద్ధగా మాత్రం చదివారు. మంచి మార్కులతో ప్రతి సంవత్సరం పాస్ అవుతూ మీకు మంచి పేరు తెచ్చారు. పిల్లలు బుద్ధిమంతులు, తల్లిదండ్రుల మాట జవదాటరు అని నలుగురూ అనుకొనేలా చేసి మీకు ఎంతో గర్వం కల్పించారు. చూస్తుండగానే పెద్దవాళ్ళు అయ్యారు. ఉద్యోగాలు రావడం పెళ్ళిళ్ళు చెయ్యడం జరిగింది. అత్తమ్మా! మీ పిల్లలు ఇప్పటికీ బుద్ధిమంతులే. చిన్నప్పుడు మీమాట ఎలా విన్నారో ఇప్పుడు మీ కోడళ్ళమాట అలానే వింటున్నారు. మీ అబ్బాయిలు మారలేదు. వాళ్ళ మీద అజమాయిషీ మారింది అంతే. వాళ్ళు ఉదయం నుండి సాయంత్రం వరకూ ఎవరి ఆధీనంలోనో ఉండక తప్పదు. వాళ్ళు అలా పెరిగి పోయారు. వెనుక తల్లిగాని, భార్యగాని ఉండేది. మూడు రోజులు భార్య పుట్టింటికి వెళ్తే జీవితాలు తల్లక్రిందులై పోయేవాళ్ళు. చాలామంది ఈ తరగతిలో ఉన్నారు.

ఉద్యోగంలో దిట్ట అయినవాడు ఇంటి వ్యవహారాల్లో శుంఠ అని మీరు అనుకోనక్కర లేదు. తండ్రి సంవత్సరీకం అని తెలియని కొడుకు వుండడు. తెలిసినా పట్టించుకోలేని కుసంస్కారం అనుకొనే బదులు ఏ ఇబ్బందుల వల్ల రాలేకపోయాడో అనుకొంటే బాగుంటుందేమో! పెళ్ళి చేసుకొని అందరినీ వదలి పెట్టుకొని భర్తే సర్వస్వం అనుకొని వచ్చిన కోడళ్ళను తప్పు పట్టడం కంటే, దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకొనే కోడళ్ళు వచ్చినందుకు సంతోష పడాలి, గర్వ పడాలి.

పెళ్ళి అయిన స్త్రీకి భర్త మీద, పిల్లల మీద, ఇంటి మీద ఒక అధికారం వస్తుంది. కొన్ని సంవత్సరాలుగా సాగిన మీ అధికారం ఇప్పుడు చప్పబడిపోయింది. బిజీగా వుండే మనిషికి పదవి పోయిన తరువాత ఉండే తీరుబడి వల్ల చేతిలో నుండి ఏదో జారిపోయినట్లు, జీవితం డొల్ల అయిపోయినట్లు కలిగే భావన సరైనదే. మామయ్య ఉన్న ఇల్లు మీకు స్వర్గం. పిల్లలు మీ ఆధీనంలో లేరన్నది నిజం. మీరు గడిపిన, జీవిత పుస్తకంలో ప్రతి పేజీ ఒక వింత అనుభవం. మధుర స్మృతి. మీకు మీ ఇల్లు కావాలి, భర్త కావాలి. పిల్లలు కావాలి. మధుర స్మృతులు కావాలి. నిజంలో వుండే చేదు భరించ లేక మీ మనస్సు చేసే మారామే మీకు శాపంగానో, పాపంగానో పరిణమించింది. మార్పుగా ఉంటుంది. నా దగ్గరకు వచ్చి వుండమన్నా మీరు నిరాకరించారు. ఆ ఇంట్లోనే ఉంటూ జ్ఞాపకాల పంజరంలో చిక్కుకొని బాధ పడుతున్నారు. నిజం గ్రహించి కాలానికి అనుగుణంగా మారినప్పుడే మీకు శాపవిమోచనం, మనసుకు శాంతి అని గ్రహించ గలరు.

ప్రేమతో,
మేనల్లుడు నరసింహం

***************

New York
July 10, 1996

ప్రియమైన అత్తమ్మకు,

నరసింహం నమస్కరించి వ్రాయునది. మీ చేతి వ్రాత చిర పరిచయమే నాకు. మెయిల్ బాక్సులో మీ ఉత్తరం చూడగానే అత్రం నాకు తెలియకుండానే నాలో చోటు చేసుకోవడం, టకటకా చదివేయడం ఒ అత్తమ్మా అని గెంతు వేయడం జరిగింది. ఇంత త్వరగా, మీ దగ్గరనుండి జవాబు రావడం సంతోషం.

మనం ఎంతమందినో కలుస్తాము, మాట్లాడతాము. కానీ ఎంత మంది దగ్గర ఆత్మీయంగా ఫీల్ అవగలం? మనసు విప్పి మాట్లాడుకోగలం? నీతో మాట్లాడినా, నీ దగ్గర నుండి ఉత్తరం వచ్చినా మనసుకు ఎంతో బాగుంటుందని వ్రాశారు.

నాకు కూడా అత్తమ్మా, మీ దగ్గర నుండి ఉత్తరం వచ్చినప్పుడు అలానే ఉంటుంది. మీరు వ్రాసినట్లు పార్టీలు అంటే సంతోషం పంచుకొనేదానికే. కష్టాలు పంచుకొనేదానికి ఒక్క మనిషి వుంటే చాలని వ్రాశారు. మనసు మార్చుకొని నా దగ్గరకు వచ్చి వుండేదానికి నిర్ణయించుకొన్నట్లు వ్రాశారు. మహా సంతోషం.

ఈలోగా మీ వల్ల జరగ వల్సిన కార్యం ఒకటి వుంది. వంటరిగా వున్న మీకు ఒక తోడు కూర్చి, జతగా వచ్చే ఏర్పాట్లు చేయగలవాడను. అపార్థం చేసుకోకండి.

నాగుతించి – ఫార్మసీ బాగా సాగుతుందా? రాబడి ఎలా వుంది అని ప్రశ్నించారు. ఏం చెప్పమంటారు? పరిస్థితులు మారి పోతున్నాయి. HMOs అనే తుఫాను పడమర పసిఫిక్ మహాసముద్ర తీరం నుండి, తూర్పున అట్లాంటిక్ మహాసముద్ర తీరం నుండి, రెండువైపులా అడకత్తెరలో పోకచెక్కను నొక్కినట్లుగా తడి బట్టను రెండు చేతులతో పిండి అవతల పారేసినట్లుగా, మెడికల్ ఫీల్డుని కంట్రోలు చేసుకు వస్తున్నారు. దాని ఫలితంగా దేశం మొత్తంమీద వారానికి ఒక హాస్పిటల్ మూత పడిపోతుంది. డాక్టర్లుకి రాబడి తగ్గిపోతుంది. ఉద్యోగస్తులకు ఇంక్రిమెంట్లు లేవు. ఉన్న వుద్యోగాలకు దిక్కు లేదు. నిరుద్యోగం పెరుగుతుంది. అందరి ఆదాయం తగ్గుతుంది. HMO తుఫాను ముగిసే నాటికి నా బిసినెస్ మూల పడిపోవచ్చు. చచ్చినవాళ్ళు చావగా మిగతా వాళ్ళకు మోకాళ్ళోతు కూడు అన్నాట్ట బ్రహ్మంగారు!

కాలం మారిందని వ్రాశారు. నిజమే భూగోళం మీద 24 టైమింగు జోన్లు వున్నాయి. ఒక జోన్ నుండి మరో జోన్ లోకి వెళ్ళినప్పుడల్లా టైమ్ మారుతూనే వుంటుంది. అదే సూర్యుడు, అదే చంద్రుడు. పాత రాతి యుగంలో మనిషి కొండ గుహల్లో వుంటే నేటి మనిషి ఆ కొండరాళ్ళను మార్చుకోగా మలచుకొని మనుగడ చేస్తున్నాడు. అప్పుడు కాల్చుకొని తింటే ఇప్పుడు మరీ మసాలా తగిలించి తింటున్నాడు. వెనక్కి తిరిగి చూస్తే మనిషి తెలివిలో ఎంత అభివృద్ధి సాధించాడో స్వార్థంలో అంతకు మించి ఎదిగిపోయాడు. రంగు రంగులానే వుంది దిక్కుమారిపోయిందన్నట్లు, మనిషి మనిషిలాగే వున్నాడు, బుద్ధి మారిపోతూనే వుంది. అవసరాలను బట్టి, పరిస్థితులను బట్టి, నేనూ మారక తప్పడం లేదు. అర్థం చేసుకో గలరు. పురుష ప్రయత్నం అన్నారు. అందుకే మళ్ళీ పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకొన్నాను. ఆశ్చర్య పోకండి. ఈ దిగువ వ్రాసినట్లు ప్రకటించ గలరు.

పేరు : నరసింహం. పేరులోనే సింహం. పూర్తిగా నరుణ్ణే. నమ్మండి.

ఎత్తు : 5' 10" అమెరికన్స్ తో పోల్చదగ్గ ఎత్తు.

బరువు : 150 పౌ. అమెరికాలో ఏపుగా పెరిగి కాలేజీకి వున్న ఏ కుర్రాడు అయినా వుండే బరువు.

వయస్సు: 50 సం. ఇండియాలో 40 సం. వయస్సు గలవాడివి చూస్తే మీకు కన్పించేది డొక్కు పోయిన ముఖం, ఒడలి పోయిన శరీరం, భారంతో వంగి పోయిన నడుం, జీవం లేని నవ్వు, సారం తీసేసిన చెరుకు గడలా, రాదర్ పిప్పిలాకన్పిస్తాడు.నేను పేరుకేఫిఫ్టీ.నన్నుచూచిలొట్టలెయ్యకపోతే ఒట్టు! అందుకే 'you got to see to believe it' అన్నారు.

జుత్తు : ఎంతో ఒత్తు. Salt and pepper combination. Symbol for maturity అనుకోండి. Oil రాసే అలవాటు లేక అలా అయ్యింది. అంతే.

దృష్టి: పగలు 20/20. రాత్రిళ్ళు key hole ఎప్పుడూ మిస్ కాలేదు.

ముక్కు: సూది. ముక్కుకు సూటిగా పోవడమే అన్నమాట. తిండి రుచితో పాటు, డబ్బు వాసన కూడా పసి కట్టేస్తుంది.

నోరు : పళ్ళన్నీ నా సొంతం. నత్తి లేదు. తిన్నగా మాట్లాడడమే తప్ప డొంక తిరుగుడు, అబద్ధాలు రావు. I mean ఆడదు.

చెవులు : చక్కగా బుర్రకు దగ్గరగా శంఖాన్ని ఫ్లాట్‌గా చేసి అతికించినట్లుగా వుంటాయి. దేవుడి పూజ చేసి పువ్వులు పెట్టుకోవడవమే తప్ప ఎవ్వరికీ చెవుల్లో పువ్వులు పెట్టవు.

వినికిడి : అమోఘం. I hate your guts అని ఎంత నిశ్శబ్దంగా అన్నా తప్పకుండా వినిపిస్తుంది. నా would be అంటే విన్పిస్తుంది. అన్యులకు ఆ chance లేదు.

రంగు : నిగ నిగలాడే నిమ్మపండు రంగు. lemon expression నాకు applicable కాదు. నిజం.

కులం,

గోత్రం,

నక్షత్రం : ఇందలి location, location, location అన్నట్లు ముమ్మాటికీ అర్థం, అర్థం, అర్థం.

పెళ్ళి : అయ్యింది. (భాధ్యత లేదు.)

పిల్లలు : వున్నారు. (భాధ్యత లేదు.)

కారు : వుంది

ఇల్లు : వుంది.

మార్ట్‌గేజ్ : ఇంకా, ఇంకా వుంది.

మాట్లాడుకోవల్సింది: ఇంకా, ఇంకా ఎంతో వుంది.

కలిసి చెయ్యాల్సింది : ఇంకా, ఇంకా ఎంతో వుంది.

Hay, what are you waiting for! Bid me out. Good luck... Bid me out. Bid me. Bid...'

- - - - -

P.S. అత్తమ్మా! మనలో మన మాట. ఎవ్వరితో అనరుగా! ఉన్నవాడికి డబ్బు ధైర్యాన్ని ఇస్తుంది. లేనివాడికి చావు ధైర్యం తోడుగా వుంటుంది. మధ్య తరగతి వాడి ధైర్యం అంతంత మాత్రమే. Paper tiger అనుకోండి. డబ్బున్న వాడికి డబ్బే ప్రస్టేజ్ తెస్తుంది. లేని వాడికి ప్రస్టేజ్ ప్రశ్నే లేదు. మధ్యతరగతి వాడే సుడో ప్రస్టేజ్ తో బాధ పడుతుంటాడు. బాధ అనేకంటే వ్యసనం అందామా. వ్యసనానికి ధర్మరాజులాంటి వాడే బానిస అయ్యాడు.

ధైర్యం అనేది సహజంగా వున్నవాళ్ళకే వుంటుంది. లేని వాళ్ళకు రమ్మన్నా రాదు. అయినా లోకం తెలియని వయసులో వున్న ఈ అమ్మాయిలు ఎంత లేతగా వుంటారో, వాళ్ళ మనసులు అంత తియ్యగా వుంటాయి. కొందరు మాత్రం 'we hate men ' అంటూనే వున్నారు. పెళ్ళిళ్ళు చేసుకొంటూనే వున్నారు. పిల్లల్ని కంటూనే వున్నారు. మొత్తం ఆడజాతి అంత కల్పి నాలాంటి వాడి మీద తిరగబడితే తప్ప నాకు పెళ్ళి కాదు అన్న చింత లేదు. ఈ సంవత్సరం అంటే 1996 నుండి మీ కాలం 1920 వరకూ చూస్తే నాకు కన్పించేది కట్నాలు కానుకలు లాంఛనాలే. ఏ తల మాసినవాడికైనా లక్షల్లో కట్నం ఇచ్చి భర్తల్ని కొంటున్నారు. తలమాసిన వాడికే అంత డబ్బు ఇస్తే కాస్త తల నెరసిన వాడికి ఇంకా ఎక్కువే ఇస్తారు. అందులో సందేహం లేదు. మనిషి వీక్‌నెస్ తెలుసుకొని కేసినోస్ డబ్బులు చేసుకొంటున్నాయి. లిక్కరు షాపులవాళ్ళు డబ్బు చేసుకొంటున్నారు. డ్రగ్స్ అమ్మి డబ్బు చేసుకొంటున్నారు. కంపెనీలు పెట్టి డబ్బు చేసుకొంటున్నారు. ఫారెన్ అల్లుడు అన్న క్రేజ్ ఉన్న ఏమనిషినో నన్ను కొనకా మానడు, నా భావి జీవితానికి red carpet వెయ్యకా మానడు. కొండకు వెంట్రుక కడుతున్నాను. వస్తే కొండ, పోతే వెంట్రుక. పెళ్ళి కొందరికి కష్టాల్ని తెస్తుంది. నాకు మాత్రం డబ్బుని తెస్తుంది. మీకు కంపెని తెస్తుంది.

ప్రేమతో,

నరసింహం.

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**



## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

TELUGU FINE ARTS SOCIETY

## MEMBERSHIP APPLICATION FORM

19____(New/Renewal)

MEMBER: ______________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

SPOUSE: ______________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

______________________
Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ______________________

______________________

ADDRESS: ______________________
No. Street

______________________
City State/Zip Code

PHONE: ______________________
Home Office

OCCUPATION: ______________________
Member's Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:__________________ DATE:__________

==============================================

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR
CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS

==============================================

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
D 450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

**********************************************

Change in Address:
Name:______________________
Address:______________________

City/State/Zip Code______________________

______________________

## 2nd Convention of World Telugu Federation, December 27- 29, 1996, Hyderabad, India

Work is progressing briskly on the convetion. An office is set up at Kakatiya Hotel, Hyderbad.Representatives from several countries are participating. The convention is focussed on cultural , youth and technology exchange and investment opportunities. In addition, literary and cultural programs, industrial seminars aimed at selected and specific industries, industrial exhibition and special tours for benefit of resident and non-resident Telugus are planned. Several committees are formed. Hotel rooms are booked at concessional rates. Your participation to make the convention a success will greatly be appreciated. **It is requested** of the affiliated organizations to publicize the news about the convention, to solicit and encourage participation. **In order to plan** and effectively organize hospitality for the participants your early response will be greatly appreciated.

For further information please contact:
Mr. U. Visveswar Row
Secretary-General, World Telugu Federation
143 Habibullah Road, T'Nagar
Madras - 600 017, T.N., India
Phone: inter.+ 91- 44- 826 4232
Fax: inter + 91- 44 -825 6971 (Attn.: x 263)

## ప్రపంచ తెలుగు సమాఖ్య ద్వితీయ సమ్మేళనము

*డిసెంబరు 27–29, 1996, హైదరాబాదు, ఆం.ప్ర*

ఈ సమ్మేళనపు పనులు చురుకుగా జరుగుతున్నవి. కాకతీయహోటలులో ఆఫీసు ఏర్పాటుచేయబడింది. ఎన్నో దేశములనుండి ప్రతినిధులు వస్తున్నారు. ఈ సమ్మేళనములో పరస్పర సాంస్కృతిక, యువజన, సాంకేతిక, పెట్టుబడుల విషయాలకు ప్రాధాన్యతనివ్వబడుతూండడం మీకు విదితమే. ఇవేగాక, పెక్కు సాంస్కృతిక, సారస్వత కార్యక్రమాలు, వాణిజ్య, పరిశ్రమ చర్చాసభలు, వాణిజ్య ప్రదర్శన, ఆంధ్రులకు, ప్రవాసాంధ్రులకు ప్రత్యేక పర్యటనలు మున్నగువాటికి ఏర్పాట్లు జరుగుతున్నవి. ఎన్నో హొటలుగదులు ప్రత్యేకంగా కేటాయించబడ్డాయి. మీరందరూ ఈ సమ్మేళములో పాల్గొని దిగ్విజయం గావించగలరని ఆశిస్తున్నాము. ప్రపంచ తెలుగు సమాఖ్య అనుబంధ వ్యవస్థలు ఈ సమ్మేళనవమును గురించి విరివిగా ప్రచారణ జరిపి, ఎక్కువ సంఖ్యలో ప్రతినిధులు పాల్గొనుటకు ప్రోత్సాహించమని కోరుతున్నాము. వస్తున్నవారికి తగిన వసతులను రూపొందించడానికి మీ అంగికారవివరాలను త్వరలో పంపించగలరని వినతిస్తున్నాము.

**Mr. M. Chittaranjan**, Secretary, WTF
& Coordinator, 2nd Convention of WTF
Plot No. 1182 A, Road No. 45, Jubilee Hills
Hyderabad - 500 033, A.P., India
Phone: inter. + 91 40 248 574
Fax:inter.+ 91 40 842 997. Attn: M. Chittaranjan



# Arya International Communications Corporation



ARYA COM™

# Call India 59¢ Per Minute

## 24 Hours / 7 Days a Week

## $ 100 Prepaid Calling Card

## ANY TIME / ANY DAY

- *No Switching* • *No Monthly Fee*
- *No Minimum Usage Required*
- *Call From Any Phone To Any Number In INDIA*

**Make check for $ 100 payable to ARYA COMMUNICATIONS and mail to the address below:**

## *ARYA INTERNATIONAL COMMUNICATIONS CORP.*

261 Central Avenue, Jersey City, NJ 07307
Tel: (201) 792-9600 • Fax: (201) 792-9659

# 1-800-746-3920

*Wanted: Agents/Distributors*

**MAJOR MERGE OF THE TWO LEADING COMPANIES**

| Mr. SRINIVAS POLAVARAPU | & | Mr. VISHNU DEVNANI |
|---|---|---|
| **PACIFIC CONTRACTS, INC.** | | **INT'L TEL. & COMMUNICATIONS** |
| PARSIPPANY, NEW JERSEY | | JERSEY CITY, NEW JERSEY |



Sekhar Vemparala MBA, CFP

## American Express Finanical Advisors Inc.

# When You Empty Your Desk, Should You Empty Your 401(k)?

Regardless of why you left your job, don't leave your 401(k) behind; it could limit your options and restrict your financial flexibility at a time when you may need it most.

Discuss your changes and your options with someone who's part of your future, not your past. Call today for a free, no-obligation consultation.

*Personal advice for personal change.*

**Sekhar Vemparala MBA, CFP**

**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**

**(800) 437-8526**

AMERICAN EXPRESS®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

HOURS
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents